ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, మార్చి 9, 2006

12 వ శా.స. VI స. వాల్యూం -- III నంబరు --5

శక సంవత్సరము - 1927, ఫాల్గుణం - 18

## THURSDAY, THE 9th MARCH, 2006

12 L.A. VI S. VOL-- III No. - 5

18 - Phalgun, 1927 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఆరవ సమావేశము ః పదిహేడవరోజు )
**గురువారము, మార్చి 9, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**3.** స్వల్పవ్యవధి ప్రశ్నలుము.

**4.** జీరో అవర్

**5.** **2006–2007**సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై

గ్రాంట్ల కొరకు అభ్యర్థన – ఆరవరోజు

అభ్యర్థన నెం. **XXX (30) -** సహకారం

అభ్యర్థన నెం. **XXVII (27) -** వ్యవసాయం

అభ్యర్థన నెం. **XXXVIII (38) -** పౌర సరఫరాలు

అభ్యర్థన నెం. **XXVIII (28) -** పశు సంవర్థనం, మత్స్యాగారాలు

(ప్రతిపాదించబడినవి)

**5.** ప్రత్యేక ప్రస్తావన

**6.** లఘుచర్చ

శ్రీపాదసాగర్ ప్రాజెక్టు గురించి. (కొనసాగింపు)

----------

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment motions have been received today. The adjournment motion notice given by Dr. G. Vijaya Rama Rao and others regarding stoppage of scholarships to the scheduled caste students by Social Welfare Department due to non-release of funds by the Central Government has been disallowed.

The adjournment motion notice given by Sri Chada Venkat Reddy and others regarding crores of rupees crop loss sustained due to hailstorm in Telangana region with special reference to Karimnagar District has been disallowed.

The adjournment motion notice given by Sri G. Kishan Reddy regarding alienation of the lands distributed to the SCs., and STs., and stoppage of scholarships to the S.C. and S.T. students due to non-release of funds by the Central Government has also been disallowed.

The adjournment motion notice given by Sri Komireddi Ramulu regarding strengthening of all minor irrigation tanks in Metpalli constituency has also been disallowed.

There is lot of agenda for the day. We will go to the question hour. Question No.5273 (151), Minister for School Education.

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): అధ్యక్షా ....

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, మొన్నటి వడగండ్ల వాన వల్ల వేలాది పశువులు చనిపోయాయి. మేకలు, గొర్రెలు చనిపోయాయి. అపార పంట నష్టం జరిగింది. పశు సంపదకు నష్టమయింది. ఇప్పటికే రైతాంగం దివాళా తీసిన పరిస్థితుల్లో ఈ వడగండ్ల వానతో చాల నష్టం జరిగింది. ప్రభుత్వం నుండి స్టేట్‌మెంట్ ఇప్పించండి.

డా.జి. విజయరామారావు : కేంద్ర ప్రభుత్వం ఇవ్వవలసిన రూ.470 కోట్లు రాకపోవడం వల్ల .....

మిస్టర్ స్పీకర్ : వెంకటరెడ్డిగారు మీరు చెప్పిన విషయమై, I will speak to the Government and I will get back to you. You please meet me in my chambers during tea break. మీరందరూ రండి, మినిస్టర్‌గారిని పిలిపిస్తాను. మనమందరం మాట్లాడుకుందాము. దానిని ఏ పద్ధతిలో చర్చకు తీసుకుని రావాలో మీతో మాట్లాడుతాను.

డా.జి. విజయరామారావు : సాంఘిక సంక్షేమ శాఖ నుండి 1 లక్షా, 75 వేల మంది ఎస్సీ, ఎస్టీ కళాశాల విద్యార్థులకు ఈ సంవత్సరం స్కాలర్‌షిప్పులు శాంక్షన్ చేయకపోవడం వల్ల వారందరూ పరీక్షలకు హాజరు కాని పరిస్థితి ఏర్పడబోతున్నది. విద్యార్థులందరూ ఆందోళన చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : విజయరామారావుగారూ, మీరు వచ్చేటప్పుడు బాగా ప్రిపేర్ అయి వస్తారు. చెప్పాలనుకున్న విషయాలన్నీ చెప్పేస్తారు, అవతలి వారు వింటున్నారా లేదా చూడరు. మధ్య మధ్యలో బ్రేక్ ఇవ్వాలి. ఛెయిర్ ఏమి చెపుతున్నదో వినాలి. I will also call you. వెంకటరెడ్డిగారు చెప్పిన విషయానికి సంబంధించి we will sort out the matter. అదే విధంగా విజయరామారావుగారు లేవనెత్తిన అంశానికి సంబంధించి ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ disallow చేశాను. I will examine as to what can be done and we will sort it out. It is a very important issue. You meet me in my chambers; we will sort it out.

డా.జి. విజయరామారావు : సార్, కేంద్రం నుండి ఆ డబ్బులు వచ్చే వరకు రాష్ట్ర ప్రభుత్వమే స్కాలర్‌షిప్పులు ఇవ్వాలి....

MR. SPEAKER: Don't go into the subject. కాని ఈ సమస్యను పరిష్కరించడం కోసం we will find a way out.

శ్రీ ఎ. గోవింద నాయక్ (ఖానాపూర్) : సార్, 1 లక్షా 75 వేల మంది విద్యార్థులకు సంబంధించిన ఇష్యూ.

మిస్టర్ స్పీకర్ : నాయక్‌గారు, మీరు నా ఛాంబర్స్‌కు వచ్చి కలవండి. We will sort it out అని చెప్పాను కదా!

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## నాగార్జున సాగర్‌లోని రెసిడెన్షియల్ పాఠశాలలో సదుపాయాలు

ప్రశ్న నెం.151 (5273)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ),ఎం.ఏ.గఫూర్ (కర్నూలు), టి. వీరభద్రం(ఖమ్మం), కె.లక్ష్మణమూర్తి (నాగూరు), పాటూరు రామయ్య (నిడుమోలు), సున్నం రాజయ్య (భద్రాచలం), కె. వెంకట నర్సయ్య (మధిర), ఎం.నరసింహ (ఇబ్రహీంపట్నం) – గౌ.పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ)నాగార్జునసాగర్ వద్ద గల ఆంధ్రప్రదేశ్ నైవాసిక పాఠశాల విద్యార్థులు కలుషితమైన నీరు త్రాగుతున్నందున వివిధ రోగాలతో బాధపడుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

(ఆ)అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

(ఇ)సదరు పాఠశాలలో కనీస సౌకర్యాలు లేనందున విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం కూడా వాస్తవమేనా?

(ఈ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**పాఠశాల విద్యా శాఖ మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి ):**

(అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

(ఇ)అన్ని సౌకర్యాలు కల్పించడమయింది

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈరోజు కాస్త సభా సమయం మిగులుతుంది, కాబట్టి మంత్రిణిగారు చాలా విషయాలు తెలియచేయాలి. నేను చాలా స్పెసిఫిక్‌గా అడుగుతాను. మంత్రిగారు తమ సమాధానంలో లేదండీ, లేదండీ అని చెప్పారు.

నేను అడిగింది ఏమిటంటే, నాగార్జునసాగర్ వద్ద గల ఆంధ్రప్రదేశ్ నైవాసిక పాఠశాల విద్యార్థులు కలుషితమైన నీరు త్రాగుతున్నందున వివిధ రోగాలతో బాధపడుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అంటే లేదండీ అన్నారు. ఏ ప్రశ్నకు సంబంధించి నేను ఏమంటున్నాను అంటే ఆ స్కూల్‌కు కాని, ఆ చుట్టు పరిసర ప్రాంతాలకు గాని ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ ఉన్నదా లేదా అనే విషయాన్ని మంత్రిగారు నిర్ధారించుకున్నారా? 1987లో ఈ స్కూల్ establish అయింది. మరో విషయం ఏమిటంటే, సదరు పాఠశాలలో కనీస సౌకర్యాలు లేనందున విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం కూడా వాస్తవమేనా అని అడిగితే దానికి కూడా లేదండీ అన్నారు. మంత్రిగారిని కోరేదేమిటంటే, ఈ పాఠశాల తెలంగాణలోని పది జిల్లాలకు సంబంధించిన స్కూల్. అది నా ఒక్క నల్గొండ జిల్లాదే కాదు. 5,6,7 తరగతుల పిల్లలకు కనీసం కూర్చోవడానికి బెంచీలు

కూడా లేవు. ఫర్నీచర్ ఏర్పాటు విషయమై పరిశీలన చేస్తారా లేదా? ఇంకొకటి అధ్యక్షా, ఈ పాఠశాలకు సంబంధించి మీకు తెలిసినంతవరకు ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి?

మంత్రిణిగారు ఇంకొక విషయం తెలుసుకోవాలి. మెస్ ఛార్జీలకు సంబంధించి 5వ వతరగతి నుండి 10వ తరగతి పిల్లల వరకు రోజుకు రూ.10.33 చొప్పున ఇస్తున్నారు. ప్రైమరీ స్కూల్ పిల్లలకు అంటే సరే, కాని పదవ తరగతి చదువుతున్న పిల్లలు రూ.10.33 విలువ గల అన్నం తిని పది జిల్లాలకు సంబంధించిన అణగారిన పిల్లలు మెరిటోరియస్ విద్యార్థులుగా తయారవుతారా? మీరు ఆలోచించాలి. ఇంకొకటి మంత్రిగారి నోటీసులో ఉండదు. గతంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సంబంధించి సెపరేట్ సాంఘిక గురుకుల పాఠశాల , గిరిజన గురుకుల పాఠశాల ఏర్పాటు చేయమని అడిగితే ఏర్పాటు చేశారు. అయితే నాగార్జునసాగర్ రెసిడెన్షియల్ పాఠశాలకు బి.సి. డిపార్టుమెంట్ ఫండ్స్ ఇస్తుంది. అమ్మగారేమో నిర్వహిస్తారు. అంటే బి.సి. డిపార్టుమెంట్ వారు విద్యాశాఖకు ఈ పాఠశాలను దత్తుకు ఇచ్చారన్న మాట. ఈ దత్త పుత్రిక నిర్వహణ కోసం బి.సి.డిపార్టుమెంట్ వారు సంవత్సరానికి 17 కోట్ల రూ.లు ఇస్తారు. ఈ దత్తపుత్రిక మీద బి.సి.డిపార్టుమెంట్ యొక్క సోయం సరుకు ఉండదు. కాబట్టి ఈ పాఠశాల మీద బి.సి.డిపార్టుమెంట్ యొక్క కమిట్‌మెంట్ ఎట్లా ఉంటుంది? అణగారిన పిల్లల upliftmentకు బి.సి. డిపార్టుమెంట్ ఉంది. It is the Constitutional spirit. మరి ఇప్పుడు ఆ డిపార్టుమెంట్ యొక్క స్పిరిట్ ఈ పాఠశాలకు ఏ పద్ధతిలో ఉపయోగపడుతుంది? దయచేసి వీటికి మంత్రిగారు సమాధానాలు చెప్పాలని కోరుతున్నాన.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, గౌ.సభ్యులు ప్రశ్నల్ని స్పష్టంగా వేశారు, నేను కూడా స్పష్టంగానే చెప్పాను.

నాగార్జునసాగర్ వద్ద గల ఆంధ్రప్రదేశ్ నైవాసిక పాఠశాల విద్యార్థులు కలుషితమైన నీరు త్రాగుతున్నందున వివిధ రోగాలతో బాధపడుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అంటే లేదండీ అన్నాను. అలాగే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి అని అంటే ఆ ప్రశ్న ఉత్పన్నం కాదు అన్నాను. సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్న విషయం గురించి అడిగారు. ప్రస్తుతం ఆ పాఠశాల అవసరాల కొరకు మంచి నీటి సరఫరా, బెంచీలు ఏర్పాటు చేస్తున్నాము. ఈ పాఠశాల బి.సి. వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఉంటుంది. కాబట్టి వారి అజమాయిషీ ఉంటుంది. దత్త పుత్రికలాగా చూస్తున్నామని అన్నారు. స్వంత పుత్రిక కంటే దత్త పుత్రిక మీదే ఎక్కువగా ప్రేమ ఉంటుంది.

అధ్యక్షా, ఈ ఇనిస్టిట్యూషన్ గురించి కొంత చెప్పాలి. విద్యా పీఠంగా పిలవబడే నాగార్జునసాగర్ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు .....

శ్రీ నోముల నర్సింహయ్య : నేను అడిగిన సప్లిమెంటరీస్‌కు చెప్పండి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : సప్లిమెంటరీస్‌కు సమాధానం వస్తుంది. చరిత్ర కూడా చెప్పవలసి ఉంది
ఉ.8.40

వివిధ వ్యాధుల బారిన పడుతున్నారన్నది వాస్తవం కాదు. ఇప్పటి వరకూ ఇటువంటి సంఘటనలు జరిగిన ధాఖలాలు లేవు. పాఠశాలకు రక్షిత మంచి నీరు సరఫరా చేయడం జరుగుతోంది. సాగరు రిజర్వాయరు నుంచి నీటిని బయటకు తోడి, సింటెక్సు ట్యాంకుల ద్వారా విద్యార్థులకు సరఫరా చేయడం జరుగుతోంది. ట్యాంకులను శుభ్రపరచి, శుభ్రమైన నీటిని సరఫరా చేయడం జరుగుతోంది. ఇటీవలి కాలంలో ఆక్వా వాటర్ ఫిల్టర్సును ఏర్పాటు చేయడం జరుగుతోంది. అంతేకాకుండా పాఠశాల ప్రారంభం నుండి ఒక స్టాఫ్ నర్సు ఫుల్‌టైము అక్కడే వర్కు చేయడం జరుగుతోంది. స్థానికంగా ఉండే మెడికల్ ఆఫీసరును

పార్టుటైంగా ఉపయోగించడం జరుగుతోంది. వైద్యపరంగా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగింది. దీనికి చాలా చరిత్ర ఉంది. దాదాపు 1200 మంది విద్యార్థులతో 40 ఎకరాల స్థలంలో 1987లో ప్రారంభించడం జరిగింది. రాష్ట్రంలో ఉండే 3 విద్యా సంస్థలలో నాగార్జున సాగరు ఒకటి. మిగతావి ఒకటి సింహాచలంలో, రెండవది శ్రీశైలంలో ఉన్నాయి. ఈ పాఠశాలల్లో కావలసిన భవన వసతి కూడా సంపూర్ణంగా ఉంది. ప్రాథమిక స్థాయిలో 12 గదులున్నాయి. ఉన్నత స్థాయిలో 52 గదులున్నాయి. విద్యార్థులకు సరిపడే డైనింగ్ హాల్ ఉంది.

ఫర్నిచర్ విషయానికి వస్తే రెసిడెన్షియల్ స్కూల్సు వెనకబడే ఉన్నాయి. దీనికి ఉదాహరణకు చెప్పాలంటే, వెంకటగిరిలో 15 సంవత్సరాల క్రితం ప్రారంభించిన రెసిడెన్షియల్ స్కూలులో విద్యార్థులకు క్లాసు రూమ్సు లేవు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం అది. ఈరోజు మేము గదులను గాని, ఫర్నిచరును గాని సరఫరా చేస్తూ వచ్చాము. తగిన ఆట స్థలం ఉంది. క్రీడా పరికరాలు నాగార్జున సాగరులో ఉన్నాయి. ఫలితాల విషయంలో నూటికి నూరు శాతం ప్రథమ శ్రేణిలో పాసవుతున్నారు. నాణ్యత గల విద్య అందుతోంది. గత సంవత్సరం ఎస్ఎస్‌సిలో రజనీకాంత్, బాలక్రిష్ణ అనే విద్యార్థులు 571 మార్కులు తెచ్చుకుని రాష్ట్ర స్థాయిలో 10వ ర్యాంకు తెచ్చుకున్నారు. ప్రస్తుతం అన్ని సౌకర్యాలకు తోడు అదనంగా 64 లక్షల రూపాయలతో పాఠశాల మరమ్మతులు, ఓవర్ హెడ్ ట్యాంకు, పైపులైను నిర్మాణానికి డబ్బు విడుదల చేయడం జరిగింది. ప్రస్తుతం ఈ పనులు కూడా మొదలయ్యాయి.

అధ్యక్షా, నర్సింహయ్య గారు సభ్యులుగా ఉన్న హౌస్ కమిటి విజిట్ చేసింది. 2005 డిసెంబరు 14వ తేదీన వారు స్కూలును విజిట్ చేశారు. అక్కడ సౌకర్యాలు ఎలా ఉన్నాయో వారు చూశారు. ఏమేమి కావాలని వారు అడిగితే పిల్లలు కొన్ని చెప్పారు. వాటన్నిటి మీద నాగార్జునసాగరు జలాశయంలో వచ్చే కొత్త నీరు వల్ల కొంత ఇబ్బంది కలుగుతోందని పిల్లలు చెప్పారు. బ్లీచింగ్ కలిపించమని కోరారు. బ్లీచింగు కలిపించిన రక్షిత నీటి సరఫరా ఈ రోజు జరుగుతోంది. కొత్త నీరు వచ్చినపుడు తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతోంది. ప్రస్తుతం ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం జరుగుతోంది. పైపులైన్సు ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతోంది.

గౌరవ సభ్యులకు మరొక చిన్న విషయం చెప్పాలి. బి.సి. సంక్షేమ శాఖ వారు ఈ పాఠశాల నిర్వహణకు కావలసిన బడ్జెట్‌ను విడుదల చేయాలి. అయితే రూ.5.98 కోట్లు బకాయిలు ఉన్నారు బి.సి. సంక్షేమ శాఖ వారు. ఆ బకాయిలు చెల్లించేక కావలసిన సౌకర్యాలకు చర్యలు తీసుకుంటాము.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, నాగార్జున సాగరులో ఈ పాఠశాల 10 జిల్లాలలకు సంబంధించి చాల ముఖ్యమైనది. ఈ మధ్యనే అక్కడకు వెళ్లడం జరిగింది. పిల్లలు కొన్ని సమస్యలు మా దృష్టికి తెచ్చారు. చాలా సమస్యలు వారు ఎదుర్కొంటున్నారు. మంత్రి గారు సమస్యలు ఏమీ లేవని, పరిష్కారం చేయించామని, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని, లేదని అన్నారు. పరిష్కారం చేయమని చెబితే లేదని కాదని అంటున్నారు. దయచేసి మంత్రి గారిని ఒకసారి అక్కడకు పోయి చూడమనండి. రాష్ట్రంలో అధికారులను విజిట్ చేయమనండి. మేము చెప్పేది వాస్తవం. అక్కడ కనీస సౌకర్యాలు లేవు. మంచి నీళ్లకు కూడా అక్కడ ఇబ్బంది పడుతున్నారు. హోం మినిస్టరు గారు అక్కడకు పోయినపుడు పిల్లలు వారు ఎదుర్కొంటున్న సమ్యలు చెప్పేరు. వెంటనే ఆ సమస్యలు పరిష్కారం చేయమని చెప్పండి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : గౌరవ సభ్యుల నుంచి ప్రశ్న నాకు అందిన తర్వాత హైదరాబాదు నుంచి ఇద్దరు అధికారులను నాగార్జున సాగరుకు పంపించడం జరిగింది. వారు పాఠశాలను సందర్శించి త్రాగునీటి పరిస్థితి, ఇతర సదుపాయాల పరిస్థితి చూసి, సక్రమంగా ఉన్నట్లు నివేదిక ఇచ్చారు. గురుకుల సంస్థ డైరెక్టరును పంపించి, పరిస్థితిని సమీక్షించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పాఠశాలలో కొన్ని పోస్టులు ఇంకా ఖాళీగా ఉన్నాయి. కాంట్రాక్టు పద్ధతిలో టీచర్సును నియమించడం

జరుగుతోంది. గౌరవ సభ్యులు అడిగినట్లు కావలసిన ఫర్నిచర్ కూడా త్వరలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఇతర వసతులను కూడా పెంచడానికి చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ : మీరు విజిట్ చేస్తే ఇంకా అదనపు సౌకర్యాలు వస్తాయనే ఆశ ఉంది.

శ్రీమతి ఎన్. రాజ్య లక్ష్మి : తప్పకుండా చేస్తాను. విజిట్ చేసి రిపోర్టు ఇస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా.

MR. SPEAKER: That is enough. The Minister has assured to visit the school. Narasimhayya garu, you never satisfy yourself.

SRI NOMULA NARASIMHAIAH: I always satisfy with the answer of the Minister. అమ్మగారు చెప్పకుండానే చెప్పారు. రూ.5 కోట్ల 90 లక్షలు పైచిలుకు రావాలని. నూటికి 50 మంది ఉన్న బి.సి.ల సంక్షేమ శాఖ మంత్రి గారిక్కడ లేరు. దత్త పుత్రిక. దీనికి సంబంధించి ఎస్‌సిలకు గాని, ఎస్‌టి లకు గాని ఇక్కడ నుంచి మేము అడగడం ద్వారా ప్రభుత్వం కొంత రియాక్టు అయ్యి, వారు చేసింది. బి.సి. వారు డబ్బు ఇస్తే పాఠశాల యాజమాన్యం నడుపుతోంది. మేత ఒకళ్లు పెడితే, పాలు ఒకరు పితుక్కుంటున్నారు. నేను అడిగేది, వారు చెప్పాలి. అసలు దానిలో ఇంటర్నల్ రోడ్సు లేవు. పెద్ద మైదానం. ప్రొటెక్టెడ్ వాటర్ ఇస్తామంటున్నారు. అంత పెద్ద అసత్యమా? ప్రొటెక్టెడ్ వాటర్ జానారెడ్డి గారి 3 కాలనీలకే లేదు. స్కూలుకు ఎట్లా వస్తుంది? 87లో ఇస్తామన్నారు. ఇప్పటి వరకూ ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్ : మినిస్టరు గారు ఎష్యూరెన్సు ఇచ్చారు.

శ్రీ నోముల నర్సింహయ్య : డి. శ్రీనివాస్ గారు, ముఖ్యమంత్రి గారు చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ : నిధులు ఉన్నాయి, ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి ఉందని వారు చెప్పారు.

శ్రీ నోముల నర్సింహయ్య : డాక్యుమెంటరీ ఎవిడెన్సు ఉంది. గవర్నమెంటు ఇచ్చింది. నైవాసిక పాఠశాలల భవన నిర్మాణాలకు గత సంవత్సరం రూ.461.67 లక్షలు. ఈ సంవత్సరం ఒక్క పైసా పెరగకుండా ఉంది. వారి నియోజకవర్గంలో లేవంటున్నారు. మీకే అసలు కేటాయింపులు లేవు. ఈ డబ్బు ఇవ్వకుండా బి.సి. వెల్ఫేర్ నుంచి మంత్రి గారు ఇవ్వకుండా మీ పాఠశాల మంత్రి నుంచి పెడతామని చెప్పండి.

శ్రీమతి ఎన్. రాజ్య లక్ష్మి : అధ్యక్షా, విద్యాశాఖ మంత్రిగా ఉండి అసత్యం చెప్పవలసిన అవసరం నాకు లేదు. బిసి సంక్షేమ శాఖ నుంచి నిధులు అందవలసిన మాట వాస్తవం. అందువల్ల నిధులు అందలేదని దానికి కావలసిన చర్యలు తీసుకోకుండా ఉన్నాము. ఇతర శాఖల నిధులను మళ్లించే దానికి చర్యలు తీసుకుంటున్నాము. నేను స్వయంగా విజిట్ చేస్తానని చెప్పాను. ఈ లోగా అధికారులను పంపిస్తానని చెబుతున్నాను. రిపోర్టు కూడా సబ్మిట్ చేస్తాను గౌరవ సభ్యులకు.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్ సార్.

మిస్టర్ స్పీకర్ : మినిస్టరు గారు విజిట్ చేస్తామని చెప్పారు. You have inivted the Minister and she has agreed to visit. Any issue can be settled there. That is enough. Now, nothing more on it.

శ్రీ నోముల నర్సింహయ్య : ఒక మాట చెప్పనివ్వండి, మళ్లీ వస్తుందా ఈ అంశం ?

MR. SPEAKER: The Minister has promised to visit the school.

శ్రీ నోముల నర్సింహయ్య : నేను మంత్రి గారిని తప్పు పట్టడం లేదు. డబ్బు లేకుండా మినిస్టరు గారు చేసేది లేదు. హౌసులో ఉన్నాము. It is the question before the government. డబ్బులు రెండు మూడు వారాలకు జీతాలిస్తున్నారు. కాంట్రాక్టు ఉపాధ్యాయులను పెడితే చదువులు వస్తాయా? బిసిల యెడల ఖచ్చితంగా అభిమానం ఉంటే, చిత్తశుద్ధి ఉంటే డబ్బులు ఇమీడియెట్‌గా రిలీజ్ చేస్తారా? ఎస్సి, ఎస్‌టిలకు ఒక రూలు, బిసిలకు ఒక రూలూనా? ఇది సెపరేటుగా ఉన్న డబ్బు. బిసిలకు బిసి డిపార్టుమెంటు ప్రత్యేకంగా ఎందుకు చేయదు?

ఉ.8.50

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఈ పాఠశాల బి.సి. సంక్షేమ శాఖకు సంబంధించినది అయినా కూడా, వారు నిధులు ఇచ్చినా కూడా, పాఠశాల పర్యవేక్షణ మాత్రం మాదే. అటువంటి పరిస్థితుల్లో వారు నిధులు ఇవ్వడం లేదని చెప్పి మేము నిర్లక్ష్యం చేయడం లేదు. దానికి కావలసిన నిధుల్ని ఎస్ఎస్ఏ నుండి గాని, ఇతర నిధులను కాని మళ్లించి ఆ పాఠశాలకు కావలసిన సౌకర్యాలను మేము ఏర్పాటు చేస్తున్నాము. అయితే గౌరవ సభ్యులు కనుక దీంతో తృప్తి పడకపోతే వారు ఇంకా ఏమేమి కావాలనుకొంటున్నారో అవన్నీ మాకు వ్రాసి ఇచ్చినట్లయితే, మేము ఆ పాఠశాల విజిట్ చేసి వచ్చిన తరువాత , వారి సలహాలను కూడా తీసుకుని వాటన్నింటిని ఫుల్‌ఫిల్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ నోముల నర్సింహయ్య : గవర్నమెంట్ సైడ్ నుండి......

మిస్టర్ స్పీకర్ : గవర్నమెంట్ అంటే ఏమిటి, మినిస్టర్ అంటే ఏమిటి చెప్పండి. నర్సింహయ్యగారూ this question pertains to schools which come under the Education Department. The Minister concerned is replying on the subject. It is being funded by the BC Welfare Department. The Minister has assured to the House. ఫండ్స్ రావడంలో డిలే జరిగితే, ఫెసిలిటీస్ కల్పించడానికి ఇతర ఫండ్స్‌ను డైవర్ట్ చేసి we will sort it out అని చెప్పారు. ఫండ్స్ రావడంలో ఎందుకు డిలే జరుగుతున్నదో, the Minister has assured to visit the School and take immediate necessary action. ఇంకొకటి మంత్రిగారు స్కూల్‌ను స్వయంగా చూసి అక్కడి ఇష్యూస్‌ను సెటిల్ చేస్తాము, మీకు ఇంకా ఏదైనా ఫర్దర్‌గా డిమాండ్స్ ఉంటే వ్రాసి పంపండి I will tackle the matter అని very categorical assurance has been given by the Minister.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, నేను అడిగిన దానికి క్లారిటీ వచ్చిందా? క్లారిటీ రావాలి కదా !

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు మీకు కావలసింది ఏమిటో చెప్పండి. What is that you want?

శ్రీ నోముల నర్సింహయ్య : మంత్రిగారు 5 నుండి 7 తరగతులకు అసలు ఫర్నీచర్ లేదంటే చూస్తామన్నారు. 1987లో పాఠశాల మొదలయింది. 10 జిల్లాలకు సంబంధించిన అణగారిన వర్గాల విద్యార్థులను మెరిటోరియస్‌గా తయారుచేస్తోంది.

అయితే అక్కడ తగినంత సిబ్బంది లేరు. ఇప్పటి వరకు ఆ పాఠశాలకు సంబంధించి ఉన్న ఖాళీ పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? ఫర్నీచర్ ఎప్పటిలోగా ఇస్తారు? ఎప్పటిలోగా ప్రొటెక్టెడ్ వాటర్ సరఫరా చేస్తారు?

నేను ఎందుకు అంటున్నాను అంటే, నా దగ్గర గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఉంది. బి.సి. రెసిడెన్షియల్ స్కూల్ కోసమని 67 ఎకరాల భూమి తీసుకున్నారు. ఏమి చేయడం లేదు. నిర్లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, మా విద్యా శాఖలో ఉన్న నిధుల ద్వారా ఇప్పుడిప్పుడే కొంత వరకు ఫర్నీచర్ ఇవ్వడం కాని, కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడం గాని చేస్తున్నాము. గౌ.సభ్యులు చెప్పినట్లుగా తప్పకుండా అన్ని స్కూళ్లకు ఫర్నీచర్ ఇవ్వాలి. రెసిడెన్షియల్ స్కూల్స్ అంటే అవి ఆదర్శ పాఠశాలలుగా ఉండాలనేది నా భావం. కాంపౌండ్ వాల్, అక్కడ ఉన్న వసతులు కానివ్వండి, పరిసరాలు కానివ్వండి చాలా ఆదర్శంగా ఉంటేనే రిజల్ట్సు కూడా బాగా వస్తాయి. అందువల్ల ఆ దిశగా మేము ప్రయత్నం చేస్తున్నాము. పాఠశాలలకు ఫర్నీచర్ ఏర్పాటు చేసేందుకు మేము ప్రయత్నం చేస్తున్నాము. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఫర్నీచర్ ఏర్పాటు చేయడం కాని, పోస్టులను భర్తీ చేయడం గాని చేస్తామని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: Question No.152(4791) is postponed at the request of the Member.

## కోదాడ పట్టణంలో 30 పడకల ఆసుపత్రి

ప్రశ్న నెం. 153 (4922)

సర్వశ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్), అక్బరుద్దీన్ ఓవైసీ (చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్‌ఖాన్(యాకత్‌పురా), మహమ్మద్ ముక్తదా ఖాన్ (కార్వాన్), సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ (చార్మినార్), మహ్మద్ మొజామ్ ఖాన్ (ఆసిఫ్‌నగర్) – గౌ.గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ)నల్గొండ జిల్లాలో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ రిఫైనరీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడంపై ప్రజలు ఆందోళన చేస్తున్న విషయం వాస్తవమేనా?
(ఆ) ఈ యురేనియం ప్రాజెక్టు వల్ల సాగర్ జలాలు కలుషితమవడం మూలంగా హైదరాబాదు నగరంతోపాటు వివిధ జిల్లాల ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయని కాలుష్య నియంత్రణ మండలి ఒక నివేదిక సమర్పించిన విషయం కూడా వాస్తవమేనా?
(ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి ):**

(అ) అవునండీ

(ఆ)అవునండీ. ప్రాజెక్టును ప్రతిపాదించిన వారు తాము సమర్పించిన పర్యావరణ యాజమాన్య ప్రణాళికలోని నిబంధనలను అమలుపరచలేదని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అభిప్రాయపడింది. ప్రాజెక్టు ఉన్న ప్రాంతం సున్నిత ప్రాంతమైనందున పర్యావరణ కాలుష్యాన్ని రోజు వారీ ప్రాతిపదికపై పర్యవేక్షించడం చాలా కష్టమని కూడా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి తెలియచేసింది. మొత్తం గని త్రవ్వకం కార్యకలాపాలను త్రాగునీటి వనరు అయిన నాగార్జునసాగర్ పరివాహక ప్రాంతంలో నిర్వహిస్తారు కాబట్టి ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి తన ఆమోదాన్ని తెలుపకుండా, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించింది.

(ఇ)ప్రాజెక్టును ప్రతిపాదించిన వారు అంటే భారత యురేనియం కార్పొరేషన్ లిమిటెడు సమర్పించిన పర్యావరణ ప్రభావాల మదింపుకు సంబంధించి కొన్ని అంశాలను స్పష్టీకరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అడవులు మంత్రిత్వ శాఖకు పంపించింది. అయితే కేంద్ర ప్రభుత్వ పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ 21-12-2005 తేదీ నాటి తమ ఉత్తర్వులో కఠిన షరతులను విధిస్తూ, లంబాపూర్-పెద్దగట్టు యురేనియం మైనింగ్ ప్రాజెక్టుకు పర్యావరణ ఆమోదం తెలిపింది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారి జవాబు చూసిన తరువాత, నిజంగా ప్రభుత్వం ఎంత బాధ్యతగా ఉందో అర్థమవుతోంది. ఈరోజు ఇప్పటికే ప్రజలు ఫ్లోరోసిస్ సమస్యతో నల్గొండ జిల్లాలోని అనేక గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడు ఈ యురేనియం ప్రాజెక్టు వచ్చినట్లయితే ఇంకా చాలా ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు కావలసిన సిబ్బందిని రిక్రూట్ చేసుకుని జార్ఖండ్ రాష్ట్రంలో ఉన్న మరో యురేనియం ప్రాజెక్టు వద్దకు శిక్షణ కోసం పంపించారు. ఈ ప్రాజెక్టు వల్ల పెద్దగట్టు ప్రాంతంలో ఉన్న యురేనియం నిల్వల్ని వెలికి తీయడం వల్ల ప్రక్కనే ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టులోని నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని చెప్పి ఎన్విరాన్‌మెంటల్ ఎక్స్‌పర్ట్స్ గాని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికే సంబంధించిన కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కాని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన విషయం మీకు తెలిసిందే. యురేనియం త్రవ్వకాల వల్ల వెలువడే ధూళి, వేడి వల్ల సుమారు 20,30 కి.మీ. దూరం వరకు దాని ప్రభావం ఉండి, సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు వల్ల 600 గ్రామాలతోపాటు, హైదరాబాద్‌కు ప్రస్తుతం తాగునీటి కోసం తరలిస్తున్న నీరు కూడా కలుషితమై, నష్టం జరిగే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ఈ ప్రాజెక్టు వల్ల పరిసరాలు కలుషితమై క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. ఇప్పుడు జార్ఖండ్‌లో ఉన్న ప్రాజెక్టు కారణంగా ఆ రకమైన పరిస్థితి ఉంది. నేను కూడా అక్కడకు వెళ్లి చూడటం జరిగింది. ఆ ప్రాంత ప్రజలకు ఆకలి ఉండదు, అల్సర్ వస్తోంది, ఊపిరితిత్తుల వ్యాధులు వస్తున్నాయి, అతిగా గర్భస్రావాలు సంభవించడం గాని, శిశు మరణాలు సంభవించడం గాని, లేదా పుట్టిన పిల్లలు వికృతంగా తయారుకావడం కాని, ఈ విధంగా రకరకాల జబ్బులు కల్గుతున్నాయి. వాటికి సంబంధించిన ఫోటోలు కూడా నేను తీసుకుని వచ్చాను. జార్ఖండ్‌లో ప్రాజెక్టు అయితే కట్టారు కాని, దానికి తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోలేదు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న నేటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ఆగస్టు 21, 2003వ తేదీన ఒక స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు ఈ ప్రాజక్టు కారణంగా నష్టం జరుగుతుందని.....

MR.SPEAKER: You ask the supplementaries. క్వశ్చన్ అవర్‌లో ప్రతి సభ్యుడు మాట్లాడేటప్పుడు ఉపన్యాసాలు ఇస్తే వీలు కాదు. కిషన్‌రెడ్డిగారూ I am not disputing the important of the issue. కాని క్వశ్చన్ అవర్ టైమ్‌లో once the reply given by the Minister, you have to be more specific so that మిగతా సభ్యులు మాట్లాడటానికి అవకాశం ఉంటుంది. ప్రతి సభ్యుడు అర్థగంట సేపు మాట్లాడుతామంటే, it is not possible for the Chair to give opportunity to each and every Member. I am not disputing the importance of the subject.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : నేను మాట్లాడుతున్నప్పుడే .......

MR.SPEAKER: క్వశ్చన్ అవర్‌లో ఒకటి, రెండు, మూడు అని స్పెసిఫిక్‌గా సప్లిమెంటరీలు వేయాలి. It is applicable to all the Members. I didn't mean only you. During Question Hour, you have to ask only specific supplementaries including Sri N. Narasimhaiah.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శాఖ అయిన కాలుష్య నియంత్రణ మండలి కూడా ఈ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వలేమని మీకు నివేదిక ఇచ్చారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వమే డెసిషన్ తీసుకోవాలని చెప్పారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంది? రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా కేంద్ర ప్రభుత్వం ఏ రకంగా ఆ ప్రాజెక్టుకు సంబంధించి రిక్రూట్‌మెంట్ జరిపింది? సర్వే చేసింది? ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ ఇచ్చింది? యురేనియం ప్రాజెక్టు వల్ల నాగార్జునసాగర్ జలాశయానికే కాకుండా, దాని ప్రక్కనే ఉన్న రాజీవ్‌గాంధీ అభయారణ్యం కూడా ఎఫెక్ట్ అయ్యే ప్రమాదం ఉంది. అనేక గ్రామాల ప్రజలు వికలాంగులయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే ఫ్లోరోసిస్ వల్ల నల్గొండ జిల్లా ప్రజలు అనేక రకాల వ్యాధులతో బాధపడుతున్నారు.....

MR.SPEAKER: You have already mentioned the facts.

ఉ 9 . 00

جناب سید احمد پاشاہ قادری ۔ اسپیکر صاحب محترمہ منسٹر صاحبہ نے جولب میں نلگنڈہ میں ریفائنری فیکٹری کے قیام کے تعلق سے کہاہے۔ حال ہی میں چیف منسٹر صاحب کا ایک Statement آیاتھا کہ یہ پراجکٹ کو کڑپہ shift کررہے ہیں ۔ میں یہ پوچھنا چاہتا ہوں کہ یہ پراجکٹ نلگنڈہ میں رہے گا یا کڑپہ میں اس کی وضاحت کی جائے ۔ دوسری بات یہ ہیکہ اس کے لئے فارسٹ کی زمین کو acquire کیا گیا ہے ۔ کیایہ بات صحیح ہے اور اگر acquire کیا گیا ہے تو فارسٹ کی زینات کو اس طرح سے acquire کیا جائے تو جنگلات باقی نہیں رہیں گے ۔ تیسری بات یہ ہے کہ سپریم کورٹ کی رولنگ ہیکہ ایسے پراجکٹ آبی ذخائر سے 10 کلو میٹر دور ہونا چاہیئے جبکہ یہ ریفائنری فیکٹری پانی کے بڑے ذخیرہ ناگر جنا ساگر سے صرف 1.6 کلو میٹر کے فاصلہ پر واقع ہے جس کے قیام سے سپریم کورٹ کے رولنگ کی بھی خلاف ورزی ہوتی ہے ۔ پولیوشن کنٹرول بورڈ کی جانب سے اجازت نہ ملنے کے باوجود بھی اتنا بڑا اقدام کرنا عوام اور انسانی زندگیوں کیساتھ ایک بڑا کھلواڑ ہوگا ۔ ساگر سے پینے کا پانی حیدرآباد کیلئے آتا ہے جو تمام انسانوں کیلئے خطرہ بنے گا ۔ اس سلسلہ میں' میں یہ وضاحت چاہتا ہوں کہ یہ پراجکٹ نلگنڈہ میں رہے گا یا کڑپہ میں شفٹ کئے ہیں ۔ اگر شفٹ کئے ہیں تو جنگلات کی کتنی اراضی کو acquire کیا گیا ہے ۔

---

మిస్టర్ స్పీకర్ ః దయచేసి మినిస్టరుగారి సమాధానం వినండి .

శ్రీమతి పి .సబితా ఇంద్రారెడ్డి ః అధ్యక్షా, యురేనియం ప్లాంట్‌పైన చాలా అపోహలు ఉన్నాయి . భారత అణుశక్తికి సంబంధించిన యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కేంద్రప్రభుత్వ రంగ సంస్థ . 1967 నుండి భారతదేశంలో యురేనియం నిల్వలు త్రవ్వి శుద్ధిచేసే కార్యక్రమం చేస్తున్నది . యురేనియం కార్పొరేషన్ వారు 2003 లో ఎ . పి పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు నల్గొండ జిల్లాలో ని లంబాపూర్, పెద్దగట్టు వద్ద యురేనియం గనుల త్రవ్వకానికి

మరియు ఇండస్ట్రీ ఏర్పాటుకు అప్లయి చేశారు . అప్పుడు పబ్లిక్ హియరింగ్ జరిగింది . ప్రజల నుండి వ్యతిరేకత వచ్చిన మాట వాస్తవం . యురేనియం శుద్ధి చేసే కర్మాగారం దుగ్యాల, మల్లాపూర్, పైబల్లి గ్రామాలలో నెలకొల్పడానికి ప్రతిపాదించినా, ప్రజల నుండి వ్యతిరేకత, ఎపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కూడా మైనింగ్ చేయడం వలన సాగర్ జలాలు కలుషితం అవుతాయని భావించి ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించారు . అప్పుడు యురేనియం కార్పొరేషన్ లిమిటెడ్ ఈ మైనింగ్ ప్రాంతానికి 55 కిలోమీటర్ల దూరంలో, సాగర్‌కు 22 కిలోమీటర్ల దూరంలోని శేరిపల్లిలో ప్లాంట్ నిర్మించడానికి ప్రపోజల్ చేశారు . మైనింగ్‌కు సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మన రాష్ట్రప్రభుత్వ నిర్ణయానికి వదిలిపెట్టి ప్రతిపాదన పంపారు . వాస్తవానికి ఏదన్నా ప్రపోజల్ పంపాలంటే ఎ . పి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కేంద్రప్రభుత్వానికి నేరుగా పంపవచ్చు కానీ వ్యతిరేకత వచ్చిన దృష్ట్యా ఎ . పి గవర్నమెంట్ ద్వారా పంపాలని ప్రభుత్వానికి పంపారు . వారి ప్రతిపాదనపై భారతప్రభుత్వం సర్క్యులర్ ఇష్యూ చేసింది . ఎక్కడయితే ప్రజల నుండి 50 శాతం కంటే ఎక్కువ వ్యతిరేకత వస్తే కేంద్రప్రభుత్వం అనుమతికి పంపాలని సర్క్యులర్ నెం . జె 1100/70/99 ఇష్యూచేసిన దాని ఆధారంగా , పబ్లిక్ హియరింగ్‌లో ఎక్కువ అభ్యంతరాలు వచ్చినందున రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి అన్ని విషయాలు పరిశీలించి తగు నిర్ణయం తీసుకోడానికి ప్రతిపాదించాము . మనకు అధికారం లేదు . కేంద్రప్రభుత్వం పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ ద్వారా కొన్ని కఠినమైన నిబంధనలు విధించి ఈ ప్రాజెక్టును అనుమతించారు . దాదాపు 37 నిబంధనలు విధించి అనుమతి ఇచ్చారు . అందులో రెండు మూడు ముఖ్యమైనవి చదువుతాను . ఇందులో ఎం ఐ ఎం పార్టీ గౌరవసభ్యులు చెప్పింది కూడా ఇదే . సుప్రీంకోర్టు నిర్దేశం ప్రకారం కాలుష్య సంబంధమైన పరిశ్రమలు, జలాశయాలకు 10 కిలోమీటర్ల పరిధిలో నిర్మించే విషయమై మార్గదర్శకాలకు లోబడి మాత్రమే అనుమతి మంజూరు చేయడం అయింది . పరిశ్రమలు నడిపించే అనుమతి ఎ . పి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుండి పొందాలని చెప్పారు . ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వన్యమృగ సంరక్షణ అధికారి అనుమతి, డైరెక్టర్ టైగర్ ప్రాజెక్టు అనుమతి పొందాలని మెన్షన్ చేసింది . ఈ నింబధనలు విధిగా అమలుచేసి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి పొందిన తరువాత మైనింగ్ లీజ్ మంజూరుచేసే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుంది . కిషన్‌రెడ్డిగారు చెప్పినట్లు ఆరోగ్యసమస్యలు – జాదుగూడెంలో 48 సంవత్సరాల నుండి మైనింగ్ జరుగుతున్నది . రేడియేషన్ మామూలుగా ఎక్కడయినా వాతావరణంలో కొంత లిమిట్‌లో ఉంటుంది . ప్రపంచ ఆరోగ్య సంస్థవారు నిర్దేశించిన ప్రకారం లీటరుకు 2 .0 మైక్రోగ్రాములు ఉండవచ్చు అన్నారు . ఈ డ్రింకింగ్ వాటర్ హైదరాబాద్‌కు వస్తుంది, ఇందులో యురేనియం కలుస్తుంది, దీనివలన ఆరోగ్య సమస్యలు వస్తాయి, హైదరాబాద్ ప్రజలు ఇబ్బందులకు గురౌతారని గౌరవ శాసనసభ్యులు చాలా ఆవేదన వ్యక్తం చేశారు . హైదరాబాద్‌కు డ్రింకింగ్ వాటర్ నాగార్జున సాగర్ నుండి కాకుండా హిమాయత్ సాగర్, గండిపేటల నుండి ఇస్తున్నాము . ఆటమిక్ ఎనర్జీ వారు వాటర్‌లో ఉండే యురేనియం నిల్వలపై వివిధ ప్రాంతాలకు సంబంధించి సర్వేచేశారు . ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి నిర్దేశకాల ప్రకారం లీటరుకు 2 . 00 మైక్రోగ్రాములు ఉండవచ్చని చెప్పగా, హిమయాత్ సాగర్‌లో 7 . 8, ఉస్మాన్ సాగర్‌లో 5 . 8, నాగార్జున సాగర్‌లో 2 .0 ఉంది . హుస్సేన్‌సాగర్ విషయానికి వస్తే మనం ఆహ్లాదకరంగా సాయంత్రం వెళ్లి కూర్చుంటాము . సెక్రటేరియట్ అక్కడే ఉంది . అక్కడి 20 .0 మైక్రోగ్రాములు లీటరుకు ఉంది . ఇక ఇక్కడ ఉన్న సరస్సులు సఫిల్‌గూడ, మీరాలం మండి సరస్సులలో కూడా చాలా ఎక్కువగా ఉంది .

మిస్టర్ స్పీకర్ : మీరు చెప్పుకుంటూ పోతే మునిసిపల్ మినిస్టరుగారికి బాధ ఎక్కువ అవుతుంది .

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : ఇవన్నీ సర్వే చేసిన తరువాత ఎలాంటి ఇబ్బంది లేదని, కొన్ని కఠినమైన షరతులు విధించారు . సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి మైనింగ్‌కు చేసి ఇవ్వాలని ప్రపోజల్ పంపారు . దీనిపై న్యాయ నిపుణుల సలహా తీసుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా , హాని కలుగకుండా ఉండే విధంగా ప్రభుత్వం ఆలోచిస్తుంది . వారు మన ప్రభుత్వానికి ప్రతిపాదించి ఉన్నారు .

శ్రీ జె . రంగారెడ్డి ః సార్, నాగర్జున సాగర్‌లో వున్న నీళ్లు మొత్తం కలుషితం అయ్యే ప్రమాదం ఉందని మన ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రభుత్వానికి తెలియజేసింది, ఇవ్వడం సాధ్యం కాదని తెలిపింది . మన ప్రభుత్వం కూడా కేంద్రప్రభుత్వానికి ఇది సాధ్యం కాదని తెలియజేస్తే సరిపోయేది . ఈ ప్రాజెక్టు వలన మన రాష్ట్రానికి, మన సమాజానికి లాభం కంటే నష్టం ఎక్కువ ఉంది . ఎందుకంటే నాగార్జున సాగర్ ప్రాజెక్టు దగ్గర ఈ ప్రాజెక్టు వస్తే హైదరాబాద్ జంటనగరాలకు ఇక రాబోయే కాలంలో మొత్తం రాష్ట్రానికి మంచినీటి ప్రాజెక్టుగా మారే అవకాశం ఉంది . అక్కడ గిరిజన ప్రజలు ఉన్నారు . పబ్లిక్ హియరింగ్ జరిగితే పాల్గొన్నవారంతా అక్కడ ప్రాజెక్టు అవసరం లేదని చెప్పారు . అంతా వ్యతిరేకించిన తరువాత మీరు కఠినమైన నిబంధనలు అంటున్నారు కానీ, కఠినమైన నిర్ణయం తీసుకుని, యురేనియం ప్రాజెక్టు వద్దని అన్నా బలవంతంగా పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు . కఠినమైన షరతులు ఎవరు పాటిస్తున్నారు ? మనం అనేక సందర్భాలలో చూస్తున్నాము . దీనివలన రాష్ట్రానికి, సమాజానికి నష్టం .

శ్రీ ఆర్ . రవీంద్రకుమార్ (దేవరకొండ) ః అధ్యక్షా, ఈ యురేనియం ప్రాజెక్టు అనేది నా నియోజకవర్గంలో ముఖ్యంగా మినిస్టరుగారు చెప్పిన శేరిపల్లి మా స్వంతగ్రామం . ఈ ప్రాజెక్టుకు సంబంధించి అక్కడ పబ్లిక్ హియరింగ్ ఏర్పాటుచేస్తే అక్కడ వున్న జనం మొత్తం వ్యతిరేకించారు . ఈ ప్రాజెక్టు వద్దని చెప్పారు . శేరిపల్లి గ్రామంలో శుద్ధి కర్మాగారం ఏర్పాటుచేస్తున్నారు . ఈ గ్రామం నాగార్జున సాగర్ – హైదరాబాద్ నేషనల్ హైవే ప్రక్కన ఉన్నది . నాగార్జున సాగర్ ప్రాజెక్టు పక్కన ఉన్న మల్లాపురం గ్రామం వద్ద శుద్ధి కర్మాగారం ఏర్పాటుచేయాలని అనుకున్నారు . అక్కడ వున్న ప్రజలు వ్యతిరేకించితే తీసుకుని వచ్చి శేరిపల్లి గ్రామంలో ఏర్పాటుచేయాలని చూస్తున్నారు . అక్కడ కూడా చుట్టుప్రక్కల గ్రామాల వారు వద్దని వ్యతిరేకించారు .

ఉ.9.10

ఆ తర్వాత కూడా నాగార్జున సాగర్‌కు దగ్గరలో ఉంటే అక్కడ ఉన్న జలాలు కాలుష్యం అయ్యే ప్రమాదం ఉంటుంది అంటున్నారు. మరి సేరిపల్లి వద్ద ఒక ఉప్పుటేరు అనే వాగు ప్రవహిస్తున్నది . ఆ ప్రవాహం నాగార్జున సాగర్‌లో కలుస్తున్నది . మళ్లీ ఈ ప్రాజెక్టు శుద్ధి కర్మాగారాన్ని కూడా అక్కడ ఏర్పాటు చేస్తే ఆ జలాలు కలుషితం అయ్యే ప్రమాదం ఉంది. గతంలో కూడా అక్కడ ప్రజలు , మేము అందరం ఈ ప్రాజెక్టు విషయమై పాదయాత్రలు నిర్వహించాము. గతంలో ఇక్కడ ఉన్నప్పుడు ముఖ్యమంత్రి గారు కూడా ఈ విషయం చెప్పడం జరిగింది. పార్లమెంటు సభ్యులు, సురవరం సుధాకర రెడ్డి గారు, మా మునుగోడు శాసన సభ్యులు అందరూ కలసి ముఖ్యమంత్రి గారికి ఈ విషయమై రెప్రెజెంట్ చేశాము. ప్రాజెక్టును ఇక్కడ నుంచి కడపకు తీసుకు పోతున్నామన్నారు. మా నియోజక వర్గంలో ఈ యురేనియం ప్రాజెక్టుకు సంబంధించి వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి దీనిని షిఫ్ట్ చేస్తున్నామన్నారు. యురేనియం ప్రాజెక్టు అధికారులు అక్కడ ఉన్న ప్రాజెక్టు వేరు, ఈ నల్గొండ ప్రాజెక్టు వేరు అంటున్నారు. ఇది రూ. 600 కోట్ల ప్రాజెక్టు. అది రూ. 400 కోట్ల ప్రాజెక్టు అని , అందువల్ల ఈ యురేనియం ప్రాజెక్టును ఏర్పాటు చేశామని ఆ ప్రాజెక్టు అధికారులు చెపుతున్నారు. ఆ ప్రాంతం చుట్టు ప్రక్కల గల గ్రామాల ప్రజలంతా దీనిని అక్కడ పెట్టడానికి వ్యతిరేకిస్తున్నారు.

جناب سید احمد پاشاہ قادری۔ میرے دو چھوٹے سوالات کے جوابات دیجئے ۔ ایک یہ کہ کڑپہ میں ریفائنری فیکٹری کو کڑپہ میں منتقل کیا جارہا ہے اور کیا فارسٹ کی زمین کو حاصل کرلیا گیا ہے یا نہیں ؟

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు అడిగినట్లు కడపలో వారు ఈ మైనింగ్ కోసం అప్లై చేయలేదు. ఫారెస్టు ల్యాండు ఏదైతే ఉందో , దాని కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం అనుమతి కోసం అక్కడకు పంపించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అటవీ శాఖ వారు అందుకు అనుమతించారు. కాబట్టి మనం ఇక్కడ పరిశీలించవలసిన అవసరం ఉంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు ముందు చెప్పినట్లుగా ఆ ప్లాన్ ప్రకారం ప్లాంట్ ఏర్పాటు చేయవలసి ఉన్నా, జల కాలుష్యం ప్రాజెక్టు వల్ల కలుగుతుందన్న వ్యతిరేకత ఉన్నట్లయితే, ప్రజలకు ఇబ్బందులు కలిగే పక్షంలో తప్పని సరిగా దానిని అక్కడ నుంచి షిఫ్ట్ చేయవలసిందిగా సుప్రీం కోర్టు ఆదేశించడం జరిగింది. అందువల్ల ఆ కాలుష్యం కలుగకుండా ప్రాజెక్టును దూరంగా షిఫ్ట్ చేయడం జరిగిందని ఇంతకు ముందే నేను స్పష్టంగా చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం దీనికి గాను ఒక సర్క్యులర్ కూడా ఇష్యూ చేసింది. ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న వారు 50 శాతం కంటే ఎక్కువగా ఉన్నట్లయితే ఆ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని ఒక సర్క్యులర్ ఇష్యూ చేయడం జరిగింది. అంతేగానీ, ఇక్కడ ఉన్న ప్రజలకు ఇబ్బందులు కలిగించడం గానీ, ప్రజలకు హాని కలిగించాలనే ఆలోచన గానీ ప్రభుత్వానికి ఏ కోశానా లేదని ఇంతకు ముందే చెప్పడం జరిగింది. ప్రభుత్వం న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతి మేరకు పరిశీలించడం జరుగుతుందని , ఆ విధంగా ప్రభుత్వం చేస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సార్, ఈ రోజు పబ్లిక్ హియరింగ్‌లో 60 మంది ఆ గ్రామంలో పాల్గొంటే సేరిపల్లిలో 58 మంది, ఇద్దరు అని ఇచ్చారు. రాజీవ్ గాంధి పల్లెల బాట ఆధారంగా 1 వేయి 55 కి.మీ. ఇందులో తీసుకుంటున్నారా లేదా? అందులో జార్ఖండ్ , జాదుగూడెంలో ఎన్ని కి.మీ పరిధిలో ఇప్పుడు ఉన్నటువంటి ప్రాజెక్టు యొక్క ప్రభావం ఉంది? దానివల్ల ఎంత నష్టం జరిగింది? దానికి సంబంధించి పాలకపార్టీ వారు , అధికారులు ఎవరైనా అక్కడికి వెళ్లి చూసి వచ్చారా? తర్వాత ఆ రిపోర్టు తీసుకున్నారా? ఎన్ని కి.మీ దూరంలో ఈ ప్రాజెక్టు ప్రభావం ఉంది? ఇప్పుడు మీరు చెబుతున్న ఈ 18 కి.మీ. లో నాగార్జున సాగర్ జలాలను కలుషితం చేయడానికి ఎంత దూరమని మిరు నిర్దేశిస్తున్నారు? అదే విధంగా ఈ యురేనియం ప్రాజెక్టుకు , అధికారులు నాగార్జున సాగర్‌లో పెట్టబోయే ప్రాజెక్టుకు ఎన్ని కిలోమీటర్స్ పరిధిలో దీని ప్రభావం ఉంటుంది? దానికి సంబంధించి ఏమైనా వివరాలు ఉంటే తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి : జాదు గూడెం మైనింగ్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మార్చి 2003 వ సంవత్సరంలో పంపించడం జరిగింది. 5 గురు సభ్యులు గల కమిటీ దీన్ని పరిశీలించి రావడం జరిగింది. దానికి మన గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డి గారు చెప్పినట్లు జాదుగూడెం సర్వేలో యురేనియం వ్యర్థ పదార్థాల నిల్వ ఉంచిన ప్రదేశానికి చుట్టూ ఉన్న గ్రామాలలో ఉన్న రేడియేషన్ 1.72 మైక్రో మిల్లీ మీటర్స్ 3.14 మిల్లీ మైక్రో మిల్లీమీటర్సు ఉందని తెలియజేస్తున్నాను. దీని వల్ల ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలకు ఆరోగ్యం విషయంలో ఎటువంటి ఇబ్బందులూ రావడం లేదని తెలియజేయడం జరిగింది. జాదుగూడెంలో 949 గ్రామాలను మేము ఈ విషయమై ఆరోగ్య సర్వే చేయడం జరిగింది. దీని మూలంగా ఎలాంటి దుష్పరిణామాలు లేవని నిర్ధారణ చేయడం జరిగింది. ఈ ప్రాంతంలో ఆటమిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు వారు ఈ విషయాన్ని నిరంతరం సర్వే చేసి నిర్ధారించారు. దాదాపు 48 సంవత్సరాలుగా మైనింగ్ కార్పొరేషన్ వారు మైనింగ్ అక్కడ చేస్తున్నారు. అదే విధంగా ఈ మధ్య అక్కడి వారు చెప్పినట్లుగా దుష్పరిణామాలు ఉన్నట్లయితే 48 సంవత్సరాలుగా అక్కడ ఈ మైనింగ్ ఎలా కొనసాగుతుంది? ఆ విధంగా ఉంటే రెగ్యులేటరీ బోర్డు వారు దానిని ఎలవ్ చేసే అవకాశం లేదు. దీని వల్ల ప్రజలకు అనారోగ్యాలు కలుగుతాయని సుప్రీం కోర్టులో కేసు వేశారు. అయితే దానిని సుప్రీం కోర్టు ఎటువంటి అనారోగ్యం లేదని కేసు కొట్టి వేయడం జరిగింది. తేది 15.4.2000 న ఫోర్మైన్ ఆటమిక్ ఎనర్జీ కండిషన్సు ద్వారా అక్కడ రేడియేషన్‌ను నియంత్రించడం అన్నది కొన్ని చర్యలు తీసుకోవడం వల్ల ప్రాజెక్టు ప్రయోజనాలు దెబ్బతినవనీ, దాని వల్ల ప్రజల ఆరోగ్యానికి ఏ మాత్రం ఇబ్బంది కలగడం లేదని చెప్పి ఈ పిటిషన్‌ను కొట్టి వేయడం జరిగింది. అక్కడ ప్రజల ఆరోగ్యానికి హానికరమైన అంశాలు ఏవీ లేవని

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రకారం , రూల్స్ ప్రకారం ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది లేదని అక్కడ చేయబడిన సర్వేలలో తేలింది. ఆ విధంగా నాగార్జునసాగర్ వాటర్‌లో యురేనియం 2.0 మిల్లీ మైక్రోస్ ఉన్నాయి. ఒక వేళ ఈ ప్లాంట్‌ను అక్కడ ఏర్పాటు చేసినా కూడా 2010 సంవత్సరం వరకూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన లిమిట్స్ క్రాస్ చేయకూడదన్న విషయం రిపోర్టు చూసిన తర్వాతనే సెంట్రల్ గవర్నమెంట్ మనకు కొన్ని కఠినమైన నిబంధనలు విధిస్తూ , దానిని పరిశీలించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపింది. న్యాయ నిపుణులు చెప్పిన ప్రకారం ఈ ప్రాజెక్టుల గురించి ఆలోచన చేస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

( వామపక్షాలకు చెందిన గౌరవ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ : అధ్యక్షా, ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నది.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్‌లో మంత్రి గారు సమాధానం చెప్పారు. అయినా మీరు దానిపైన చర్చ జరపాలి అంటున్నారు. ఇంకా అందరి అభిప్రాయాలను తెలుసుకోవాలి అంటున్నారు. ఈ ప్రశ్నా సమయంలో అందరూ మాట్లాడటం సాధ్యం కాదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఈ రోజు హైదరాబాదులో మంచి నీటికి సంబంధించి ప్రభుత్వం సమర్థించుకుంటున్న దృష్ట్యా ఆల్‌రెడీ ఈ యురేనియం ఇన్‌పుట్‌కు సంబంధించి , హైదరాబాదుకు మంచి నీటి సరఫరాకు సంబంధించి ఉంది అన్నారు. నాగార్జున సాగర్ దగ్గరలో ఏర్పాటు చేసే ఈ ప్రాజెక్టు వల్ల ఇబ్బందులు ఏర్పడతాయని , సాగర్ జలాలలో కాలుష్యం ఏర్పడుతుందని ప్రజలు అనారోగ్యం పాలవుతారని , వారి ఆరోగ్యంతో చెలగాటమాడే పరిస్థితులు , ప్రజల జీవితాలతో చెలగాటమాడే పరిస్థితులు ఈ ప్రభుత్వం తీసుకునే ప్రాజెక్టుల వల్ల వస్తున్నాయని మేము వారి చర్యలను నిరశిస్తున్నాము. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి గారు చేసిన ఆలోచనను ఇప్పుడు విస్మరించడం , ఈ ప్రభుత్వ వైఖరికి నిరశనగా బిజెపి పార్టీ తరపున వాకవుట్ చేస్తున్నాము.

( శ్రీ జి. కిషన్ రెడ్డి సభ నుంచి నిష్క్రమించారు)

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారు ఇచ్చిన సమాధానం 'బి' లో ప్రాజెక్టును ప్రతిపాదించిన వారు తాము సమర్పించిన పర్యావరణ యాజమాన్య ప్రణాళికలోని నిబంధనలను అమలు పరచలేదని, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అభిప్రాయ పడింది. ప్రాజెక్టు ఉన్న ప్రాంతం సున్నిత ప్రాంతం అయినందున పర్యావరణ కాలుష్యాన్ని రోజువారీ ప్రాతిపదికపై పర్యవేక్షించడం చాలా కష్టమని కూడా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి తెలియజేసింది. మొత్తం గని త్రవ్వకం కార్యకలాపాలను త్రాగునీటి వనరు అయిన నాగార్జున సాగరు పరీవాహక ప్రాంతంలో నిర్వహిస్తారు.

ఉ.9.20

మొత్తం గని త్రవ్వకం కార్యకలాపాలను త్రాగునీటి వనరైన నాగార్జునసాగర్ పరీవాహక ప్రారతంలో నిర్వహిస్తారు. కాబట్టి ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి తన ఆమోదాన్ని తెలుపకుండా, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించింది. అధ్యక్షా, నేను మనవి చేసేదేమంటే, ఇండిపెండెంట్ అథారిటీ ఉన్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు దీంట్లో తప్పు ఉందని చెప్పింది. అయినా, ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకి అనూకలంగా ఆలోచించే పరిస్థితి ఉంటే, ఇదంతా ఎవరికోసం అని అడుగుతున్నాను. అన్ని రాజకీయ పార్టీలు, ముఖ్యంగా వామపక్ష పార్టీలు నల్గొండ జిల్లాలో ఆందోళన చేస్తున్నాయి. సుప్రీం కోర్టుకి లోబడి ప్రభుత్వం పరిశీలిస్తోందని చెపితే ఎట్లా? ప్రభుత్వం తన మాటను తానే కాంట్రవర్సీ చేసుకొంటోంది. ప్రజలకు కలుషితమైన నీరు అందకుండా

చర్యలు తీసుకోవాల్సింది పోయి, కలుషితమైన నీరు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నందుకు నిరశనగా మా పార్టీ తరఫున ప్రొటెస్ట్ తెలియజేస్తున్నాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- అధ్యక్షా, యురేనియం ప్రాజెక్టుకు సంబంధించిల శేరుపల్లి దగ్గర చర్చలో పాల్గొన్న ప్రజానీకమంతా వ్యతిరేకించారు. దీని ప్రణాళికలోని నిబంధనలను అమలు పరచలేదని, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కూడా అభిప్రాయపడింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యతిరేకంగా ఉన్నా, కేంద్ర ప్రభుత్వం ఈ యురేనియం ప్రాజెక్టుని ఏర్పాటు చేయాలన్న ధృడసంకల్పంతో ఉండడాన్ని చూస్తుంటే, ప్రజలపైన మొండిగా ఈ ప్రాజెక్టును రుద్దాలనే ప్రయత్నం చేస్తున్నట్లు అర్థమౌతోంది. ఆ ప్రాంతంలో మా పార్టీ పాదయాత్రలు నిర్వహించి ఆనాడు ఉన్న ప్రభుత్వానికి రిప్రజంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది. నాగార్జునసాగర్‌లో కూడా నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకి వ్యతిరేకంగా ఉన్నా, కేంద్ర ప్రభుత్వం ఈ యురేనియం ప్రాజెక్టుని ఏర్పాటు చేయాలన్న ధృడసంకల్పంతో ఉండడం సబబుకాదు. ఈ ప్రాజెక్టు కట్టడానికి వీలు లేదని మా పార్టీ అభిప్రాయంగా చెపుతూ, మేము సభ నుండి వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్) :-అధ్యక్షా, త్రాగు, సాగునీటి విషయంలో కృష్ణా జలాలపై లక్షలాది జనాలు ఆధారపడి ఉన్నారు. ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయంలో మొండిగా వెళ్లకుండా నిర్ణయం తీసుకోవాలి. ప్రజాభిప్రాయ సేకరణ సరిగా జరగలేదు. జరిగినా ఏదో కొద్ది మందితో ఫార్మాలిటీగా చేశారు. ఇది ప్రజలందరి ఆరోగ్యానికి సంబంధించింది. దీనిపై ప్రపంచ వ్యాప్తంగా అనేక అనుమానాలు ఉన్నాయి. రష్యాలో కూడా కొన్ని ఉదాహరణలు ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వం దీని వ్యవహారంలో అందరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని, ఆలోచించి ముందుకు వెళ్లాలని కోరుతున్నాము. జలాశయాల దగ్గర ఈ యురేనియం ప్రాజెక్టుని కట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. ప్రభుత్వం మొండి వైఖరితో ముందుకు వెళుతున్నందుకు మా పార్టీ తరఫున మేము మా ప్రొటెస్ట్‌ని తెలియజేస్తున్నాను.

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, ఈ యురేనియం ప్రాజెక్టు వల్ల నల్గొండ జిల్లా కే కాకుండా హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలకు పెద్ద ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. మొదట ప్రపోజ్ చేసిన దగ్గర ప్రజలు అభ్యంతరం చెపితే, శేరుపల్లి దగ్గర కడుతున్నారు. దాని ప్రక్కనే ఉప్పువాగు ఉంది. ఈ వాగులోని నీరు నాగార్జునసాగర్‌లోకి వెళుతుంది. ఇటు నుండే హైదరాబాద్‌కి మంచినీటి సరఫరా జరుగుతుంది. దీని వల్ల చాలా పెద్ద ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉంది. దయచేసి, ప్రభుత్వం ఈ విషయంలో సీరియస్‌గా ఆలోచించి, అందరితో చర్చించి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం అనుసరిస్తున్న మొండివైఖరికి నిరశనగా మా ప్రార్టీ తరఫున మెము ప్రొటెస్ట్ తెలియజేస్తున్నాము.

جناب سید احمد پاشاہ قادری - یہ بہت ہی سنگین مسئلہ ہے - نہ صرف نلگنڈہ کو بلکہ شہر حیدرآباد کو پینے کا پانی آتا ہے- اس لئے حکومت کو اس تعلق سے سنجیدگی کے ساتھ سوچنا چاہیئے - اس کا مستقل حل نکالنا چاہیئے - یہ بہت بڑا مسئلہ بننے والا ہے- انسانوں کی زندگیوں کا مسئلہ ہے - ہمارے سوالات کے جوابات منسٹر صاحب نہیں دے رہے ہیں - اسلئے ایم-آئی-ایم- پارٹی احتجاج کرتی ہے -

---

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు దీనిని వ్యతిరేకిస్తూ ప్రొటెస్ట్ తెలియజేశారు. మన దేశం అణు విద్యుత్ లో మూడు శాతం ఉంది. ఉన్న యురేనియం అక్కడ యూజ్ చేసుకోవడం వల్ల ఎటువంటి ఇబ్బంది లేదు. అక్కడ ప్రజలు అపోహల్లో ఉన్నారు. అక్కడ ఎటువంటి ఇబ్బంది లేదని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ దేవేందర్‌గౌడ్

గారు ప్రొటెస్ట్ తెలియజేశారు. మైనింగ్ లీజ్ 2002వ సంవత్సరంలోనూ, పబ్లిక్ హియరింగ్ 19.8.2003వ సంవత్సరంలో జరిపారు. ఈ ప్రాజెక్టు అవసరమని గుర్తించే వారి ప్రభుత్వం ఆ రోజు లీజ్‌కి ఇచ్చింది. ఇది కంటిన్యూవస్ ప్రాసెస్. మేము దీన్ని కొనసాగిస్తున్నాము. మన రాష్ట్రంలోని హైదరాబాద్‌లో ఎన్.ఎఫ్.సి. 1965వ సంవత్సరంలో స్థాపించబడింది. దీని కంటే ఈ ప్రాజెక్టు ఎక్కువ ప్రమాదకరమైంది కాదు. దీని వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం కాలేదు. అన్ని పార్టీల వారు చర్చించుకోడానికి, ఎటువంటి సమస్యలు, సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేసుకోడానికి మీరంతా ముందుకువస్తామంటే... దీంట్లో ఎటువంటి అనుమానాలకు తావు లేదని తెలియజేస్తున్నాను

## జలవిహార్,ఈట్ స్ట్రీట్‌లకు అనుమతులు

ప్రశ్న నెం.154(5028)

శ్రీ పి. జనార్ధనరెడ్డి(ఖైరతాబాద్) - గౌరవనీయులైన పర్యాటక, చక్కెర శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) హైదరాబాదు, ట్యాంక్‌బండ్, నక్‌లేస్ రోడ్డు పై జలవిహార్, ఈట్‌స్ట్రీట్‌కు ఏవైనా అనుమతులు ఇచ్చారా ;

ఆ) హైదరాబాదు, నక్‌లేస్ రోడ్డులో బారుషాపును ఏర్పాటు చేసేందుకు అనుమతిని ఇచ్చిన విషయం కూడా వాస్తవమేనా :

ఇ) అయితే, వాటి వివరాలేమిటి ?

**పర్యాటక, చక్కెరశాఖ మంత్రి ( డా. జె.గీతారెడ్డి ):**

అ) అవునండి. 2000,2002 సంవత్సరాలలో.

ఆ) అవునండి. మద్యనిషేధం, అబ్కారీ శాఖ బార్ కోసం వాటర్‌ఫ్రంట్ రెస్టారెంట్ (ఈట్‌స్ట్రీట్) కు అనుమతిని ఇచ్చింది. జలవిహార్‌లో బార్ ఏదీ లేదు.

ఇ) <u>జలవిహార్</u>

1) ప్రభుత్వం జలవిహార్ ప్రాజెక్టుకు 7.11.2000 తేదీనాటి యువ జనాభ్యుదయం, పర్యాటక, సాంస్కృతిక (పిఎమ్.యు) శాఖ ఎంఎస్‌నెం. 220 జి.ఒ. లో అనుమతిని ఇచ్చింది.

2) ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్ర మండలి 20.3..2003 తేదీనాటి లేఖ నెం 57/పిసి-బి/సి.ఎస్టా/2001-4439లో జలవిహార్ ప్రాజక్టు ప్లాన్సుకు ఆమోదం తలిపింది.

3) బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు అధికారులు ప్లాన్సును ఆమోదించి 24.3.2003 తేదీనాటి లేఖ నెం.3764/బిపిపిఏ/హుడా 2002లో నో అబ్జక్షన్ సర్టిఫికెట్‌ను జారీ చేశారు.

**<u>ఈట్ స్ట్రీట్ :</u>**

1) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి 23.4.2002 తేదీనాటి లేఖ నెం .57/పి.సి.బి/సి.ఎస్టాబు2002లో ఫుడ్ కోర్టులను ఏ ర్పాటు చేసేందుకు అనుమతిని ఇచ్చింది.

2) 27.5.2002 తేదీనాటి యువజనాభ్యుదయం, పర్యాటక, సాంస్కృతిక (పిఎమ్‌యు)శాఖ ఎమ్.ఎస్..నెం.100 జీ.ఓ..లో నక్‌లేస్‌రోడ్డులో ఫుడ్‌కోర్టులను ఏర్పాటు చేయడానికి ఉత్తర్వులను జారీ చేయడమయింది.

**<u>బార్ :</u>**

హైదరాబాదు జిల్లా, మద్యనిషేధం, అబ్కారీశాఖ సూపరింటెండెంట్ 2002లో మంజూరైన ప్రాజెక్టు రిపోర్టు ని అనుసరించి 22.6.2005 తేదీ నాటి ఉత్తర్వుసెం. 117/2005-06లోబార్ ఏర్పాటు చేసేందుకు అనుమతిని ఇచ్చారు.
ఉ.9.30

శ్రీ పి.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, జలవిహార్, ఈట్‌స్ట్రీట్ గురించి చెప్పడం జరిగింది. ఇంతకు ముందు ఐమ్యాక్స్ థియోటర్ మీద క్వొశ్చన్ వేయడం జరిగింది. సేమ్ ఇస్యూ ఇది. ఐమ్యాక్స్ థియోటర్ శిఖం ల్యాండ్‌లో ఉన్నదని చెప్పడం జరిగింది. అది కూడా అప్పుడు ప్రభుత్వం అడ్డుదారిలో ఇవ్వడం జరిగిన సంగతి మీ దృష్టికి తీసుకొని వచ్చాను దాని మీద హౌస్ కమిటి వేయడం జరిగింది. ఇవి అన్ని 2001,2002 సంవత్సరాలలో అనుమతి ఇవ్వడం జరిగింది. మొన్న భారీ వర్షాలు పడ్డాయి, హుస్సేన్‌సాగర్ దగ్గర ఈట్ స్ట్రీట్, జలవిహార్ ఇటువంటివి కట్టడం వల్ల నీళ్లు పొంగి, బయటకు వచ్చి ఇళ్లు కొట్టుకుపోవడం తీవ్ర ప్రాణ నష్టం కూడా జరిగింది. ఇది చాల సీరియస్ ఇస్యూ. ఈట్‌స్ట్రీట్ అన్నది 2002-03 పర్మిషన్ ఇచ్చిన తరువాత బార్ పర్మిషన్ కూడా 2005 ఇచ్చారని చెబుతున్నారు. అక్కడ బార్లో త్రాగి తందనాలు ఆడి, 24 గంటలు ఓపెన్ పెడుతున్నారు. అక్కడ చికెన్, యానిమల్సు, బర్డ్సు తిని హుస్సేన్‌సాగర్‌లో బాటిల్సు అన్ని వేయడం జరుగుతుంది. హుస్సేన్‌సాగర్‌లో ఉన్న కాలుష్యాన్ని నివారించడానికి 3 వేల రూపాయలు ఖర్చు పెడుతున్నామని నిన్న మీటింగ్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారు చెప్పడం జరిగింది. ఇటువంటివి పెట్టడంవల్ల ప్రజలకు నష్టం జరుగుతుంది. ఆహ్లాదం కొరకు హుస్సేన్‌సాగర్ దగ్గరకుపోయి కూర్చుంటారని మంత్రిగారు చెప్పుతున్నారు. త్రాగుబోతులు సాయంత్రం త్రాగి మహిళలను వేదించడం జరుగుతావున్నది. అక్కడకి పోయేందుకు భయపడుతున్నారు. నేను స్థానిక ఎంఎల్ఏను , ఎన్నో కంప్లైంట్స్ చేయడం కూడా జరిగింది. ఈట్‌స్ట్రీట్ అన్నది ఎవరికి ఇచ్చారు, ఎంత లీజ్ ఎమౌంట్, హుస్సేన్‌సాగర్ గట్టున ఏవిధంగా పర్మిషన్ ఇచ్చారు. ఈ బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు ఎప్పుడు వచ్చింది? ఎవరి ఆధీనంలో ఉండేది బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు, మళ్లీ బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు ఇండిపెండెంటు అయి వాళ్లు పర్మిషన్ ఇచ్చారు. ప్లాన్ శాంక్షన్ చేశారు. ఎవరైనా డిజైన్స్ చేశారా? ఆ పర్మిషన్ ఏ విధంగా ఇచ్చారు. అది ఒకటి కావాలి, ఎంత ఎమౌంట్ రిలీజ్ చేశారు, ఎవరికి ఇచ్చారు. జలవిహార్ ఒక మ్యారేజి ఫంక్షన్‌హాల్ అయిపోయింది. ఒక నైట్ ఫంక్షన్ పెడితే రెండు లక్షల రూపాయలు చార్జీ చేస్తున్నారు. అక్కడ బార్ షాపు ఇవ్వలేదని అంటున్నారు. బార్‌షాప్ కన్నా ఎక్కువ త్రాగుడు జరుగుతావున్నది. కావున ఇటువంటి అన్యాయాలు జరుగుతావుంటే ఇవి ఎందుకు ఉంచాలి, ఇవి ఎందుకు తీసివేయకూడదు, ప్రజలకు ఇబ్బంది అయినప్పుడు దీని మీద సీరియస్‌గా తీసుకోవాలి. వారు జనాబు చెప్పిన తరువాత నేను మళ్లీ వేరే అడుగుతాను.

డా.జె.గీతారెడ్డి: అధ్యక్షా, వారు చాలా అంశాలు లేవనెత్తారు. జలవిహార్, ఈట్‌స్ట్రీట్ గురించి నేను ఇప్పుడే చెబుతాను. ఒక విషయం వారు అన్నారు అక్కడ కోడి మాసం అది ఇది వండి బాగా తిని పడేస్తున్నారని చెప్పి వాటర్‌ఫ్రంట్ రెస్టారెంట్ దగ్గర అలా జరుగుతుందని నాకు తెలియదు, తప్పకుండా పరిశీలిస్తాను. అక్కడ ఏమైనా లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ వస్తే తప్పకుండా పోలీసు వాళ్లకి ఇన్‌ఫర్మేషన్ ఇస్తాము అట్లా జరుగుతుంది జరగకుండా చూడాలని చెప్పి, 24 గంటలకు ఓపెన్ పెడుతున్నారని మాకు తెలియదు. I do not think it is open for 24 hours. జలవిహార్ ముందర రాక్‌గార్డెన్ అని కూడా వున్నది. అప్పుడు ఉన్న ప్రభుత్వం 16.2.2000 అడ్వర్‌టైజ్‌మెంటు చేశారు. బిడ్సు వచ్చిన తరువాత ఫైనల్‌బిడ్ ఇచ్చిన వాళ్లు అంటే the final bid has been given to Hyderabad Entertainment and Amusement Developers Private Limited. వాళ్లకి వెళ్లడం జరిగింది. ఇది చివరికి త్రిసిల్ కన్సల్‌టెన్సీ ద్వారా చేస్తే వాళ్లకి final handing over of the site happened in three spells. డిటేల్సు అన్ని ఉన్నాయి, వాళ్లకి కావలసినవి పంపిస్తాను. టోటల్ ప్రాజెక్టు కాస్టు27 కోట్లు, లీజ్ పిరియడ్ 33 సంవత్సరాలు, ప్రాజెక్టు పిరియడ్ 24 నెలలు, ప్రతి సంవత్సరానికి లీజ్ రెంట్ 34 లక్షల రూపాయలు ఇవ్వవలసివుంటుంది. 10% escalation every five years అని వున్నది. ఆ తరువాత additional development premium Rs.10,000/- per month or 5% of gross receipts whichever is higher. ఇది చేస్తూ జలవిహార్‌లోని కాంపొనెంట్సు వాళ్లు ఇచ్చిన ప్రాజెక్టు రిపోర్టులో అక్కడ

ఒక రాక్‌జంగిల్స్ అని, లేజీరివర్, ఆక్వాటన్నల్, బోటింగ్, హెల్త్, యోగా, కాపిటేరియా, ఇండోర్‌గేమ్స్ అని ఇచ్చారు. ఇవి అన్ని ఇచ్చిన తరువాత నౌ వర్క్ కొద్దిగా స్లోగా నడుస్తున్నది. We have been telling that the Banquet Hall and Open Auditorium వుంది. పూర్తిగా ఇంకా ప్రాజెక్టు కాలేదు. These are the details about Jala Vihar. ఈట్‌స్ట్రీట్ గురించి ఎప్పుడైతే అడ్వర్‌టైజ్ కాల్‌ఫర్ చేశారో అప్పుడు దాదాపు 8 కంపెనీలు వేయడం జరిగింది. అప్పుడు కూడా క్రిసల్ అడ్వైజరీ వారే సర్వీస్ ఉన్నారు. After following the procedure, it was given to M/s. Palace Heights Hotel (Viceroy Hotel) వాళ్లకి అది ఇవ్వడం జరిగింది. అది కూడా బిఒటి ప్రాజెక్టు, 21.5.2002 Empowered Committee ఓ.కె. చేసిన తరువాత దానికి కూడా ఎవార్డు చేస్తూ జి.ఒ.ఎం .ఎస్.నెం . 100లో తేదీ 27.5.2005 చేశారు. ఇది 4 కోట్ల 50 లక్షల రూపాయలు ప్రాజెక్టు. ఫుడ్ కోర్టు వన్‌లో అన్ని విధాల వంటకాలు చైనీస్, మెక్సికన్, ఇటాలియన్, కాంటినెంటల్ ఇతరత్రా వంటకాలతో వున్నది. ఫుడ్ కోర్టు 2లో రిస్టారెంటు బ్లాక్ ఉన్నది. వాళ్ల ప్రాజెక్టు కమిన్స్‌మెంటు 21.5.2004 జరిగిపోయింది. వాళ్లు మాకు 39 లక్షల రూపాయలు సంవత్సరానికి రెంట్ మూడు సంవత్సరాలు మాకు లీజ్ రెంట్ వస్తుంది. దానితో Annual additional Development premium 24 లక్షల రూపాయలు వాళ్లు ఒప్పుకున్నారు. కాస్త డిలే ప్రాజెక్టు లిక్విడేటెడ్ డ్యామేజస్ ఉంటాయి. అది 2.5 లక్షలరూపాయలు ఇచ్చాము. Bar licence was given by the Excise Commissioner. వారు చెప్పినటువంటి అంశాలపై ఆన్సర్ సుదీర్ఘంగా ఇచ్చాను, ఇంకా వారు ఏమైనా అడగదల్చుకుంటే తప్పకుండా సమాధానం చెబుతాను.

శ్రీ పి.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ఈ ఎలాట్‌మెంటు చేయడంలోనే అవకతవకలు ఉన్నాయి. అప్పుడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే బిడ్సు పిలవడం జరిగింది. వైస్‌రాయ్ హోటల్ ఎవరు అంటే అప్పుడు న్న ప్రభాకరరెడ్డి, రాజ్యసభ మెంబరు, ఆయనకు ఇవ్వాలని బిడ్సులో గోల్‌మాల్ వుంది. జలవిహార్ అదే విధంగా వున్నది. వాళ్లకి కావలసిన వాళ్లకి ఇవ్వడం జరిగింది. ఈ కుంభకోణం బయటకు రావాలంటే హౌస్ కమిటి వేయాలి, హౌస్ కమిటిలో ఇవి అన్ని తేలతాయి, హైద్రాబాదులో జూబ్లిహిల్సు ప్రాంతంలోగజం లక్షా 40 వేల రూపాయలకు ఆక్షన్ అయినది. హుస్సేన్‌సాగర్ దగ్గర లేక్‌ల్యాండ్ సుమారు 8 ఎకరాలు, సంవత్సరానికి 30, 35 లక్షల రూపాయలు లీజ్‌కు ఇచ్చినాము అంటే ఏమన్నా అర్థం వుందా? ఆ ప్రభుత్వం అంటే వాళ్లకి కావలసిన వాళ్లకి ఇచ్చింది. ఇప్పుడైతే న్యాయం చేయాలి . సుప్రీం కోర్టు లో పబ్లిక్ ఇంటరెస్టు లిటిగేషన్ ఒకరు వేయడం జరిగింది. సుప్రీం కోర్టు ఎక్స్‌పర్టు హైపవర్ కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. సుప్రీంకోర్టు ఒక కమిటి వేస్తే ఆ కమిటి రిపోర్టు సబ్‌మిట్ చేయడం కూడా జరిగింది.

ఉ.9.40

ఇది అక్టోబర్, 2005లో సబ్‌మిట్ చేయటం జరిగింది. వారు దీనిని చూసిన తరువాత, పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ వేసిన తరువాత, ప్రజల కంప్లైంట్ విన్న తరువాత క్లియర్‌కట్‌గా చెప్పటం జరిగింది. The are of the East and South of the Necklace Road encroached by the Food Court including Eat Street, Jala Vihar, People's Plaza, Food Court should be recovered and restored to the water body or water tolerant trees should be planted. It therefore follows that Eat Street, Jala Vihar, People's Plaza, HUDA Food Court should be re-located beyond the lake areas. ఇది సుప్రీంకోర్ట్ కూడా చెప్పటం జరిగింది. అప్పుడు ఉన్న ప్రభుత్వం వినికపోతే ప్రజలు పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ వేయటం జరిగింది.

మిస్టర్ స్పీకర్: ఆ డాక్యుమెంట్‌ను forward చేయండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: దానిమీద ఏమిచేస్తారు సర్? Forward చేస్తే ఏమిచేస్తారు సర్. వినండి సర్. ఇటాలియన్ ఫుడ్, అన్నీ వండుతున్నారని చెబుతున్నాము. మంత్రిగారు కాదంటున్నారు. మాకన్నీ తెలిసే చెబుతున్నాము సర్. బుద్ధపూర్ణిమ అనేది కేవలం ఐమాక్స్ థియేటర్‌కు పర్మిషన్ ఇచ్చేందుకు, ఇక్కడ ఈట్ స్ట్రీట్‌కు పర్మిషన్ ఇచ్చేందుకు, జలవిహార్‌కు పర్మిషన్ ఇచ్చేందుకు

మాత్రమే ఆరోజుల్లో ఏర్పాటుచేయటం జరిగింది. దీంట్లో అవకతవకలు ఉన్నాయి. కనుక దీనిపైన హౌస్ కమిటి వేయాలని కోరుతున్నాను. వేస్తే వారి ఇష్టం, వేయకపోయినా వారి ఇష్టమే సర్.

(ఈ సందర్భంగా కొందరు తెలుగుదేశంపార్టీ శాసనసభ్యులు "కేన్సిల్ చేయాలి" అని అన్నారు.)

శ్రీ పి. జనార్ధనరెడ్డి: కేన్సిల్ చేయాలి, ఇమ్మీడియెట్‌గా కేన్సిల్ చేయాలి సర్.

MR. SPEAKER : Do you want to add anything more Minister Garu?

డా. జె. గీతారెడ్డి: సర్, ఇప్పుడు వారు చెప్పినటువంటి రిపోర్ట్‌పైన Forum for Better Hyderabad has gone to court. హైకోర్టు తీర్పు వెలువరిస్తూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్‌ను మానిటర్ చేయమని చెప్పటం జరిగింది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కొన్ని కండిషన్స్‌పెట్టి, ఆ కండిషన్స్ ఉల్లంఘిస్తే కేన్సిల్ చేస్తామని ఖచ్చితంగా చెప్పటం జరిగింది. దానిక్రిందనే పర్మిషన్స్ గ్రాంట్ అయ్యాయి. కాని Forum for Better Hyderabad వారు ఊరుకోకుండా సుప్రీంకోర్ట్‌కు వెళ్లారు. The Supreme Court has put up a Special Committee. అందులో ఫారెస్ట్ ఆఫీసర్ రాజమణిగారు, ముగ్గురు ఉన్నారు. వారు ఇవన్నీ చెక్‌చేసుకున్నారు. గౌరవ శాసనసభ్యులు పి. జనార్ధనరెడ్డిగారు చెప్పింది కరెక్టే. I do have a copy of the para wise remarks by this Particular Committee. వారు చెప్పింది కరెక్టే. That you should take back and re-locate this Jala Vihar and Eat Street and also I-MAX అని వారు కూడా చెప్పటం జరిగింది. ఈ పేరావైజ్ రిమార్క్స్ మా అఫిషియల్స్‌నుండి కాల్‌ఫర్ చేశారు. టూరిజం కార్పొరేషన్‌నుండి, ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్‌నుండి The Committee has asked us to give para-wise remarks on their observations. అది ప్రాసెస్‌లో ఉంది. ఆ తరువాత సుప్రీంకోర్ట్‌నుండి ఏ ఆదేశాలువస్తే ఆ ఆదేశాలు పాటించవలసిన అవసరం ఉన్నది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: అక్టోబర్, 2005లో వారు రిపోర్ట్ సబ్‌మిట్‌చేస్తూ ఆఫీస్‌వారికి పంపటం జరిగింది. ఆఫీస్‌వారికి పంపిన తరువాత ఇంకా స్టడీ చేస్తున్నారా? ఆఫీసర్స్ ఇంకా స్టడీచేస్తున్నారా? ఇన్ని రోజులా? దానిపైన ఎందుకు చర్య తీసుకోవటంలేదు? సుప్రీంకోర్ట్ ఎక్స్‌పర్ట్ కమిటి తప్పుపట్టింది. వారు చేసినదాంట్లో అవకతవకలు ఉన్నాయని మేము చెబుతున్నాము. దానిపైన హౌస్ కమిటి వేయమని చెబుతున్నాము. సుప్రీంకోర్ట్ చెప్పాక కూడా మరలా ఆఫీసర్స్ స్టడీ చేస్తున్నారా? ఇంకా ఆఫీసర్స్ పేరావైజ్ రిమార్క్స్ తీయలేదంటే ఎట్లా? ఇది సీరియస్ ఇష్యూ కాదా?

MR. SPEAKER : రిపోర్ట్‌రాగానే necessary action would be followed as per the directions. Let us leave it there.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: తప్పుడు పద్ధతుల్లో ఇవ్వటం జరిగింది. దానిపైన హౌస్ కమిటి వేయవలసిన అవసరం ఉన్నది.

DR. (MRS.) J. GEETHA REDDY: If he so feels, there is already a Committee for I-MAX Theatre.

MR. SPEAKER : The court is seized of the matter.

DR. (MRS.) J. GEETHA REDDY: The Hon'ble Supreme Court is also going through it. The Committee is going through it. We have no objection to attach this to House Committee on I-MAX Theatre. ఆ కమిటీకే అప్పచెప్పి దీనిని కూడా మనం హౌస్ కమిటీలాగానే చేసుకోవచ్చు.

MR. SPEAKER: Now Question No.5336, Minister for Panchayat Raj.

## ట్రాన్స్‌కోకు పంచాయితీల విద్యుత్ చార్జీల బకాయిల చెలింపు

ప్రశ్న నెం.155 (5336)

సర్వశ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల), పి. కేశవ్ (ఉరవకొండ), సిహెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం), కె. సుబ్బారాయుడు(నర్సాపురం), జి. శ్రీనివాసరావు (చోడవరం) – గౌరవనీయులైన పంచాయితీరాజ్‌శాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) గ్రామపంచాయితీలకు సంబంధించిన విద్యుత్ ఛార్జీల బకాయిలను పంచాయితీరాజ్‌శాఖ నేరుగా చెల్లించినప్పటికీ, విద్యుత్ ఛార్జీల బకాయీలను చెల్లించవలసినదిగా పంచాయితీలపై ట్రాన్స్‌కో అధికారులు వత్తిడి తెస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, బిల్లులు చెల్లించవద్దని సర్పంచ్‌లకు పంచాయితీరాజ్ ఛాంబర్ పిలుపు ఇచ్చిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఇ) అయితే, సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**పంచాయితీరాజ్‌శాఖా మంత్రి (శ్రీ జె.సి. దివాకరరెడ్డి):**

అ) లేదండీ.

ఆ) అట్టి సంఘటనలు ఏవీ ప్రభుత్వం దృష్టికి రాలేదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. కేశవ్: సర్, గవర్నమెంట్ వైఖరి చాలా స్పష్టంగా ఈ సమాధానంతో అర్థమౌతోంది. లేదండీ, అట్టి సంఘటనలు ప్రభుత్వం దృష్టికి రాలేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండీ అని అన్నారు. చిన్న గ్రామపంచాయితీలకు వారికి ఇవ్వవలసిన నిధులు ప్రభుత్వం నేరుగా ట్రాన్స్‌కోకు చెల్లిస్తుంటే, ట్రాన్స్‌కో మరలా చిన్న పంచాయితీలకు బిల్లులు పంపుతూ వారివద్దనుండి బకాయిలు వసూలుచేస్తున్న విషయం వాస్తవమా అని అంటే లేదండీ అని అన్నారు. అయితే, బిల్లులు చెల్లించవద్దని సర్పంచ్‌లకు పంచాయితీరాజ్ ఛాంబర్ పిలుపు ఇచ్చిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అంటే లేదని అన్నారు. పత్రికల్లో పతాక శీర్షికల్లో వచ్చింది. పంచాయితీల నిధులు మళ్లిస్తే ఎలా అని కూడా పత్రికల్లో వచ్చింది. "పంచాయితీలకు టోపీ కరెంట్ బిల్లుల మీద" అని కూడా వచ్చింది. వీటన్నింటికి మించి పంచాయితీరాజ్‌సంఘంవారు గౌరవనీయ ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి రిప్రజెంటేషన్‌ద్వారా కూడా తెలియచేశారు. రిప్రజెంటేషన్‌లకే దిక్కులేకుండా ప్రభుత్వం దృష్టికి రాలేదనే పరిస్థితుల్లో ప్రభుత్వం ఉంటే ఏ రకంగా ప్రభుత్వం నడుస్తుందనేది అర్థమౌతుంది. అంటే పత్రికల్లో వచ్చేది చూడరు. అయ్యా మంత్రిగారూ, మా బాధలను, గోడును వినండని రిప్రజెంటేషన్స్ ఇచ్చుకున్నప్పటికీ రాలేదంటే అది ఎట్లా పరిష్కారం అవుతుంది సర్? కనీసం ఇప్పటికైనా ప్రభుత్వ కళ్లుతెరవాలి. ప్రభుత్వం గుడ్డి ప్రభుత్వం అనేది స్పష్టం అవుతోంది.

(కాంగ్రెస్ సభ్యులనుండి "క్వశ్చన్ అడగండి" అనే మాటలు విన్పించాయి)

చెవులు పెట్టి వింటున్నారా, లేదా అనేది చూస్తున్నాము. ఇంకేరూపంలో మీకు చెప్పాలి? పేపర్లు చదవరు, టి.వి.లు చూడరు, రిప్రజెంటేషన్స్ ఇస్తే వినరు, అసెంబ్లీలో చెబితే వినరు. ఇంకేరకంగా మీకు చెప్పాలి?

మిస్టర్ స్పీకర్: మీరు క్వశ్చన్ అడగండి.

శ్రీ పి. కేశవ్: సర్, క్వశ్చన్‌లోకే వెళుతున్నాను. ఆరోజు చాలా చిన్న పంచాయితీలు బిల్లుల కట్టలేక ఇబ్బందులుపడుతున్నారని 1983లో రాష్ట్రప్రభుత్వమే విద్యుత్ బిల్లులు చెల్లించాలనే నిర్ణయం తీసుకోవటం జరిగింది. దాని ప్రకారమే చేస్తూ వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికమండలినుండి వచ్చే డబ్బులు వారికి ఖర్చుపెట్టటంలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కనీస అవసరాల కోసం ఇస్తున్నటువంటి రక్షిత మంచినీటి అవసరాల కోసంగాని లేక శానిటేషన్‌కోసం ఇస్తున్నటువంటి బిల్లులు రూ.200 కోట్లు క్వార్టర్‌కు ఇచ్చే నిధులను రెండు విడతలుగా మళ్లించి దాంట్లో రూ.100 కోట్లు ట్రాన్స్‌కోకు చెల్లించారు. ఏదైనా సర్పంచ్‌లకు ఇవ్వాలి. సర్పంచ్‌లు అవసరాన్నిబట్టి వినియోగించుకుంటారు. అటువంటిది మళ్లించారు. మళ్లించారనేది యాక్సెప్ట్ చేసినప్పటికీ మరల ట్రాన్స్‌కోవారు ఆ పంచాయితీవారికి బిల్లులు పంపించారు. ఆవిధంగా రెండువైపులనుండి వారిపై ఒత్తిడి తీసుకువస్తుంటే మంత్రిగారు ఇటువంటి సంఘటన మా దృష్టికి రాలేదని అంటున్నారు.

ఈరోజు ఒక ఎగ్జాంపుల్ చెబుతున్నాను. మధిర మేజర్ గ్రామపంచాయితీకి రూ.9.75 లక్షల బిల్లు వచ్చింది. గవర్నమెంట్ ఇచ్చిన జి.ఓ. 1896, తేది.9-11-05 ప్రకారం వారి బకాయిలన్నీ ఎడ్జస్ట్‌చేస్తే కేవలం రూ.2 లక్షలు మాత్రమే మిగులుతుంది. కాని మరలా ఎ.పి. ట్రాన్స్‌కో ఎన్నో బిల్లులు పంపించింది. దాదాపు 28 బిల్లులు పంపించింది. బిల్లు కాపీలను కూడా నేను తమరిద్వారా మంత్రిగారికి పంపిస్తున్నాను. ఈరకంగా ఒకవైపు రాష్ట్రప్రభుత్వం వారికి ఇవ్వవలసిన నిధులు ఇవ్వకుండా సర్పంచ్‌లకు మేము అధికారాలు ఇస్తున్నాము, పవర్స్ ఇస్తున్నాము, డబ్బులు ఇస్తున్నామని చెబుతు దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఎ.పి. ట్రాన్స్‌కోకు మీరు డబ్బులు కడుతున్నారు. రెండవ వైపు వారు కష్టపడి వసూలుచేసుకుంటున్న డబ్బును కూడా రుద్దుతున్నారు. అన్నింటికీ మించి ప్రధానంగా ఇంకొకటి ఉన్నది. ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లు పంచాయితీ బిల్లులు మేము చెల్లిస్తామనే హామీ ఈనాడు ప్రభుత్వం మరచిపోయిన పరిస్థితి ఉన్నది. దానిని కూడా గుర్తుచేస్తున్నాను. దీనిపై ఏమి చర్య తీసుకుంటారో మంత్రిగారు స్పష్టంగా చెప్పమని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, మహానుభావులు పెట్టిన ఒరవడిలోనే మేము బిల్లులు చెల్లిస్తున్నాము తప్ప సొంతంగా చేయటంలేదు.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట): క్వశ్చన్‌పైన చెప్పమనండి సర్.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: వినాలి, విను. అంత తొందర ఎందుకు? ఆయన మాట్లాడుతుంటే మేమంతా చాలా ప్రశాంతంగా విన్నాము కదా? అధ్యక్షా, డ్రింకింగ్ వాటర్‌కు ఇచ్చే డబ్బు కూడా ట్రాన్స్‌కోకు వారు చెల్లించారు, గవర్నమెంట్ చెల్లించలేదు. ఆ ఘనత ఎవరిది? 2000-01లో వారు ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీమ్‌లకు చెల్లించారు. వారు మాట్లాడితే ఎట్లా? ఈ ప్రభుత్వం పంచాయితీలకు ప్రత్యేకంగా నిధులు ఇస్తోంది. వారు గత 10 సంవత్సరాలుగా ఇవ్వని నిధులు మేము ఇచ్చాము. మీరెప్పుడు ఇచ్చారు? చెప్పండి. మరలా మాట్లాడతారు. ఇది వారు పెట్టినటువంటిదే, నేను పెట్టింది కాదు. అధ్యక్షా, వారు మధిర వ్యవహారం చెబుతున్నారు. మధిర పంచాయితీగురించి వారు మాకు ఈ రకమైన అన్యాయం జరిగింది, ...........

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు: రిప్లై చెప్పమనండి సర్.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: వినవయ్యా, వినవయ్యా, తొందరపడితే ఎట్లా? మాకు ఈ అన్యాయం జరిగింది, మరల మమ్మల్ని అడుగుతున్నారు అనే మాట ఇంతవరకు ఏ పంచాయితీనుండి కూడా ఈ ప్రభుత్వం దృష్టికి రాలేదు. ఏదైతే వారు స్పెసిఫిక్‌గా చెబుతున్నారో, లిస్ట్ పంపిస్తున్నామని చెబుతున్నారు. పంపించమనండి, ఖచ్చితంగా వారు ట్రాన్స్‌కోకు ఎటువంటి మొత్తం ఇవ్వవలసిన అవసరం లేదు. ఖచ్చితంగా వసూలుచేసి వారికి రావలసిన డబ్బు ఇప్పించే బాధ్యత మేము తీసుకుంటాము. అట్లాకాకుండా ఊరికే ఉపన్యాసం చేస్తే ఎట్లా? ఆర్.డబ్ల్యు.ఎస్.కు ఎవరు ఇచ్చారు? మీరు ఇచ్చారు. మీరు మళ్లించారు తప్ప మేము మళ్లించలేదని చెబుతున్నాను.

మ.9.50

శ్రీ పి.కేశవ్ః సార్, మంత్రి గారేదో ఆవేశంలో మాట్లాడుతున్నారు కాని దానిలో ఆన్సర్ అయితే రాలేదు. నేను గవర్నమెంటు కొత్తగా మళ్లించిందని చెప్పలేదు. మంత్రి గారు సరిగా వినలేదనుకుంటాను. నేనే చెప్పాను 1983 లో తెలుగుదేశం గవర్నమెంటు వచ్చిన తరువాత మేమే చెల్లించామని చెబితే ఏదో ఆవేశంగా చించుకొని మాట్లాడుతున్నారు సార్..... అంత అవసరం లేదు సార్. నేను చెప్పిందేమిటంటే ఒకవైపు ప్రభుత్వం నుండి చెల్లిస్తూ రెండోవైపు ట్రాన్స్‌కో బిల్లులు వసూలు చేస్తూ వుంటే చూస్తూ వూరికే కూర్చుంది ప్రభుత్వమని చెప్పాను సార్. నియంత్రణ లేనిది మీకు. మాకు కాదు సార్. పంచాయతీల మీద ట్రాన్స్‌కో పెత్తనం చేసే అధికారం ఎవరిచ్చారు సార్? మీరెందుకు కట్టెయిల్ చేయలేకపోయారు? పంచాయతీలను ఎందుకు ప్రొటెక్ట్ చేయడం లేదని నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ఇక రెండవది..... రెప్రజెంటేషన్స్ ఇచ్చిన తరువాత కూడా ఇంకా రాలేదంటే దీనికి మేము సిగ్గు పడాలా సార్? సిగ్గుపడవలసింది, బాధ పడవలసింది ప్రభుత్వమే సార్. రాష్ట్రంలో 80 శాతం పంచాయతీలకు ట్రాన్స్‌కో వారు బిల్లులు పంపించారు. నేనుమధిర పంచాయతీకి సంబంధించిన బిల్లుల గురించి ఎగ్జాంపుల్‌గా చెప్పాను. ఒక కేస్ స్టడీ క్రింద ఎగ్జాంపుల్‌గా మధిర బిల్లుల గురించి ప్రస్తావిస్తే అది కూడా పంపించండి చూస్తామనేది కాకుండా దీని మీద మంత్రి గారు రెవ్యూ పెట్టుకొని చిన్న పంచాయతీలకు ప్రొటెక్షన్ కల్పిస్తారా లేదా చెప్పమనండి సార్?

మిస్టర్ స్పీకర్ః యు కెన్ ఫార్‌వర్డ్ దోస్ డాకుమెంట్స్.........

శ్రీ జె. సి.దివాకర్ రెడ్డిః అధ్యక్షా, గత ప్రభుత్వం పెట్టిన ప్రకారమే మేమూ చేస్తున్నాము. గతంలో ట్రాన్స్‌కోపరిస్థితి సరిగా లేదు కాబట్టి నిధులు దుర్వినియోగం అవుతాయన్న ఉద్దేశంతో ఇది పెట్టడం జరిగింది. మాకు అభ్యంతరం లేదు. ఈ గవర్నమెంటు అధికారంలోకి వచ్చాక ఏ పంచాయతి ప్రెసిడెంటు కూడా మాకు అన్యాయం జరిగింది.... ఈ బిల్లులు పే చేయలేమనే మాట చెప్పలేదు ఇంతవరకు. ఎక్కడైనా అటువంటి అన్యాయం జరిగివుంటే దానిని సరిదిద్దవలసిన బాధ్యత మా పైన వుంది. తప్పకుండా చేస్తాము. మీరు ఇవ్వండి......... ఎస్, వుయ్ విల్ డెఫినిట్‌లీ సాల్వ్ ది ప్రాబ్లం......

## ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. భూములను లీజుకిచ్చుట

ప్రశ్న నంబర్ 156(4862)

సర్వశ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు), కె. పార్థసారధి (ఉయ్యూరు) – గౌరవనీయులైన సహకార, రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. అంతర్గత వనరులను పెంచుకొనటానికి రుణాలను తిరిగి చెల్లించేందుకు గాను, రాష్ట్రంలోని ఏ.పి.ఎస్.ఆర్.టి.సికి చెందిన కోట్లాది రూపాయల విలువగల భూములను కౌలుకిచ్చేందుకు తీర్మానించిన విషయం వాస్తవమేనా,

ఆ. అయితే, భూములను కౌలుకిచ్చేందుకు విధివిధానాలను నిర్ణయించడమయిందా?

**సహకార, రవాణ శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):**

అ. అవునండీ. ఖాళీ స్థలాలను, వాణిజ్యపరమైన వినియోగానికి అభివృద్ధిపరిచి, కార్పొరేషన్ ఆదాయం చేకూర్చుకొనే ఉద్దేశ్యంతో, బిఒటి పథకం క్రింద టెండర్లను ఆహ్వానించాలని, అంతేగాక, అధిక విలువ గల స్థలాలపై అధ్యయనం చేసేందుకు స్థానిక కన్సల్టెంట్స్/ఆర్కిటెక్ట్స్ నుండి కొటేషన్లు కోరాలని, ఆసక్తిని కనపరచడం కోసం ప్రకటనలను ప్రచురించాలని ఎ.పి.ఎస్.ఆర్.టి.సి 2001 మార్చిలో తీర్మానించింది. తన రుణాలను తిరిగి చెల్లించాలన్నది నిర్దిష్ట లక్ష్యం కాదు గాని మౌలికంగా నాన్ ట్రాఫిక్ రెవిన్యూను పెంచుకోవాలన్నది లక్ష్యం. ఎటువంటి భూమిని కౌలుకిచ్చేందుకు ఏ విధమైన నిర్ణయం తీసుకోలేదు. అయితే, ఖాళీ స్థలాలను వాణిజ్యపరంగా అభివృద్ధిపరిచేందుకు లైసెన్సులను మంజూరు చేయడానికి మాత్రమే నిర్ణయం తీసుకోవడమయింది.

ఆ. అవునండీ.

శ్రీ కె. పార్థసారధి: అధ్యక్షా, మంత్రి గారు లక్ష్యాల గురించి చెప్పారు కాని ఏ బేసిస్ మీద, ఏ విధి విధానాలతో లీజ్‌కు ఇస్తారో చెప్పలేదు. ముఖ్యంగా ఆర్ టి సి దాదాపు రు. 1350 కోట్ల నష్టాలతో కొట్టుమిట్లాడుతున్నట్లు తెలుస్తున్నది. ఆర్ టి సి కి రాష్ట్రంలోని అన్ని ముఖ్య నగరాలలో వున్న మెయిన్ సెంటర్లలో ఆస్తులున్నాయి. ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో ఎన్ని డిపోలను లీజ్‌కిచ్చారు? ఆ లీజ్ ద్వారా మన రాష్ట్రానికి ఎంత రెవిన్యూ వస్తున్నది? విజయవాడలో ఏమైనా నర్సరీకి లీజుకిచ్చిన విషయం వాస్తవమేనా? ఇక రెండవది..... ఇక ఈ బి ఒ టి లీజ్ క్రింద ఇచ్చే వాటిపై ఎక్కువగా పబ్లిసిటీ చేయకపోవటం మూలాన కొంతమంది వ్యక్తులే ఈ ప్రాపర్టీస్‌ను లీజ్ క్రింద హస్తగతం చేసుకునేపరిస్థితి వుంది. కాబట్టి ఆర్ టి సి లీజ్‌కివ్వాలని నిర్ణయిస్తే దానికి వైడ్ పబ్లిసిటీ ఇచ్చి అందరికీ అవకాశం ఇవ్వవలసిన అవసరముంది. ఇక లాస్ట్ ప్రశ్న సార్...... ఆర్ టి సికి వున్న ఖాళీ స్థలాలలో కూడా టి టి డి టూరిజమ్ కార్పోరేషన్ లాగా ఏదైనా సొంతంగా వ్యాపారం చేసుకునేందుకు..... అంటే... ఖాళీ స్థలాలలో కళ్యాణమండపాలను నిర్మించడంకానివ్వండి లేదా ఖాళీ స్థలాలను పెట్రోల్ బంకులకు లీజ్‌కివ్వడం లాంటివి చేస్తే తన నష్టాలను పూడ్చుకునే అవకాశముంటుంది కాబట్టి అటువంటి ఆలోచన ఏమైనా ప్రభుత్వం దగ్గర వుందా అని అడుగుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, ఇప్పటి వరకు ఆర్ టి సి బి ఒ టి మీద పిలిచిన వాటిలో రెండు ఆల్‌రెడీ అవార్డ్ చేసి అగ్రిమెంటు చేసినవి వున్నాయి. అవి మద్దెలపాలెం విశాఖపట్నం, ద్వారకా బస్ డిపో, విశాఖపట్నం-2. ఈ రెండూ కంప్లీట్ అయినవి, 2003-04లో అయినటువంటివి. ఇక తతిమావి లెటర్ ఆఫ్ ఇంటెంట్ ఇష్యూ చేసి అగ్రిమెంట్ ఇంకా కంక్లూడ్ కానివి అవి ఓల్డ్ బస్ డిపో, కర్నూలు. కొత్త బస్ స్టేషన్, మహబూబాబాదు, బస్‌స్టేషన్, శ్రీకాకుళం, న్యూ బస్ స్టేషన్, ఏలూరు, బస్ డిపో, ఏలూరు. ఇవన్నీ కూడా హెచ్‌పిసిఎల్ పెట్రోల్ బంకులకు ఇచ్చినవి వున్నాయి. వారు విజయవాడలో నర్సరీ కోసం ఏమైనా ఇచ్చారా అని అడిగారు. విజయవాడలో నర్సరీకి ఏమీ ఇవ్వలేదు. అయితే విజయవాడ ఓల్డ్ బస్ స్టేషన్‌లో ఒక అర్ధ ఎకరం స్థలాన్ని ఇంతకుముందు బి ఒ టి బేసిస్ మీద ఇవ్వడానికి టెండర్స్ పిలిచారు. ఈ టెండర్లలో దగ్గర దగ్గరగా 15 కంపెనీలు పార్టిసిపేట్ చేశాయి. అందులో రెస్పాండ్ అయినవి మాత్రం రెండు కంపెనీలే. కాబట్టి హయ్యెస్ట్ వచ్చిన కంపెనీకి అంతకుముందు అంటే టెన్ ఇయర్స్ బ్యాక్ డెంటల్ కాలేజీ కోసం 0.59 ఎకరాలు అలాట్ చేయడం జరిగింది. అందుకు గాను వారు ఆర్ టి సి కి గుణదలలో ఐదు ఎకరాలు ఇచ్చారు. ఇప్పుడు వారు గుణదలలోనే డెంటల్ కాలేజీ పెట్టుకుంటాము కాబట్టి మీ సైట్ మీరు తీసుకొని మా సైట్ మాకు ఇవ్వమని కలెక్టర్ దగ్గర నుండి లెటర్ రావడం వల్ల మొత్తం కలిపి ఒకేసారి టెండర్స్ పిలుద్దామనే ఆలోచన ఆర్ టి సి చేస్తా

వుంది. అందువల్ల ఇప్పటి వరకు విజయవాడ  బస్ స్టేషన్ స్థలం మాత్రం ఇంకా ఫైనలైజ్ కాలేదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వారు ఇంకొక ప్రశ్న అడిగారు. ఆర్ టి సికి ఏదైనా సొంతంగా వ్యాపారం చేసే ఆలోచన వుందా అన్నారు. అటువంటి ఆలోచన ప్రస్తుతానికి ఆర్ టి సి కి లేదని తెలియజేస్తున్నాను.

## బిందు, తుంపర సేద్య పరికరాలు

ప్రశ్న నెం. 157(5240)

సర్వశ్రీ పి. కేశవ్, ఎన్. అమరనాథ రెడ్డి (పుంగనూరు), సిహెచ్. అయ్యన్నపాత్రుడు, వి.నరేందర్ రెడ్డి (మహబూబాబాద్), కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం), ఇ. దయాకర్ రావు –  గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. తుంపర, బిందు సేద్యం పథకాల క్రింద ఒక హెక్టారుకు తుంపర సేద్యం పరికరాల కోసం రు. 625/- లను బిందు సేద్యం పరికరాల కోసం రు. 1250/- లను చెల్లిస్తున్న విషయం వాస్తవమేనా,

ఆ. అయితే, వ్యవసాయ శాస్త్ర సేవలను అందించడానికి వీలుగా సూక్ష్మసాగు నీటి పరికరాలను సమకూర్చిన కంపెనీలకు ప్రాజెక్టు వ్యయంలో రెండు శాతాన్ని చెల్లిస్తున్న విషయం వాస్తవమేనా,

ఇ. అయితే, వ్యవసాయ శాస్త్ర సేవల నిమిత్తం బిందు, తుంపర సేద్యం పరికరాలను సమకూరుస్తున్న కంపెనీలకు చెల్లించిన నిధుల మొత్తం వివరాలేమిటి?

**వ్యవసాయం శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి)**

అ. లేదండీ. ప్రస్తుతం వ్యవసాయం శాస్త్ర సేవల కోసం సూక్ష్మ సాగునీటి కంపెనీలకు ఎట్టి ఛార్జీలను చెల్లించడం లేదు.అయితే, తుంపర సేద్యం పరికరాల కోసం ఒక హెక్టారుకు రు. 625/- ల చొప్పున బిందు సేద్యం పరికరాల కోసం ఒక హెక్టారుకు రు. 1250/- ల చొప్పున 31-3-2005 తేదీవరకు ఛార్జీలను చెల్లించి 1.4.2005 తేదీనుండి నిలిపి వేయడమైంది.

ఆ,ఇ. లేదండీ. ప్రస్తుతం, వ్యవసాయం శాస్త్ర సేవల నిమిత్తం కంపెనీలకు ఎట్టి ఛార్జీలను చెల్లించడం లేదు.  31.3.2005 తేదీవరకు ఈ సేవల కోసం చెల్లించిన మొత్తం రు. 2.14 కోట్లు. ఇది ప్రాజెక్టు వ్యయంలో 0.2 శాతం.

శ్రీ కె.అచ్చన్నాయుడుః  అధ్యక్షా, ఈ బిందు, తుంపర సేద్యాన్ని ఆ రోజు తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంగా ఈ రాష్ట్రంలో ప్రారంభిస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని ఒక ఫార్స్ క్రింద మార్చారు. నేను మీ ద్వారా మంత్రి గారికి ఒకటి స్పష్టంగా అడగదలచుకున్నాను.

మ.10.00

ప్రతిదానికీ అబద్ధాలు చెప్పినట్లుగా దయవుంచి దీనికి ఆవిధంగా చెప్పకూడదని మంత్రి రఘువీరారెడ్డిగారిని కోరుతున్నాను.  ఎందుకంటే, రఘువీరారెడ్డిగారికి ఈ సభలో బాగా అనుభవం వుంది.  గతంలో ప్రతిపక్షంలో వున్నపుడు కూడా ఈ పథకం మీద గంటలు గంటలు  ఉపన్యాసం ఇచ్చిన అనుభవం కూడా ఆయనకుంది.  ఇప్పుడు వ్యవసాయ శాఖా మంత్రిగా వున్నారు కాబట్టి స్పష్టంగా నేను అడిగే విషయాలకు  సమాధానం చెప్పాలని అడుగుతున్నాను.  ఒకటి – తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండి ఈ పథకాన్ని ప్రారంభించినపుడు చాలా తక్కువ కంపెనీలు  ఇందులో ఇన్వాల్వ్ అయి వుండేవి.  ఈరోజు ఈ పథకంలో ఎన్ని కంపెనీలు పని చేస్తున్నాయో తెలియజేయాలని కోరుతున్నాను.  రెండోది –  ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకం రూపకల్పన చేసినపుడు అడ్వాన్సులు, కాస్ట్ ఎస్కలేషన్స్ అన్నవి పెట్టడం వల్ల  కంపెనీలు ఎక్కువ లాభాలు చేసు

కోవడానికి అవకాశం కల్పించారు.   తక్కువ కంపెనీలున్నపుడు ధరలు పెరుగుతాయంటే కొంతవరకు నమ్మశక్యంగా వుంటుంది . కాని విచిత్రమేమంటే ఈరోజు ఈ పథకం క్రింద ఎక్కువ కంపెనీలు పనిచేస్తున్నా ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. మొదలు నాలుగైదు కంపెనీలుంటే, ఈరోజు పది, పదిహేను కంపెనీలు ఈ పథకంలో పని చేస్తున్నపుడు ధరలు తగ్గాలి . మార్కెటులో పోటీతత్వమున్నపుడు సహజంగానే ధరలు తగ్గుతాయి.  కాని ఇక్కడ కంపెనీలు పెరిగినా ధరలు తగ్గకుండా పెరిగాయి. ఈరోజు రాష్ట్రంలో బిందు, తుంపర సేద్యం పథకాల క్రింద పని చేస్తున్న కంపెనీలు సిండికేట్ అయి ధరలను విపరీతంగా పెంచేస్తున్నాయి.  ఈ మధ్య కాలంలో ప్లాస్టిక్ రేటు పెరిగిందని కంపెనీలు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి 20 శాతం ధరలను పెంచుకున్నాయి.  మళ్లీ ఈ మధ్య కాలంలో ఐరన్ ధర కూడా పెరిగిందని, మళ్లీ మేము ధరలు పెంచుకుంటామని చెప్పి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తున్నారు, కొద్ది రోజుల్లో ధరలు పెరిగే అవకాశం వుంది.

మీరు ప్రతిపక్షంలో వున్నపుడు మీరు చెప్పినటువంటి మాటలను ఉటంకిస్తున్నాను.  మీరు మొన్న అధికారంలోకి రావడానికి రైతులకు చాలా హామీలు ఇచ్చారు.  అందులో ఇది కూడా ప్రధానమైన హామీ  నేను విమర్శలు చేయడం లేదు.  ఒకసారి ఆలోచన చేయాలి.  మేము అధికారంలో ఉన్నపుడు 50 శాతం సబ్సిడీ ఇస్తుంటే – ఎట్టి పరిస్థితుల్లో దాన్ని 90 శాతం ఇవ్వాలి, అది కూడా నేరుగా రైతుకే ఇవ్వాలి, కంపెనీలకు ఇవ్వడం వల్ల మధ్య దళారీల వల్ల రైతులు నష్టపోతున్నారు కాబట్టి ఎంత సబ్సిడీ ఈ పథకం క్రింద ఇస్తున్నారో అదే సబ్సిడీని నేరుగా రైతుకు ఇవ్వాలని ఈరోజు వ్యవసాయ మంత్రిగా వున్న మీరు ఆనాడు కోరారు. అదేవిధంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసే దాని కంటె ప్రభుత్వం ఎంత డబ్బు అయితే ఇస్తోందో అందులో 30 శాతం డబ్బు పెడితే రైతులకే  నేరుగా కంపెనీలు సర్వీస్ చేస్తున్నపుడు, అనవసరంగా కంపెనీలకు ఎందుకు లాభాలు కలిగేలా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు?  ఏదైతే ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందో, ఆ సబ్సిడీని పథకం అమలు చేసిన రైతుకు నేరుగా ఇవ్వమని కోరుతున్నాం, ముందే ఇవ్వమని చెప్పడం లేదు, పథకం అమలు చేసిన తర్వాత ఇవ్వండి.

మంత్రిగారు మొదటి ప్రశ్నకు సమాధానం చెబుతూ, లేదండీ, ప్రస్తుతం వ్యవసాయ శాస్త్ర సేవల కోసం సూక్ష్మ సాగు నీటి కంపెనీలకు ఎట్టి ఛార్జీలను చెల్లించడం లేదని చెప్పారు.  అయితే, తుంపర సేద్యం పరికరాల కోసం ఒక హెక్టారుకు రూ. 625/– ల చొప్పున, బిందు సేద్యం పరికరాల కోసం ఒక హెక్టారుకు రూ. 1250/– ల చొప్పున 31.3.2005 వరకు ఛార్జీలను చెల్లించి 1.4.2005 నుండి నిలిపివేయడమైందన్నారు.  అయితే 31.3.2005 వరకు ఎందుకు చెల్లించారు? 1.4.2005 నుంచి ఎందుకు నిలిపేశారు? స్పష్టంగా చెబితే మళ్లీ మేము అడుగుతాం .

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః  అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఆగ్రానమీ సర్వీసెస్ కోసం ఎపిఎంఐపి క్రింద పని చేస్తున్న కంపెనీలకు ఎంత ఇస్తున్నారని అడిగారు.  గత తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నపుడు రెండు శాతం ఆగ్రానమీ సర్వీసెస్‌కు ఇవ్వాలని, స్ప్రింక్లర్స్ కు రూ. 625 లు, డ్రిప్‌కు రూ. 1250 లు ఇవ్వాలన్నది వాళ్లు కంపెనీలతో చేసుకున్నటువంటి ఒప్పందం . మేము ఈ విషయాన్ని ఒక మానిటరింగ్ అండ్ ఎవాల్యుయేషన్ కమిటీకి అప్పజెప్పాం, కంపెనీలు ఆగ్రానమీ సర్వీసెస్ ఇస్తున్నాయా లేదా అనే విషయాన్ని స్టడీ చేయించాం , చూస్తే అది తృప్తికరంగా కనిపించలేదు.  అందువల్ల ప్రత్యేకంగా ఒక మిటీని కానిస్టిట్యూట్ చేసి ఇది అవసరమా? ఇదివరకు ఏదైతే అగ్రిమెంటుందో, అందులో ఎంతవరకు పేమెంటు చేయవచ్చు, భవిష్యత్తులో దీన్ని కంటిన్యూ చేయాలా, డిస్‌కంటిన్యూ చేసినట్లయితే దీనికి ప్రత్యామ్నాయ మార్గాలేమిటి? అని స్టడీ చేయడానికి ఒక కమిటీ వేశాం . ఆ కమిటీ కూడా చాలా స్పష్టంగా రిపోర్టు ఇచ్చింది.  ఈ ఆగ్రానమీ సర్వీసెస్ అంతంత మాత్రంగానే వున్నాయి, పూర్తిగా సంతృప్తిగా లేదు కాబట్టి చెల్లింపులు కూడా పూర్తిగా చేయకుండా కోత విధించి, ఆ కంపెనీలు ఎంతవరకు చేయగలిగాయో అంతవరకు మాత్రమే అంటే 31.3.2005 వరకు చెల్లించమన్నారు.  అందుకోసం కేవలం రూ. 2.14కోట్లు మాత్రమే పే చేయడం జరిగింది. వారు ఇచ్చిన రికమెండేషన్స్ ఇంకా ఏమంటే – దీన్ని ఇక కంటిన్యూ చేయవద్దు, కంపెనీలు సంతృప్తికరంగా పని చేయడం లేదని చెప్పడంతో డిస్‌కంటిన్యూ చేశాం .  దీనికి ప్రత్యామ్నాయంగా ఆగ్రానమీ సర్వీసెస్ ఉండాలి కాబట్టి ఈ రోజు ప్రభుత్వమే మండలా

నికి ఒకరు, జిల్లా స్థాయిలో ముగ్గురు నిపుణులను దానకోసం ప్రత్యేకంగా కాంట్రాక్ట్ బేసిస్ మీద ఎపాయింట్ చేసే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వానికి నేరుగా రూ. 10కోట్లు ఆదా అయింది. మేము ఈ విషయంలో కళ్లు మూసుకుని వుండింటే రూ. 10కోట్లు ఆ కంపెనీల కైంకర్యం అయ్యేవి. మేము సరైన నిర్ణయం తీసుకోవడం వల్ల దాదాపు రూ. 10 కోట్లు సేవ్ చేయగలిగామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. నాబార్డు మంజూరు చేసిన నిధులతో 1.24 లక్షల హెక్టార్లను మేము కవర్ చేయవలసివుండె, అటువంటిది దాదాపుగా 1.59 లక్షల హెక్టార్లను మేము ఇంతవరకు కవర్ చేశాం . అంటే దాదాపుగా 35 వేల హెక్టార్లు ఎక్కువగా కవర్ చేశాం . కేవలం రూ. 279 కోట్లతో అంత అధికంగా చేయగలిగాం ఈ సేవింగ్స్ చేయడం వల్ల అని మనవి చేస్తున్నాను. ఎన్ని కంపెనీలు ఈ పథకం క్రింద పని చేస్తున్నాయని గౌరవ సభ్యులు అడిగారు. గతంలో ఏడు కంపెనీలుండేవి, అవి కూడా కేవలం బహుళ జాతి సంస్థల వరకే పరిమితమై వుంటే, స్థానికంగా వుండే కంపెనీలకు ఇవ్వాలనే నిర్ణయం తీసుకుని మరో తొమ్మిది కంపెనీలు తీసుకుని మొత్తం 16 కంపెనీలకు ఈరోజు ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, సబ్సిడీ విషయం గురించి గౌరవ సభ్యులు అడిగారు . నిజమే, 90 శాతం సబ్సిడీ ఇస్తామని మేము ఎన్నికల్లో ఖచ్చితంగా చెప్పాం . 50 శాతం వున్న సబ్సిడీని 60 శాతం చేశాం, అనంతపురంలో 70 శాతం చేశాం, బయోడీజీల్‌కు 90 శాతం చేశాం . ఎస్‌సి, ఎస్‌టిలకు ఈ నాటికి కూడా 80 శాతం సబ్సిడీ ఇస్తున్నాం . జిల్లాల్లో వుండే ఫండ్స్‌ను మిళితం చేసి రాబోయే రోజుల్లో 90 శాతం సబ్సిడీ ఖచ్చితంగా ఇస్తాం . వెనక్కి పోయే సమస్యే లేదు, అంచెలంచెలుగా దీన్ని తీసుకెళ్లాలన్నదే ప్రభుత్వ ప్రయత్నమని మనవి చేస్తున్నాను.

ఈరోజు ఆల్టర్‌నేట్ ప్రపోజల్ ఏదైతే చేశామో, దాని వల్ల రూ. 10.94 కోట్లు ప్రభుత్వానికి ఆదా అవుతోంది. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, కంపెనీలు పెరిగాయి ధరలు తగ్గాలి కదా అని అడిగారు. దీన్ని ఒకసారి రెవ్యూ చేయాలి. గత ప్రభుత్వం చేసుకున్న అగ్రిమెంటును అడ్డంగా పెట్టుకుని ఆ హక్కుతో కంపెనీల వాళ్లు మాదగ్గరకు వచ్చారు. మేము ఒక కమిటీని కానిస్టిట్యూట్ చేశాం . మార్కెట్లో అబ్‌నార్మల్‌గా రేట్లు పెరిగాయి కాబట్టి కొన్ని ఐటెమ్స్‌కు సంబంధించి మాత్రమే పెంచడం జరిగింది, not all items. మేము అనుకున్న లక్ష్యాల కంటె ఎక్కువ లక్ష్యాలను సాధిస్తున్నాం ఉన్న డబ్బుతో . గతంలో 5.2 లక్షల హెక్టార్లు అనుకుంటే ఈరోజు ఏడు లక్షల హెక్టార్లు ఆ డబ్బుతో చేయడం సాధ్యమవుతోంది. గతంలో వాళ్లు చేసిన తప్పిదాలను మేము గమనించి సరైన చర్యలు తీసుకుని ఈ సూక్ష్మసేద్యం రైతాంగానికి ఉపయోగపడే విధంగా ముందుకు తీసుక పోతున్నాం .
ఉ.10.10

శ్రీ కె. అచ్చన్నాయుడుః అధ్యక్షా, మంత్రిగారు చాలా గట్టిగా చెప్పారు. రు.270 కోట్లతో చాలా హెక్టార్సు చేశామని అన్నారు. ఈ రాష్ట్రంలో చేశారా? లేక చంద్ర మండలంలో చేశారా? ఎక్కడ చేశారు? ఎవరిని అయినా అడగండి. ఏ ఏ జిల్లాల్లో ఎన్ని హెక్టార్సులో చేశారు? బహుళ జాతి కంపెనీలు వచ్చాయి. లోకల్ కంపెనీల ఇచ్చామని మంత్రిగారు చెబుతున్నారు. కంపెనీలు పెరిగినప్పుడు ధరలు తగ్గుతాయి. మీరు 20 శాతం ఇచ్చారు. మీరు ప్రభుత్వం నుండి ఒక యూనిట్ కాస్ట్‌కు రైతుకు చెల్లిస్తున్నారు. అందుకు రైతు కొనుక్కుంటే 40 శాతం దొరుకుతుంది. అది వాస్తవం కాదా? నేరుగా రైతుకు ఇవ్వడానికి అభ్యంతరమేమిటి? మీరు ఇచ్చిన యూనిట్ కాస్ట్‌లో 40 శాతం పెరుగుతున్నప్పుడు ఐఎస్ఐ బ్రాండ్‌కు మీరు ఇవ్వవలసిన సబ్సిడీ రైతుకు నేరుగా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, నాబార్డు ధృవీకరించిన రేట్సు కంటే 15 శాతం మేము తక్కువగా ఇచ్చాము. మన రేట్లు భారతదేశంలో మిగిలిన అన్ని రాష్ట్రాల రేట్ల కంటే ఈనాటికీ తక్కువగా ఉన్నాయి. ఏ ఏ జిల్లాల్లో ఎన్నెన్ని వేశారు? చంద్రమండలంలోనా, సూర్యమండలంలోనా అని అడిగారు. బహుశా తెలుగుదేశం పార్టీ సూర్య మండలం నుండి భూమి మీదకు దిగి రాలేదు. దిగి రాలేరు. దిగి రారు అని కూడా తెలుసు. అయినా ప్రజలు అలాగే దూరంగా ఉంచుతారు. మొన్న

ఎలక్షన్సులో అలాగే ఉంచారు. సభ్యులకు కావాలంటే ఎక్కడెక్కడ ఎంత అనేది మీ ద్వారా వివరాలు పంపుతున్నాను. మా యొక్క లక్ష్యం రాష్ట్రంలో నీటిని ఆదా చేసుకోవాలని వెజిటబుల్సుకు, ఫ్రూట్సుకు మొదలైన పంటలకు డ్రిప్ ఇరిగేషన్ విధిగా రైతు పెట్టాలి. భారత ప్రభుత్వం కూడా రు.87 కోట్లు నేషనల్ హార్టీ కల్చర్ మిషన్ క్రింద ఇచ్చింది. వచ్చే సంవత్సరం రు.113 కోట్లు ఇవ్వబోతుంది. కుప్పంలో ఏమి చేశారు? మొత్తం ప్రపంచం అంతా నవ్వుతుంది. మీరు చేసిన పాపాలు, తప్పిదాలను దోచుకునే పద్ధతి చాలా తప్పు. మేము చాలా నీతిగా నిజాయితీగా చేస్తున్నాము.

శ్రీ కె. అచ్చన్నాయుడుః నేను అడిగిన దానికి సమాధానం చెప్పకుండా వేరేది చెబుతున్నారు. రైతులు ఏమి నిర్ణయం చేస్తారో తరువాత నిర్ణయం చేద్దాము. ప్రభుత్వం నుండి ఇస్తున్న యూనిట్ కాస్ట్‌లో 30 శాతం రైతుకు ఐఎస్ఐ బ్రాండ్ ఉన్నవి మార్కెట్‌లో దొరుకుతున్నాయి. ఏ కంపెనీ ఇస్తుందో అదే సర్వీసు కూడా చేస్తుంది. రైతుకు మేలు చేయాలంటే ప్రభుత్వానికి సబ్సిడీ రైతుకు ఇచ్చేలా ఉండాలి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః సభ్యులు చెబుతున్న విషయాలు నేను కూడా ఏకీభవిస్తున్నాను. గతంలో నేను వాదించిన విషయం . ఈ శాఖకు మంత్రిగా అయిన తరువాత అదే విధంగా చేయాలని అన్నాను. మా అధికారులను, అన్ని పార్టీల వారిని పిలిపించి మాట్లాడితే బాగుంటుంది. గతంలో మిస్ యూజ్ అయింది. మిస్‌యూజ్ అవ్వకుండా రైతుకు నేరుగా ప్రతి ఒక్క పైసా చేరే విధంగా అన్ని పార్టీల వారిని పిలిపించి చర్య తీసుకుంటాము.

## రాజమండ్రి పేపరుమిల్లు వల్ల కాలుష్యం

ప్రశ్న నెం .158(4662 )

శ్రీ ఆర్. సూర్య ప్రకాశరావు (రాజమండ్రి) – గౌరవనీయులైన అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ.రాజమండ్రి పేపర్ మిల్లు విడుదల చేసిన వ్యర్థ పదార్థాల కారణంగా గోదావరి నదీ జలాలు, రాజమండ్రి పట్టణ పరిసర వాతావరణం కలుషితమవుతున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**పర్యావరణ, అడవులు, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖామాత్యులు(శ్రీ ఎస్.విజయరామరాజు):**

అ. లేదండీ. వాయు జల కాలుష్య నియంత్రణ చర్యలను పరిశ్రమ చేపట్టింది.

ఆ. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి పరిశ్రమను నిశితంగా పర్యవేక్షిస్తున్నది.

శ్రీ ఆర్ .సూర్యప్రకాశరావుః గౌరవ మంత్రివర్యులు తమ సమాధానంలో మొదటి ప్రశ్నకు లేదండీ అని అన్నారు. ఈ రోజు హౌస్‌లో ప్రధానంగా జల, వాయు, కాలుష్యం గురించి మూడు ప్రశ్నలు వచ్చాయి. అంటే మనం ఎంత ప్రమాదకర పరిస్థితులలో ఉన్నామో ఆలోచించండి. రాజమండ్రి పట్టణంలో పేపర్ మిల్ వల్ల జల వాయు కాలుష్యం వల్ల తీవ్ర ఇబ్బందులున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ నుండి డైరెక్టుగా గోదావరి నదీ జలాల్లో కలుస్తున్న పైపుల ఫోటోస్ తమకు అందచేస్తున్నాను. రాజమండ్రి వాటర్ ఇన్‌టేక్ పాయింట్ పైన మిల్ 60, 70 సంవత్సరాల క్రితం కట్టడం జరిగింది. తదుపరి అది ఇప్పుడు ఊరు మధ్య భాగంలో ఉంది. వ్యర్థ పదార్థాలు డైరెక్టుగా నదిలో కలవడం జరుగుతుంది. దాని వల్ల అమీబియాసిస్, పొల్యూషన్ వల్ల ఊపిరితిత్తుల వ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గత టిడిపి పార్టీ నిర్వాకం వల్ల పొల్యూషన్

కంట్రోల్ బోర్డు పరిస్థితి పూర్తిగా కుంబకర్ణుడి నిద్రలాగా అయింది. గతంలో ప్రభుత్వంలో వాటా 47 శాతం సేల్సు ఉంటే అప్పుడు ప్రభుత్వం మార్కెట్ వాల్యూ రు.1400 కోట్లు ఉంటే దానిని రు.50 కోట్లు అమ్మడం వల్ల పూర్తిగా అజమాయిషీ లేకపోవడం వల్ల ఇష్టారాజ్యంగా అయింది. గతంలో ప్రభుత్వ అజమాయిషీ ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులను స్థానికంగా ఉండే ఈ పర్యావరణ వేత్తలను భాగస్వామ్యం కల్పించి పూర్తిగా అజమాయిషీ ఉంది. అజమాయిషీ లేక ఇష్టా రాజ్యంగా ఉంది. ఇలాంటి పరిస్థితులు కొనసాగితే లీటరు వాటరు రు.2 నుండి రు.40ల వరకు కొనే పరిస్థితి ఉంది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తీరు దయనీయంగా ఉంది. గతంలో అబ్జక్షన్ అయినప్పుడు రు.640 కోట్లతో మిల్ ఎక్స్‌పాన్షన్ చేసినప్పుడు గౌరవ మంత్రివర్యులు ఏమి ఇబ్బంది లేదని అన్నారు. ఏ ఆలోచనతో రు.640 కోట్లతో మరల దానిని ఊరి నడిబొడ్డులో ఎక్స్‌పాన్షన్ చేస్తున్నారు. ఆ పరిస్థితిని ఒకసారి ఆలోచించాలి. అక్కడున్న స్థానికులతో పర్యావరణ వేత్తలతో ప్రత్యేకంగా నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్సుతో కమిటీ వేసే ఆలోచన ఉందా, లేదా? ఈ రోజు అందరూ పొల్యూషన్ గురించి మాట్లాడుతున్నారు.

ఉ.10.20

ప్రతి పరిశ్రమను క్యాటగిరీ వారీగా విడగొట్టి ఒక కమిటీ వేసినట్లయితే పరిశ్రమలకు న్యాయం జరుగుతుంది. పొల్యూషన్ కంట్రోల్ చేయడానికి వీలు ఉంటుందని, దానిని మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. విజయరామ రాజు : అధ్యక్షా, గౌరవసభ్యులు రాజమండ్రి పేపర్ మిల్, కాలుష్యాన్ని వెదజల్లుతుందని చెప్పారు. దానికి సంబంధించిన ఆందోళనను అర్థం చేసుకోవడం జరిగింది. ఈ పేపర్ మిల్‌కి పర్ డే 49,578 కిలో లీటర్ల జలాలను వినియోగం చేసుకోవడం జరుగుతుంది. దీంట్లో నలభై ఏడు వేల ఆరు వందల ఎనభై కిలో లీటర్ల వాటర్‌ను విడుదల చేస్తుంది. దీనికి సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలో, రెండు పైపుల ద్వారా వాటిని పంపించి అక్కడ శుద్ధి చేయడం జరిగింది. ఇది సమర్థవంతంగా పనిచేయలేదని తెలుసుకొని మేము దీనికి సంబంధించి ఇంకా మెరుగైన ఫలితాలను ఇవ్వడానికి ఏదైతే జల కాలుష్యాన్ని ఈ పేపర్ మిల్ వెదజల్లుతుందో దానిని అరికట్టడానికి సమర్థవంతంగా శుద్ధి చేయడానికి 1.8 కోట్ల రూపాయలతో డిఫ్యూజ్డ్ ఎయిర్ ఏవియేషన్ సిస్టమ్‌ని అలాగే శీతలీకరణ టవర్స్‌ను నెలకొల్పడం జరిగింది. వారికిచ్చిన టైంలోనే నెలకొల్పారు. ఆ ఫోటోలను కూడా మీకు పంపిస్తున్నాను. దీనిని మళ్లీ ఎక్స్‌ప్యాండ్ చేసినప్పుడు కొన్ని షరతులను పెట్టాము. జూన్ 30 లోగానే, వాళ్లు తప్పకుండా పూర్తి చేస్తామన్నారు. వాళ్లు పూర్తి చెయ్యకపోతే తగు చర్యలు తీసుకుంటాము. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏదైతే ఉందో, అది పనిచెయ్యడానికే ఉంది. పరిశ్రమలను మనం స్థాపించాలి, పరిశ్రమలు స్థాపించినప్పుడు కాలుష్యం వస్తుంది. దానిని అరికట్టడానికి మేము చర్యలు తీసుకుంటున్నాము. మొన్న బర్డ్ ఫ్లూ వచ్చింది, బర్డ్ ఫ్లూ వచ్చిందని మనం కోడి మాంసం తినడం మానెయ్యలేదు కదా ! అదే విధంగా కాలుష్యాన్ని అరికట్టడానికి తగు చర్యలు తీసుకుంటున్నాము, ఆ చర్యలను పాటించకపోతే తప్పకుండా వారిపై యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు : అధ్యక్షా, అరవై, డెబ్బై సంవత్సరాల క్రితం ఫ్యాక్టరీ ని ఊరి మధ్యలో పెట్టారు. ఇవ్వాళ 640 కోట్ల రూపాయలతో మళ్లీ ఎక్స్‌ప్యాన్షన్‌కి అనుమతి ఇస్తున్నారు. ఇది సమాజానికి ప్రమాదం, హాని తలపెడుతుంది, దీనిని దూరంగా పెడితే జల, వాయు కాలుష్యాలను నిరోధించడానికి అవకాశం ఉంటుంది. అంతేకాని బర్డ్‌ఫ్లూ అని ఉదాహరణ చెప్పి ఈ విధంగా చెప్పడం మంచిది కాదని తమరి ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు : అధ్యక్షా, దీనికి సంబంధించిన ఛాయచిత్రం ఇవ్వడం జరిగింది. మేము తొమ్మిది, పది కండిషన్లు పెట్టాము. వాటిని ఫుల్‌ఫిల్ చేసి జల కాలుష్యాన్ని, వాయు కాలుష్యాన్ని నిరోధించడానికి we will not hesitate even to shift the factory to other premises.

## చిన్నతరహా నీటిపారుదల శాఖలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు

ప్రశ్న నెం. 159(5391)

సర్వశ్రీ/శ్రీమతి ఎస్. రామలింగారెడ్డి (దొమ్మాట), టి. హరీష్‌రావు (సికింద్రాబాద్),ఎం. పద్మా దేవేందర్ రెడ్డి (రామాయంపేట), ఎ. చంద్రశేఖర్ (వికారాబాద్), ఇ. రాజేందర్ (కమలాపూర్), టి. పద్మారావు – గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాస్త్ర సాంకేతిక విజ్ఞాన, చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చిన్నతరహా సాగునీటి శాఖ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై చేసిన ఖర్చు ఎంత,

ఆ. జిల్లావారీగా కేటాయించిన నిధుల వివరాలు ఏమిటి,

ఇ. భారీ మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టులు ఉన్న వెనుకబడిన జిల్లాలైన మెదక్, రంగారెడ్డి జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా,

ఈ. అయితే, ఏ వివరాలేమిటి?

**అడవులు, పర్యావరణ శాస్త్ర సాంకేతిక విజ్ఞాన, చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ ఎస్. విజయరామ రాజు)**

అ. ఈ ప్రభుత్వం చిన్నతరహా సాగునీటి పథకాలపై రు. 390 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేసింది. ప్రభుత్వం 1,63,101 ఎకరాల ఆయకట్టును ఏర్పాటు చేసేందుకు, 5,14,193 ఎకరాలను స్థిరీకరించేందుకు రు. 778.40 కోట్ల విలువగల " నూతన, పునరుద్ధరణ పథకాల " ను మంజూరు చేసింది.

ఆ. అవసరం, ఆవశ్యకతను ఆధారంగా చేసుకొని ప్రభుత్వం ఆమోదాలను, నిధులను ఇచ్చింది. చిన్నతరహా సాగునీటి క్రింద జిల్లాలవారీగా నిర్దిష్ట కేటాయింపులు లేవు.

ఇ. అవునండీ.

ఈ. చిన్నతరహా సాగునీటి క్రింద మెదక్ జిల్లాకు రు. 50 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని గౌరవ ముఖ్యమంత్రి గారు తన సందర్శనలో ప్రకటించారు. ఆ విధంగా, శాసనసభ్యులందరినీ తగురీతిగా సంప్రదించి మెదక్ జిల్లకు ఒక ప్రత్యేక ప్యాకేజీని రూపొందించడమయింది. 2006-07 సంవత్సరానికి, చిన్న తహా సాగునీటి సాధారణ ప్రణాళిక క్రింద బడ్జెటులో రు. 15.00 కోట్లను కేటాయించడమయింది. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి, ఇప్పటికే ఒక స్పెషల్ ఫోకస్ పథకాన్ని చేపట్టడమయింది. ఇప్పటివరకు రు. 30.20 కోట్ల వ్యయంకాగల 67 పథకాలను మంజూరు చేయడమయింది.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి : అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి మేము ప్రశ్న వేస్తే మంత్రి గారు సరైన సమాధానం ఇవ్వలేదు. జిల్లాల వారీగా మైనర్ ఇరిగేషన్ కేటాయింపుల వివరాలు ఇవ్వమనంటే మంత్రి గారు డొంకతిరుగుడు సమధానం ఇచ్చి సమాచారాన్ని దాచిపెడుతున్నారు. తెలంగాణాలో ఈరోజు ఎక్కువ శాతం మైనర్ ఇరిగేషన్ మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. అక్కడి చెరువులు, కుంటలన్నీ చెత్తతో నిండిపోయాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మ్యారేజ్ హాల్స్ కట్టి, ప్లాట్స్ ఏర్పాటుచేసుకొని అమ్ముకుంటున్నారు. వాటి ఉనికిని గొడ్డలిపెట్టుగా తయారుచేశారు. మంత్రిగారు జిల్లాల వారీగా సమాచారం ఇస్తే కొన్ని వివరాలు అడిగేవాళ్లము. అది ఇవ్వలేదు. తిన్నవాళ్లకే మూడు పూటలా బిర్యాని తినిపిస్తూ కనీసం మాకు పచ్చిపులుసు మెతుకులు కూడా పెట్టడం లేదు. రాష్ట్రంలో మేజర్ ఇరిగేషన్‌కు, మీడియం ఇరిగేషన్‌కు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు. ముఖ్యమంత్రి గారు మొన్న మెదక్ జిల్లాకు వచ్చినప్పుడు, మేజర్ ఇరిగేషన్‌కు, మీడియం ఇరిగేషన్‌కు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని చెప్పారు. మెదక్ జిల్లా చేసిన పాపం ఏమిటో కాని సింగూరు మీడియం ఇరిగేషన్‌ను హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్‌కి వెళ్తుంది. మేము మైనర్ ఇరిగేషన్ మీద ఆధారపడి బ్రతుకుతున్నాము. మూడు వందల కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీని ఇవ్వమని మా జిల్లా శాసనసభ్యులందరూ సి.యం గారిని రిక్వస్ట్ చేసిన సందర్భంలో ముఖ్యమంత్రి గారు దయతో సంవత్సరానికి యాభై కోట్ల రూపాయల ప్యాకేజీని ప్రకటించారు. సి.యం గారు ప్రకటించిన ప్యాకేజీని మంత్రి గారు, అధికారులు వక్రీకరించారు. సి.యం గారు రెండు వందల కోట్ల రూపాయలు ప్యాకేజీని ప్రకటించి యాభై కోట్ల రూపాయలు సంవత్సరానికి రిలీజ్ చేయమని చెబితే, దానిని సంవత్సరానికి ఇంత, సంవత్సరానికి ఇంత కేటాయిస్తామని చెబుతున్నారు. దీనివల్ల మెదక్ జిల్లాకు అన్యాయం జరుగుతుంది. చాలా మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు కాంపెన్‌సేషన్ ఇస్తున్న సందర్భంలో మెదటి కాంపెన్సేషన్ మా దొమ్మాట నియోజకవర్గానికి వచ్చింది. అంటే, మా జిల్లా ఎంత దయనీయ స్థితిలో ఉందో అర్థం అవుతుంది. ఈ ప్యాకేజ్ విషయం ఏ విధంగా ఉందంటే, మార్వాడి కొట్టుకు బట్టలు కొనుక్కోడానికి వెళ్తే, ఆ సేటు ఛాయ్ తెమ్మని పంపిస్తే, వాడు ఛాయ్ తీసుకురాకుండా పారిపోయాడంట ! ఆ విధంగా ఉంది. ఫండ్స్ ఎప్పుడు వస్తాయో తెలియదు, అసలు అధికారులు పట్టించుకోవడం లేదు. మంత్రి గారు సమాధానం చెప్పిన తరువాత నేను ప్రశ్న వేస్తాను.

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారు ! మేజర్ ఇరిగేషన్ బిర్యాని లాగ ఉంది, మీడియం ఇరిగేషన్‌ని కుర్బాని కా మీఠా లాగ చెయ్యమని సభ్యులు అంటున్నారు.

శ్రీ ఎస్. విజయరామ రాజు : అధ్యక్షా, దీంట్లో డొంకతిరుగుడు ఏమి లేదు. ముఖ్యమంత్రి గారు ప్రకటించినప్పుడు వారు ఏవైతే చెప్పారో అది అక్షరాల తుచా తప్పకుండా పాటిస్తాము. Because, this question relates to Minor Irrigation. మైనర్ ఇరిగేషన్ అంటే ట్యాంక్స్ వస్తాయి. దానికి సంబంధించి చూస్తే, 2005-06 లో 770 కోట్లు మైనర్ ఇరిగేషన్‌కి ఇస్తే, దాంట్లో 446 కోట్ల రూపాయలు తెలంగాణా జిల్లాలకు, 179 కోట్ల రూపాయలు రాయలసీమ జిల్లాలకు, 153 కోట్ల రూపాయలు కోస్టల్ ఆంధ్ర ప్రాంతానికి ఇవ్వడం జరిగింది.

ఉ 10.30

అంటే దాదాపు sixty percent of the funds allocated under Minor Irrigation are given to Telangana only. అలాగే మెదక్ జిల్లాకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి రు.20.60 కోట్లు ఇవ్వడం జరిగింది. దానిలో 212 ప్రపోజల్స్ ఉన్నాయి. అలాగే Schemes under progress లో ఇవి రు.11.17 కోట్లు ఉంది. అలాగే జి.ఓ 28 క్రింద 176 నెంబర్లు special repairs క్రింద రు.3.00 కోట్లు ఇవ్వడం జరిగింది. మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి మాకు తెలుసు. ఎక్కువగా మైనర్ ఇరిగేషన్ మీద మెదక్, రంగారెడ్డి జిల్లాలు ఆధారపడి ఉన్నాయి. వరల్డ్ బ్యాంక్‌కు రు.2400 కోట్లకు ప్రపోజల్స్ పంపించాము. నాబార్డ్ లో రు.1000 కోట్లు ఉన్నాయి. ఇవన్ని కలిపి దాదాపు రు.3400 కోట్లు ఉన్నాయి. వీటిలో ఏవైతే కొత్తగా 66

వేల ఎకరాలకు చెరువులను మేము తీసుకున్నామో  ఈ చెరువులన్నీ అధికంగా తెలంగాణా ఏరియాలో ఉన్నాయి.  వీటిని బాగు చేయడానికి విశ్లేషణ చేయడానికి సత్వరమే చర్యలు తీసుకుంటాము.  ఎందుకంటే ఇరిగేషన్‌కు సంబంధించి రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఇవ్వాళ స్వర్ణ యుగంగా ఉంది.  ఇరిగేషన్‌కు సంబంధించిన ఏ ఒక్క చెరువును విడిచిపెట్టేది లేదు అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి:- అధ్యక్షా, మాకు మంత్రి గారి మీద పరిపూర్ణమైన విశ్వాసం ఉంది.  మా బాధ అంతా ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీకు వక్రభాష్యం చెబుతున్నారు.  ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు. సంవత్సరానికి రు.50 కోట్ల చొప్పున 5 సంవత్సరాలకు రు.250 కోట్లు ఇస్తాము అన్నారు.  మేము రు.300 కోట్లు అడిగాము.  చాలా కాలం తరువాత మైనర్ ఇరిగేషన్, మేజర్ ఇరిగేషన్‌కు మెదక్ జిల్లాలో వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు.  మెదక్ జిల్లాలో ప్రాజెక్టులకు ఎలాగూ భాగ్యం లేదు.  మేజర్ నదులు లేవు.  ఉన్న ఒక్క సింగూరు నీళ్లు హైదరాబాదుకు తీసుకుంటున్నారు.  ముఖ్యమంత్రి గారిని మేము రు.300 కోట్లు అడిగితే వారు రు.250 కోట్లు ఇస్తాము అన్నారు.  క్రిందటి సంవత్సరం రు.50 కోట్లు ఇస్తే ఇప్పటి వరకు నియోజక వర్గంలో, ఏ మండలానికి మెదక్ జిల్లా నుంచి ఇచ్చారో స్పష్టం చేయాలని కోరుతున్నాను.  ఫండ్స్ ఏలకేషన్ చేస్తారు. పశువు మూతికి గుడ్డ కట్టి పచ్చికబయలులో వదిలితే అది చూసి మురిసిపోవాలి తప్ప తినడానికి ఉండదు.  అక్కడ ఈరోజుకు ఒక్క ఎస్టిమేషన్ లేదు.  ఒక్క ఆఫీసర్ పని చేయడం లేదు.  ఎ.ఇ లు డి.ఇ లు, ఇ.ఇలు కానీ ఇతర సిబ్బంది కానీ లేరు.  ఫండ్స్ ఏలకేషన్ చేశామని పేపర్ మీద పెడితే అక్కడ పనులు జరగడం లేదు.  కుంటలు నిర్మానుష్యంగా ఉన్నాయి.  మేము అడుగుతున్నది ఒక్కటే.  కొత్త కుంటలు నిర్మాణం చేయాలి.  నిజామ్ కాలంలో నిర్మాణం చేసిన కుంటలను కాపాడాలి.  ముఖ్యంగా ముఖ్యమంత్రి గారు ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతున్నాను.

డా. ఎస్. విజయరామ రాజు:- ముఖ్యమంత్రి గారు ఏదైతే ప్రకటించారో ఆ ప్యాకేజీకి ఈ నాడు కోట్ల రూపాయలు ఇచ్చామంటే ఒక్క సంవత్సరంలోనే ఖర్చు పెట్టలేము.  మూడు, నాలుగు సంవత్సరాలు అవుతుంది.  నేను ముందే మనవి చేశాను. ఇప్పటి దాకా ఏదైతే రు.778 కోట్లు మైనర్ ఇరిగేషన్ క్రింద 2005-2006 లో  అయిందో దానిలో రు.447 కోట్లు అంటే 60 percent of the funds are allocated to Telangana Region, Rs.179 crores to Rayalaseema and Rs.153 crores to Andhra region.  60 శాతం తెలంగాణాకు ఖర్చు పెడుతున్నాము.  మిగతా 40 శాతం రాయలసీమకు, ఆంధ్రకు ఖర్చు పెడుతున్నాము.

MR.SPEAKER: The amount sanctioned to Medak ఏవీ ఖర్చు కావడం లేదు.  ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సపోర్ట్ లేదు. ఇంజనీర్స్ లేరు. ఎస్టిమేషన్స్ లేవు అని గౌరవ సభ్యులు చెబుతున్నారు కాబట్టి expedite the sanctioned works.

డా. ఎస్. విజయరామ రాజు:- డెఫినెట్‌గా ఎక్స్‌పిడైట్ చేస్తాము.  కాని కొన్ని టెక్నికల్ అవాంతరాలు ఉన్నాయి.  వాటిని అధిగమించి సకాలంలో చర్యలు తీసుకుంటాము.  నేను ఇప్పుడే అధికారులను ఆదేశిస్తాను.

## రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు

ప్రశ్న నెంబరు: 160 (4889)

సర్వశ్రీ డి. శ్రీధర్ బాబు (మంథని), జె. రత్నాకర రావు (బుగ్గారం ) -  గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వం ''ఆగ్రోస్'' ను కోరిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ప్రస్తుతం పని చేస్తున్న అట్టి కేంద్రాల సంఖ్య ఎంత? ఈ కేంద్రాలు అందిస్తున్న సేవల వివరాలు ఏమిటి?
ఇ) ఈ కేంద్రాలను ఇతర ప్రాంతాలకు కూడా విస్తరింపచేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

**వ్యవసాయ శాఖా మంత్రి (శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి):**

అ) అవునండీ. 10 జిల్లాల్లో ఆగ్రో రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థకు అనుమతిని ఇచ్చింది.
ఆ) 10 జిల్లాల్లో 173 అగ్రో రైతు సేవా కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాలు రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, వ్యవసాయ పని ముట్లను సరఫరా చేస్తున్నాయి.
ఇ) అవునండీ త్వరలో ఈ కేంద్రాలను మిగిలిన జిల్లాలకు కూడా విస్తరింప చేయడమవుతుంది.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, ఈనాడు మన రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి నేతృత్వంలో రైతులకు అనేక సదుపాయాలు కల్పించే విషయంలో అదే విధంగా మన కేంద్ర ప్రభుత్వం రెండవ హరిత విప్లవం దిశగా నడుస్తున్న తరుణంలో రైతు సేవా కేంద్రాలను ప్రారంభం చేయడం చాలా సంతోషకరం. రైతులందరూ కూడా ఆహ్వానిస్తున్నారు. ఈనాడు మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను. ఈనాడు రైతు సేవా కేంద్రాలను మీరు సంకల్పించిన ఈ కార్యక్రమానికి రైతాంగం నుంచి ఎటువంటి స్పందన లభిస్తున్నది? ఈ సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వ పరంగా సబ్సిడీ పంపిణీ చేసే సరుకులకే పరిమితం కాకుండా నాణ్యమైన ప్రైవేటు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మే అవకాశం కల్పిస్తున్నారా? ఈ నాడు వ్యవసాయ సాంకేతిక మిషన్ పరంగా ఏవైతే లక్ష్యాలు ఉన్నాయో ఆ లక్ష్యాలను కూడా ఈ రైతు సేవా కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో రైతులను మోటివేట్ చేయడానికి కానీ, ఎడ్యుకేట్ చేయడానికి కానీ సరైన విధానాలు ఈ వ్యవసాయ విధానాలు ఏవైతే అనుకుంటున్నామో నాలుగు శాతం జి.డి.పి కి బలం చేకూర్చే విధంగా తీసకువెళుతున్న తరుణంలో ఎరువులు, పురుగుమందుల వినియోగం పై రైతుకు అవగాహన కల్పించే విధంగా సేవా కేంద్రాలు పని చేస్తున్నాయా?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పినట్లు స్వర్గీయ కోట్ల విజయభాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ఆగ్రోస్ ద్వారా ఒక సంవత్సరంలో లాస్ట్ ఇయర్ మేము ఆ రోజు ప్రభుత్వంలో ఉన్నప్పుడు రు.70.8 కోట్లు ఈ ఆగ్రోస్ ద్వారా క్రయవిక్రయాలు జరిగాయి. తెలుగు దేశం పార్టీ హయములో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చివరి సంవత్సరంలో ఆగ్రోస్ ద్వారా జరిగిన విక్రయాలు రు.7.4 కోట్లు మాత్రమే. అంటే రు. 70 నుంచి రు.7 కోట్లకు దిగిపోయింది. ఆ సంస్థను మూసివేసే దశలో రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం రావడం మళ్లీ ఈ రోజు పూర్వపు వైభవాన్ని తీసుకు వచ్చే దిశలో ఉంది. I am happy to announce in this House. ఇంకా మార్చి వరకు ఉంది. ఈ నాటికి ఈ సంవత్సరం రు.115 కోట్లకు ఈ ఆగ్రోస్ ద్వారా విక్రయాలు జరిగాయి. పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు, పని ముట్లు. వారి ప్రభుత్వంలో రు.356 లక్షలు నష్టం వస్తే ఈ ఒక్క సంవత్సరంలోనే రు.4.00 కోట్లు లాభం లోకి తీసుకు వచ్చింది. As on today 173 కేంద్రాలు ఉన్నాయి. I am assuring to this House ఈ ఖరీఫ్ ప్రారంభం అయ్యే నాటికి 350 కేంద్రాలను కనీసం ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో కనీసం ఒక రైతు సేవా కేంద్రం అంటే ఒక్క అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్ కావచ్చు లేకపోతే మిగిలిన గ్రాడ్యుయేట్ కావచ్చు నెలకు 8 నుంచి 10 వేల రూపాయల వరకు నిరుద్యోగులకు లాభం ఉంటుంది. ఎంప్లాయ్‌మెంట్ కూడా చాలా మందికి ఉంటుంది. Agros stands No.1 in the country అని చెప్పడానికి సంతోషిస్తున్నాను. అదే విధంగా ఎంత మంది రైతులు లబ్ధి పొందారని అడిగారు. 1.60 లక్షల మంది రైతులు ఇప్పటి వరకు నేరుగా ఈ సేవా కేంద్రాల నుంచి లబ్ధి

పొందారు. దీని ద్వారా ఇన్‌పుట్స్ ఇస్తున్నారా అని గౌరవ సభ్యులు అడిగారు. రాబోయే కొన్ని రోజులలో ప్రతి ఇన్‌పుట్ వ్యవసాయానికి కావలసినది నాణ్యమైన, మార్కెట్ కంటే తక్కువ ధరలో ఈ సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచడానికి రైతులను ఎప్పటికప్పుడు చైతన్యం చేయడానికి ఉపయోగపడతాయని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఉ.10.40

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు అన్ని జిల్లా కేంద్రాలలో విస్తరింపజేస్తామని చెప్పడం సంతోషకరం . రైతు సేవా కేంద్రాల ద్వారా పంటకు రుణ సహాయం పొందాలనుకునే రైతులకు ఎటువంటి చేయూతనివ్వాలనే ఆలోచన వారు చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులు, యిన్‌పుట్స్, వ్యవసాయ పనిముట్లు, ఈ రకంగా రైతుకు అవసరమైన వాటిని అన్నింటిని రైతు సేవా కేంద్రాల ద్వారా యిస్తామని చెబుతున్నారు. పూర్తి స్థాయిలో యివి లభ్యం అవుతే రైతుకు న్యాయం జరుగుతుంది. ఈనాడు యింత పెద్ద ఎత్తున కార్యక్రమం ముందుకు తీసుకుపోతున్నారు. అటువంటప్పుడు మండలానికి ఒక రైతు సేవా కేంద్రం ఏర్పాటు చేస్తే చాలామందికి ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ జరుగుతుంది. దానితోబాటు , మండలంలోని రైతులకు నేరుగా యివి లభ్యం అయ్యే విధంగా చేస్తే బాగుంటుందని నేను మంత్రిగారికి తమ ద్వారా విన్నవిస్తున్నాను. వ్యవసాయాన్ని ప్రత్యక్షంగా కూడా తెలుగుదేశం ప్రభుత్వం మర్చిపోయింది. సంక్రాంతి పండుగ నాడు ఉత్తమ రైతు అవార్డు ప్రకటించడంతోబాటు అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ మిషన్‌ను ఆరోజు నుండి ఈ ప్రభుత్వం ప్రారంభించింది. రైతు మనో స్థైర్యం పెరిగింది. వ్యవసాయాభివృద్ధి కోసం అనేక చర్యలను చేపడుతున్న మంత్రిగారికి నా ధన్యవాదాలు.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: ఈ ప్రభుత్వం చాలా బాధ్యతగా పని చేస్తోంది. మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. డీలర్‌షిప్ మొత్తం ప్రైవేటు వారి చేతుల్లో పెట్టి ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం మంచిది కాదనే వుద్దేశంతో రైతు సేవా కేంద్రాలను ఆగ్రో ద్వారా మేము ప్రారంభించాము. రాబోయే ఖరీఫ్ సీజన్‌కల్లా రు. 350 కోట్లతో రాబోయే రోజుల్లో అన్ని మండల కేంద్రాలలో కనీసం ఒక కేంద్రం అయినా తీసుకురావాలనేది మా ఆలోచన. ఖచ్చితంగా సాధిస్తాము అనే విషయం మనవి చేస్తున్నాను. ఈనాడు రైతు సదస్సుల ద్వారా రైతులను చైతన్యవంతం చేసే కార్యక్రమం ఏప్రిల్ రెండవ తేదీ నుండి మొదలవుతుంది. రైతు సేవా కేంద్రాలలో పని చేస్తున్న వారిని ఆ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యే విధంగా చర్యలు తీసుకుంటాము.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## ప్రకాశంజిల్లా, జిల్లాపరిషత్ పనుల మంజూరులో అవకతవకలు

స్వల్పవ్యవధి ప్రశ్న నెం . 160 – ఎ(5326 – హెచ్ )

శ్రీఎం. మహీధర్ రెడ్డి (కందుకూరు), శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు (పర్చూరు), శ్రీ పి. రామయ్య (గిద్దలూరు), శ్రీ బి. శ్రీనివాసరెడ్డి (ఒంగోలు), శ్రీ పి. రామారావు (కొండేపి) – గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ప్రకాశం జిల్లా పరిషత్తు యస్‌జిఆర్‌వై, సాధారణ నిధుల క్రింద కేటాయించిన నిధులకు మించి రు. 24 కోట్ల విలువగల పనులను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఎస్‌జిఆర్‌వై పనులను బియ్యం మ్యాచింగ్ కార్మిక అంశంతో ముడిపెట్టడానికి కారణాలేమిటి?

ఇ) ఈ బిల్లులను పరిష్కరించడానికి మరో మూడు, నాలుగు సంవత్సరాలు పడుతుందనే విషయం వాస్తవమేనా? అయితే, ఈ విషయంలో నిబంధనలను ఉల్లంఘించినందుకు తీసుకున్న చర్య ఏమిటి?

**పంచాయతీరాజ్ శాఖామంత్రి ( శ్రీ జె.సి. దివాకర రెడ్డి) : అధ్యక్షా,**

అ) అవునండీ.

ఆ)ఎస్‌జిఆర్‌వై క్రింద మంజూరైన పనులను మాత్రమే బియ్యం మ్యాచింగ్ కార్మిక అంశంతో ముడిపెట్టడమయింది. సాధారణ నిధుల క్రింద మంజూరైన పనులను ఎస్‌జిఆర్‌వై బియ్యంతో ముడిపెట్టి చేపట్టలేదు.

ఇ) ఎస్‌జిఆర్‌వై, సాధారణ నిధుల క్రింద పూర్తయిన మిగతా పనుల విషయంలో బిల్లులను పరిష్కరించడానికి సుమారు రెండు సంవత్సరాల సమయం పడుతుంది. కేటాయింపులకు మించి ఎస్‌జిఆర్‌వై క్రింద గత సంవత్సరాలలో మంజూరైన మిగిలిపోయిన పనులను ప్రస్తుత సంవత్సరపు కార్యాచరణ ప్రణాళికల క్రిందకు తీసుకురావడమైనది. మిగతా పనులను తరువాతి సంవత్సరాల కార్యాచరణ ప్రణాళికల క్రిందకు తీసుకురావడమవుతుంది. సాధారణ నిధుల క్రింద మంజూరయి పూర్తయిన మిగతా పనుల విషయంలో , యికముందు జమయ్యే సాధారణ నిధుల నుండి బిల్లులను పరిష్కరించడానికి జిల్లా పరిషత్తు చర్య తీసుకుంటుంది. అవకతవకలకు సంబంధించి ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారిపై చర్యను తీసుకోవడమవుతున్నది.

శ్రీ యం . మహీధర్ రెడ్డి: అధ్యక్షా, ప్రకాశం జిల్లా ప్రజా పరిషత్తులో రు. 24 కోట్ల పనులను రాబోయే మూడు సంవత్సరాల కాలానికి యిప్పుడే మంజూరు చేయడం జరిగింది. దీనికి సంబంధించి బిల్ పే చేయడానికి రెండు సంవత్సరాల కాలం పడుతుందని మంత్రిగారు సమాధానం చెప్పారు. యస్‌జిఆర్‌వై పనులకు సంబంధించి రాబోయే రెండు సంవత్సరాల కాలంలో బిల్లుల చెల్లింపు జరిగే పక్షంలో , యిప్పుడు జరిగే పనులకు రేపు బియ్యం ఏవిధంగా యిస్తారు? యస్‌జిఆర్‌వై కార్మికులకు యివ్వవలసిన బియ్యం మ్యాచింగ్ రెండు సంవత్సరాల తరువాత యిస్తే ,పనులు చేస్తున్న కార్మికులు రెండు సంవత్సరాలు ఆగుతారా? ఇది ఏ రకంగా సబబు? ఏ విధానానికి అద్దం పడుతుంది? జిల్లా పరిషత్తులో శాంక్షన్ అయిన రు. 24 కోట్ల వర్క్సులో గత సిఇవో అనుమతి గాని, జిల్లా చైర్‌పర్సన్ అనుమతి గాని లేకుండా సుమారు రు. 2 కోట్ల వర్క్స్ ఆయొక్క జిల్లా పరిషత్తుకు మంజూరు చేయడం జరిగింది. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌కు, సిఇవోకు తెలియకపోవడం కంటే దుస్థితి మరొకటి లేదు. దీనికి సంబంధించి ఏమి చర్యలు తీసుకుంటారు? మరొక విషయం జిల్లా పరిషత్తులో యస్‌జిఆర్‌వై పనులకు రైస్ ప్యాకేజ్ యిస్తున్నామని చెప్పారు. రైస్ ప్యాకేజ్ విషయం సరే. నిధులకు సంబంధించి 70 : 30 రేషియో కొన్నిటికి , 80:20 రేషియో కొన్నిటికి, 90:10 రేషియో కొన్నిటికి పూర్తిగా క్యాష్ కాంపొనెంట్ , ఈ రకంగా మంజూరు చేసిన విషయం వాస్తవం కాదా? మరొక విషయం , యాక్చువల్ ప్లాన్ ఖర్చులను ఈ సంవత్సరం కార్యాచరణ ప్రణాళికలో సర్దుబాటు చేయడం జరుగుతుందని చెప్పారు. '' ఈయొక్క యస్‌జిఆర్‌వై కార్యాచరణ ప్రణాళికను నేను తయారు చేయలేను. ఇదంతా అవినీతి మయంగా వుంది, నావల్ల అయ్యే పని కాదు'' అని సిఇవో సూర్యప్రకాష్ , కమిషనర్ , పంచాయతీరాజ్ వారికి 20.05.2005 నాడు లేఖ వ్రాసిన విషయం వాస్తవమా, కాదా? వాస్తవమైతే మీరు ఏ రూపేణా ఆ పనులను ఈ సంవత్సరం కార్యాచరణ ప్రణాళిక క్రిందకు తెచ్చి స్ట్రీమ్‌లైన్ చేస్తున్నారు? మంత్రిగారు యిచ్చే సమాధానాన్ని బట్టి మరలా ప్రశ్నలు వుంటాయి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: అధ్యక్షా, యస్‌జిఆర్‌వై ఫండ్స్ కానీయండి, జనరల్ ఫండ్స్ కానీయండి, ఏవయినప్పటికీ 125 శాతం వరకు ఎక్సెస్ తీసుకోవడం జరుగుతుంది. వాటిలో కొన్ని పనులు పూర్తి కావచ్చు. కొన్ని పనులు మిగిలే అవకాశం వుంది. ఎక్సెస్ అవుతే మరుసటి సంవత్సరం ఎడ్జస్ట్ చేసుకోవచ్చుననే వుద్దేశంతో ప్రభుత్వం చెప్పిన విషయం వాస్తవం . గౌరవసభ్యులు చెప్పినట్లుగా కొన్ని అవకతవకలు జరిగిన విషయం వాస్తవం . ఐదు పనుల విషయంలో ఇ.ఇ. గారు సిఇవో గారికి లెటర్ వ్రాయడం జరిగింది. ఒకే నంబరు ఫైలుతో ఐదు వర్క్స్ మరలా జరిగాయి. దీనికి సంబంధించి ఇ.ఇ. గారు ' నేను ఏమి చేయాలి ' అని సిఇవో గారిని అడగడం, దానికి వారు రికవర్ చేయండి అని చెప్పడం జరిగింది. ఇలాంటి అవకతవకలు జరిగాయి కాబట్టే ఒక రిటైర్డ్ సూపరింటెండెంట్‌ను, ఒక క్లర్కును సస్పెండ్ చేయడం జరిగింది. అలాగే రు. 24 కోట్ల పనులు అని అంటున్నారు. రు. 24 కోట్ల వర్క్స్ యివ్వలేదు కాని జనరల్ ఫండ్ క్రింద రు. 9 కోట్ల 27 లక్షలు ఎక్సెస్ ఖర్చు చేసిన మాట వాస్తవమే. అలాగే యస్‌జిఆర్‌వై క్రింద రు. 12 కోట్ల 22 లక్షల వర్క్స్ ఎక్సెస్ చేశారు. ఏవరేజ్‌న రు. 21,50, 15,000 ఎక్సెస్ పనులను చేసిన

మాట వాస్తవం . ఎక్సెస్ పనులు టేకప్ చేసిన విషయం వాస్తవం . వీటిలో కొన్ని వర్క్స్ జిల్లా పరిషత్ చైర్మన్‌కు తెలియకుండా వర్క్స్ కమిటీకి పోవడం కూడా ఒక కారణం . ప్రభుత్వ ఎంక్వయిరీ వేయడం జరిగింది. సిఇవో గారికి షో కాజ్ నోటీస్ యిస్యూ చేయడం జరిగింది. నాలుగైదు రోజుల్లో వారి నుండి సమాధానం వస్తుంది. సమాధానం వచ్చిన తరువాత అది న్యాయమా, అన్యాయమా అనేది విచారణ చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటికే యాక్షన్ తీసుకోవడం జరిగింది. ఒక అధికారిని సస్పెండ్ చేయడం జరిగింది.

శ్రీ యం . మహీధర్ రెడ్డి: అధ్యక్షా, స్పష్టమైన ఆధారాలు వున్నా చర్య తీసుకోవడానికి ఎందుకు సమయం కావాలోఅర్థం కావడం లేదు. మంత్రిగారికి రెండు, మూడుసార్లు యిన్ రైటింగ్ యిచ్చాము. ఆధారాలు చూపించాము. మంత్రిగారి దగ్గర ఆధారాలు లేకపోతే నా దగ్గర వున్నాయి, తమకు పంపుతున్నాను. రు. 2 కోట్ల 85 లక్షలకు జడ్‌పి సిఇవో, జడ్‌పి చైర్‌పర్సన్‌కు తెలియకుండా , జడ్‌పి చైర్‌పర్సన్ సంతకం పెట్టిన ఫైల్స్ లేకుండా చేసి , సిఇవో రు. 2 కోట్ల 85 లక్షలకు ప్రొసీడింగ్స్ యిచ్చి ఆ మేరకు ఫ్రాడ్ చేశారు. అది బయటపడిన ఫ్రాడ్. జడ్‌పి సిఇవోకు, జడ్‌పి చైర్ పర్సన్‌కు యిందులో సంబంధం వుంది. వారి యిన్‌వాల్వ్‌మెంట్ లేకుండా క్రింది స్థాయిలో జరగదు.

**ఉ.10.50**

ఎందుకు చెపుతున్నాను అంటే, మా దగ్గర ఆధారాలున్నాయి. మీకు పంపిస్తాను.....

మిస్టర్ స్పీకర్ : అందరూ పేపర్లు ఉన్నాయని చూపిస్తున్నారు కాని ఇవ్వడం లేదు....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : నా దగ్గర ఉన్నవి బోగస్ ఆధారాలు కాదు అధ్యక్షా, genuine ఆధారాలు. ఇప్పుడు నేను చెప్పిన పనులకు వెనువెంటనే పేమెంట్ చేసిన మాట వాస్తవమా కాదా? ఈ విధంగా బోగస్ పనులకు వెంటనే పేమెంట్ చేసి, జెన్యూన్‌గా చేసిన పనులకు జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ ఆమోదం పొందినా పేమెంట్ చేయకుండా పెండింగులో పెట్టారు. పెండింగులో పెట్టడానికి కారణం ఏమిటి? మీరు ఏదో చర్య తీసుకున్నామంటున్నారు. కేవలం జూనియర్ అసిస్టెంట్ల మీద, క్లర్క్‌ల మీద తీసుకుంటున్నారు తప్ప సి.ఇ.ఓ. మీద ఎందుకు తీసుకోవడం లేదు? సంబంధిత సిఇఓ మీద సంపూర్ణమైన దర్యాప్తు జరిపించాలని కోరుతున్నాను.

MR. SPEAKER : You kindly send it to the Chair. I will forward it to the Government.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : ఈ విషయం ప్రభుత్వ దృష్టికి రావడంతోనే, ఒక ఎంక్వయిరీ ఆఫీసర్ని అక్కడకు పంపి, ఎంక్వయిరీ జరిపించడమయింది. ఒకే ఫైల్ నంబరును రెండు, మూడు రకాలుగా ఉపయోగించుకున్న సందర్భాలు ఉన్నాయి. కాబట్టి సంబంధితుల్ని అక్కడక్కడే సస్పెండ్ చేయడమయింది. అదే విధంగా సిఇఓ మీద కూడా చర్య తీసుకోవాలనే ఉద్దేశ్యంతోనే షోకాజ్ నోటీసు ఇచ్చాము. కొన్ని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పాటించవలసిన అవసరం ఉంది కాబట్టే, ముందుగా షోకాజ్ నోటీసు ఇచ్చాము. ఎవరైనా దోషులుగా తేలితే నూటికి నూరు పాళ్లు అటువంటి వారి మీద చర్య తీసుకోవడంలో ఈ ప్రభుత్వం వెనుకాడదు. తప్పకుండా చర్య తీసుకుంటుంది. రెండు కోట్ల రూ.ల మేరకు అవకతవకలు జరిగిన మాట వాస్తవం. దానిపైన కూడా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. ఆ డబ్బు రికవరీ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటాము. తప్పు చేసిన వారిని రక్షించాలని ఈ ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వ ధనాన్ని కాపాడాలి, ప్రజల కోసం ఉపయోగించాలన్నదే ఈ ప్రభుత్వ ధ్యేయమని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా, ఇది వేరే ఏ మంత్రిగారి శాఖలోనో జరిగి ఉంటే మేము దీని గురించి ప్రశ్నించే వాళ్లం కాదు. కాని అనుభవజ్ఞులు, సీనియర్ నాయకులైన దివాకర్‌రెడ్డిగారి శాఖలోనే జరిగిందంటే ఆశ్చర్యంగా ఉంది. దీనికి సంబంధించిన ఫైలు సంబంధిత శాఖ నుండి త్వరితగతిన మంత్రిగారి దగ్గరకు రాలేదంటే మాకు ఆశ్చర్యం వేస్తోంది. మరి వారేమైనా మా జిల్లా మీద శీతకన్ను వేశారేమో తెలియడం లేదు. దీని మీద విచారణ జరపండి. మీరు వెంటనే స్పందించకపోతే, ఇంకా కొన్ని వందల కోట్ల రూపాయల ఫ్రాడ్ జరిగే ప్రమాదం ఉంది.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి : సార్, అలిగేషన్ మా దృష్టికి వచ్చిన వెనువెంటనే యాక్షన్ తీసుకోవడం జరిగింది. ఎంక్వయిరీ చేయించడమయింది. ఎంక్వయిరీలో అలిగేషన్స్ వాస్తవాలు అని తేలాయి కాబట్టే షోకాజ్ నోటీసు ఇచ్చాము. ఒక ఆఫీసర్ని కూడా సస్పెండ్ చేయడమయింది. మేము ఎవర్నీ రక్షించాలనుకోవడం లేదు. చాలా క్లియర్‌గా చెప్పాను Government is sincere on this

## హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో ఖాజీల నియామకం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.160-బి(5325-హెచ్)

Sri Akbaruddin Owaisi (Chandrayanagutta), Mumtaz Ahmed Khan (Yakatpura),Md. Muqtada Khan (Karwan),Syed Ahmed Pasha Quadri (Charminar)Mohd. Moazam Khan (Asifnagar) - Will the MINISTER FOR MINORITIES WELFARE, WAKF, URDU ACADEMY be please to state :

(a) Whether it is a fact that the Quazis jurisdictions are not yet fixed in the State;
(b) Whether it is a fact that the twin cities of Hyderabad and Secunderabad have been divided into 32 Quazies Zones and a proposal is pending for new appointments;
(c) If so, the number of Quazis working in the State with District-Wise break-up name and other details thereof; and
(d) the steps taken by the Government in this regard?

MINISTER FOR MINORITIES WELFARE, WAKF, URDU ACADEMY : ( SRI MOHD. FAREEDUDDIN)

(a) No, Sir.
(b) Yes Sir, In G.O.Ms.No.13, Minorities Welfare (Wakf-II) Department, dated 20-03-2002, Orders were issued demarcating Hyderabad and Secunderabad area into 32 Zones. However, the said G.O. was challenged and the High Court granted Interim Stay.
(c) Statement is placed on the table of the House.
(d) A detailed counter has been filed in the High Court and the case is entrusted to Advocate General, A.P. High Court, and part heard and final out come is awaited.

جناب سید احمد پاشاہ قادری ۔ صرف حیدرآباد و سکندرآباد میں 7 قضاءت کو 32 زون میں تقسیم کیا گیا ۔ شہر کا ایک قاضی ۲۰۰۲ء میں اس کے خلاف حکم التواء حاصل کیا ۔ اسکے بعد سے ایک بھی پیشی نہیں ہوئی ہے ۔ ایڈوکیٹ جنرل اس کیس کو دیکھ رہے ہیں 4 سال سے ابھی تک اس حکم التواء کو برخاست کرواسکے اور نہ ہی کیس کو disposal کرواسکے۔ دوسرا یہ کہ ایک قاضی کے خلاف کئی شکایتیں موصول ہونے کے بعد محکمہ اقلیتی بہبود نے ۱۹۹۸ء میں قاضی کے پوسٹ سے نکال دیا تھا۔ وہ 8 سال سے حکم التواء لیکر بیٹھ گیا ہے ۔ اس حکم التواء کو ختم کیاجارہا ہے اور نہ ہی کیس کو disposal کرنے کی کوشش کی جارہی ہے ۔ اس قاضی کو دوسری مرتبہ عوام کی شکایت پر دوبارہ قاضی پوسٹ سے ۲۰۰۲ء میں نکال دیا گیا لیکن وہ قاضی پھر ہائی کورٹ سے حکم التواء حاصل کرلیا ۔ اس حکم التواء کو فوری ختم کرانے کیلئے ہائی کورٹ سے کوشش کریں۔ قاضیوں کے علاقوں کے درمیان حد بندیوں کیلئے مقدمات ہائی کورٹ اور سیول کورٹ میں چل رہے ہیں۔ کیونکہ قاضیوں کیلئے علاقہ بندی نظام کے زمانے ہی میں ہوئی اور اب جبکہ کئی نئی بستیاں بن گئیں ہیں لہذا عوام کی سہولت کیلئے قاضیوں کے علاقوں کے درمیان حد بندی از سرنو ضروری ہے ۔ رائلسیما' آندھرا اور تلنگانہ کے علاقوں کیلئے نئی حد بندیوں کی ضرورت ہے جیسے کریم نگر' نلگنڈہ' حیدرآباد' نظام آباد اور دیگر اضلاع میں مسلمانوں کی آبادی کے تناسب کے لحاظ سے نئی حد بندیاں بنائی جانی چاہیئے ۔ شہر حیدرآباد میں ایسے قاضی زون بنائے گئے ہیں جہاں پر صرف 600 مسلمان رہتے ہیں وہاں پر ایک قاضی زون بنایا گیا ہے ۔ ایسے زونوں میں ترمیمات کی ضرورت ہے ۔ میں منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ فوری مسلم ایم۔ایل۔ایز۔ کی ایک میٹنگ طلب کی جائے ۔ اسمیں بہت سارے تجاویز پیش کئے جائیں گے۔

---

శ్రీ ఎం.ఏ. గఫూర్ : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పినట్లుగా ఈ సమస్య ఒక్క జంట నగరాలకే సంబంధించింది కాదు, మొత్తం రాష్ట్రమంతటా ఉంది. మైనార్టీ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ఎట్లా తయారయింది అంటే, వారికి రూల్స్ లేవూ, పద్ధతులు లేవు. ఒక్కొక్క దగ్గర ఇద్దరు, ముగ్గురు క్వాజీలను నియమిస్తుంటే, కొన్ని చోట్ల జిల్లా మొత్తానికి ఒకే క్వాజీ అంటున్నారు. అయితే దీని గురించి ఈ హౌజ్‌లో చర్చించవలసిన పని లేదు. నా రిక్వెస్టు ఏమిటంటే ముస్లిం ఎం.ఎల్.ఏ.లను పిలిచి, మినిస్టర్‌గారు ఒక సమావేశం నిర్వహించి మాట్లాడితే సరిపోతుంది.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ : గౌరవ సభ్యులు చెప్పినట్లుగా రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ విస్మరించి ఏ ఒక్క చర్య తీసుకోవడం లేదు. ఎక్కడయితే క్వాజీలు సరిపోవడం లేదో, ఎక్కడయితే జనాభా పెరుగుతున్నదో, ఆ ప్రదేశాల నుండి ముస్లిం ప్రముఖుల నుండి రిప్రజెంటేషన్ వచ్చినపుడల్లా కలెక్టర్లు ద్వారా ప్రపోజల్స్ తెప్పించుకుని అడిషనల్ క్వాజీలను వేయడం జరుగుతోంది. రూల్స్ లేకుండా కాదు. రూల్స్‌కు లోబడే అపాయింట్ చేస్తున్నాము. అంతేకాకుండా ఇప్పుడే గౌ.సభ్యులు చెప్పారు హైకోర్టులో సరిగా కేసుల్ని వాదించడం లేదని.

شہر حیدرآباد میں جو 32 قاضی زون بنائے گئے ہیں اُس پر ہائی کورٹ کا فیصلہ آتے ہی قاضیوں کے تقررات کئے جائیں گے ۔ اسی طریقہ سے ہمارے معزز رکن نے مطالبہ کیا ہے کہ مسلم ارکان کی ایک میٹنگ اس تعلق سے بلائی جائے۔ میں اس سیشن کے ختم ہونے سے قبل ضرور مسلم ایم۔ایل۔ایز کی ایک میٹنگ طلب کرونگا ۔

جناب اسپیکر ۔ جناب پاشاہ قادری صاحب منسٹر صاحب نے جواب دے دیا ہے ۔ آپ دونوں راضی ہونے پر ہم کیا کریں گے ۔

---

## జీ రో అ వ ర్

శ్రీ చిన్నం బాబు రమేష్ (ఎల్లవరం) : అధ్యక్షా, నేను ప్రస్థావించబోయే అంశం పంచాయితీరాజ్ శాఖ మంత్రికి సంబంధించింది. తూర్పు గోదావరి జిల్లా,సామర్లకోట మండలం, జె.మేడపాడు గ్రామ పంచాయితీకి చెందిన పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్ ఇద్దరూ కలిసి అక్కడి ప్రజల్ని నానా అవస్థలకు గురి చేస్తూ, అనేక అవకతవకలకు పాల్పడుతున్నారు.

ఉ.11.00

వీరు నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు జరపకుండా 3 సంవత్సరాల నుంచి ఓటర్ల నమోదు చేయకుండా ఎన్నికలు జరపకుండా ఆటంకపరుస్తున్నారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో 2005-06 వరదలకు నష్టపోయిన రైతుల యొక్క పంటలకు నష్టపరిహారం చెల్లించడంలో అవకతవకలు చేస్తూ చనిపోయిన వాళ్లను తిరిగి బ్రతికించే పరిస్థితులలో సెక్రటరీ, సర్పంచి చేస్తున్నారు. జీవిత ఖైదు అనుభవిస్తున్న వాళ్లకు చెక్కులు మంజూరు చేసి, బ్రతుకున్న వాళ్లు అసలైన భూమిదారులకు ఇవ్వకుండా పంట నష్టపరిహారం ఇవ్వకుండా పంచాయతీలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ పై అధికారులైన ఆర్‌డిఓ, జిల్లా కలెక్టరు చెప్పినా కూడా వారి మాటలు లెక్క చేయకుండా గ్రామంలో రైతులకు ఇబ్బంది కలగజేస్తున్నారు. ఈ విషయమ్మై పంచాయతీరాజ్ మంత్రి గారు తగిన చర్యలు తీసుకోవాలి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : వివరాలు నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ కె. ప్రతాపరెడ్డి (చేర్యాల) : అధ్యక్షా, చేర్యాల నియోజకవర్గం చాలా గ్రామీణ ప్రాంతం. ఇక్కడ పట్టణంలో ఎటువంటి ప్రైవేటు హాస్పిటల్సు లేవు. గత 20 నెలల నుంచి డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. చేర్యాల హాస్పిటల్లో 5 డాక్టరు పోస్టులున్నాయి. వాటిలో 4 పోస్టులు ఖాళీగా ఉండగా, డిఎంహెచ్ఓ 2 పోస్టులను లీన్‌గా చూపిస్తున్నారు. అందువల్ల అవి ఫిలప్ కాకుండా ఖాళీగా ఉన్నాయి. అందువల్ల ఆ 2 పోస్టులలోని లీన్‌ను షిఫ్టు చేసి, రెగ్యులర్ డాక్టర్లను వేయాలి.

చేర్యాల నియోజకవర్గంలో గత 4 సంవత్సరాల నుంచి విష జ్వరాలతో బాధ పడుతున్నారు. అనారోగ్యంతో రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు. రెగ్యులర్ పోస్టులలో గాని, కాంట్రాక్టు పోస్టుల్లో గాని 4 డాక్టర్ల పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నాను. అక్కడ జూనియర్ డాక్టర్సు పని చేస్తున్నారు. కాని ప్రజలకు ఎటువంటి సౌకర్యం కలగడం లేదు. నా నియోజకవర్గంలో చాలా

ఖాళీలు ఉన్నాయి. గత 20 నెలల నుంచి మంత్రి గారు, అధికారుల దృష్టికి తెచ్చాను. కాని ఇంతవరకూ ఖాళీలు మాత్రం పూర్తి కావడం లేదు. నిన్న సుదీర్ఘంగా చెప్పారు అనుభవజ్ఞులైన మినిస్టరు గారు. ప్రజల సమస్యలు తెలిసిన మంత్రి గారు. చాలా చెప్పారు. వేగంగా పోస్టులను ఫిలప్ చేస్తామని అంటున్నారు గాని గత 20 నెలల నుంచి గత అసెంబ్లీలోను, మొన్న కూడా ఇదే విషయం చెప్పారు. రెగ్యులర్‌గా గాని, కాంట్రాక్టు బేసిస్ మీద గాని డాక్టర్సును భర్తీ చేయాలి. మా జిల్లాలోనే కాదు అన్ని చోట్ల వెంటనే డాక్టర్సును భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలి.

అలాగే పాము కాటుకు, కుక్కకాటుకు చాలా హాస్పిటల్సులో మందులు లేవు. అవసరమైన వ్యాక్సిన్‌ను పంపించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వారు చెప్పిన మాట నోట్ చేసుకోవడం జరిగింది. తగు విధంగా చర్య తీసుకుంటాము.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, ఈ రోజు గిరిజనుల సమస్యలను పరిష్కారం చేయాలని, రాష్ట్ర రాజధాని నగరానికి ఏజెన్సీ ప్రాంతాల నుంచి గిరిజనులు వేలాదిమంది తరలివచ్చారు. గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు విద్య, వైద్యం. గిరిజన ప్రాంతాలలో జనాభా రీత్యా 4,194 కోట్లు అయితే గిరిజనుల మౌలిక సదుపాయాలైన విద్య, వైద్యం కల్పిస్తే అన్ని రకాలుగా అభివృద్ధి కావడానికి వీలుంటుంది. కాబట్టి దీనిని పరిష్కరించాలి.

అదే విధంగా గిరిజన చట్టానికి తూట్లు పొడిచే పరిస్థితి వచ్చింది. గిర్‌గ్లాని, పివిఎల్‌ఎన్ మూర్తి నివేదిక ప్రకారం 6 వేల కోట్ల విలువైన గిరిజన భూములు, గిరిజనేతర భూస్వాముల చేతులలో ఉన్నాయి. దీనిని పరిష్కరించాలి.

అట్లాగే గిరిజనుల అటవీ ఉత్పత్తులు తేనె, కొండ చీపుర్లు వంటి వాటికి సరైన గిట్టుబాటు ధరలు లేవు. వాటికి సరైన రేటు ఇవ్వాలని కోరుతున్నాను.

అధ్యక్షా, అనేక సమస్య లున్నాయి. పోలవరంలో నివాసం ఉంటున్న గిరిజనులు ముంపుకు గురయ్యే పరిస్థితి ఉంది. దానికి ప్రత్యామ్నాయాన్ని కనుగొనడానికి నిపుణుల కమిటీ వేయాలని కోరుతున్నాను. పోలవరం పనులు ఆపాలి. అట్లాగే విశాఖ ఏజెన్సీ లో 2 లక్షల ఎకరాల భూమి మునిగిపోతోంది. ఇంకో పక్క విశాఖపట్నం జిల్లా గిరిజనులు లక్షమంది నిరాశ్రయులైనారు బాక్సైటు జిందాల్ కంపెనీతో ఒప్పందం చేసుకున్నందు వల్ల. ఆ ఒప్పందాన్ని రద్దు చేయాలి.

విద్య, వైద్యం, త్రాగునీరు లేని పరిస్థితి ఉంది. ఎండాకాలం వచ్చింది. ఆశ్రమ పాఠశాలల పిల్లల చదువులకు సరైన వసతులు లేవు. వైద్యం లేదు. అనేక మంది రోగాల బారిన విషజ్వరాల బారిన పడుతున్నారు. రాష్ట్ర రాజధానికి వచ్చారు వారందరూ. ప్రభుత్వానికి మెమోరాండం ఇచ్చారు. ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. మంత్రి గారు సరైన పద్ధతిలో స్పందించాలి. గిరిజన ఉద్యోగులు ఉన్నారు. కామన్ మినిమం రూల్సు కావాలంటున్నారు.

ఒక మీటింగు ఏర్పాటు చేయండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకుంటాము.

శ్రీ ఆర్.రవీంద్రకుమార్ (దేవరకొండ) : అధ్యక్షా, ఇది గౌరవ హోం మినిస్టరు గారికి సంబంధించిన విషయం. మెదక్ జిల్లా పోతంశెట్టిపల్లి వద్ద పోలీసులు గిరిజనులపై దాడి చేసి, సిద్దు అనే మూడు నెలల బాలుణ్ణి త్రొక్కిసలాటలో చంపేశారు. దానికి సంబంధించి, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య నిన్న అక్కడకు వెళ్లి పరిశీలించడం జరిగింది. వాస్తవానికి అప్పాజీపల్లి మండలంకు చెందిన 10 గిరిజన కూలీలు చెరుకుతోట పనులు చేసుకోడానికి రోడ్డు పక్కన గుడిసెలు వేసుకుంటే ఒక ఆయిల్ ట్యాంకరు వచ్చి గుద్దడం ద్వారా 2 బండ్లు డ్యామేజి అయిన సందర్భంలో గిరిజనులు ఆ ట్యాంకరును ఆపి, న్యాయం చేయాలన్న సందర్భంలో పోతంశెట్టిపల్లి పోలీసు స్టేషను అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్, పోలీసులు గిరిజనులపై దాడి చేసి, పరారైన మగవాళ్లను, గిరిజన మహిళలను దారుణంగా కొట్టి జుట్టు పట్టుకుని తోపులాటలు, తొక్కిసలాట జరిగితే జెమ్లి, గెన్యా అనే వారి పిల్లవాడు 3 నెలల బాబు చనిపోయాడు. వాళ్లకు సంబంధించిన 2 ఎడ్ల బండ్లు ధ్వంసం అయ్యాయి. ఇలాంటి దారుణానికి పాల్పడిన ఎ.ఎస్.ఐ, పోలీసుల మీద తక్షణమే చర్య తీసుకుని, వారిని సస్పెండు చేసి, ప్రాసిక్యూట్ చేయాలి. చనిపోయిన గిరిజన బాలుడి కుటుంబానికి రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. ఎడ్లబండ్లు ధ్వంసం అయినందున వాటికి రూ.40 వేలు ఖర్చు అవుతుంది. వారికి న్యాయం చేకూర్చే విధంగా ఆ గిరిజన బాలుడి మరణానికి, ఆ దారుణానికి ఒడిగట్టిన ఆ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టరు, పోలీసులపై తగు విధంగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఈ విషయం నిన్ననే నా దృష్టికి వచ్చింది. తగిన చర్యలు తీసుకుంటాము.

ఉ. 11 . 10

جناب مقتداء خان - (SRI MOHD. MUQTADA KHAN) قلعہ گولکنڈہ جو سارے ہندوستان میں مشہور ہے۔ اس قلعہ کو دیکھنے کیلئے ہزاروں لوگ سارے ہندوستان اور بیرون ممالک سے آتے ہیں ۔ اس قلعہ (گولکنڈہ) کے کئی مقامات پر دیواروں پر جھاڑ اُگ گئے ہیں ۔ ان جھاڑوں کی وجہہ سے دیواروں کے ٹوٹنے کا خدشہ لاحق ہے ۔ دیواریں بھی بہت خستہ حال ہوگئی ہیں جن کی فوری مرمت کی ضرورت ہے ۔ قلعہ گولکنڈہ میں ایک کٹورہ حوض ہے جو دنیا کا سب سے بڑا حوض ہے ۔ اس حوض کی یہ حالت کردی گئی ہیکہ محکمہ بلدیہ نے قلعہ گولکنڈہ کے اطراف و اکناف علاقوں کی ڈرینج لائن اس کٹورہ حوض میں ملادیا ہے ۔ جس کی وجہہ سے مچھروں کی کثرت و بہتات ہوگئی ہے ۔قلعہ گولکنڈہ دیکھنے آنےوالوں سے ٹکٹ کے ذریعہ حکومت کو لاکھوں روپیوں کی آمدنی ہو رہی ہے ۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ قلعہ گولکنڈہ کی جودیواریں خستہ حال ہیں فوری اُن کی مرمت کروائی جائے اور کٹورہ حوض سے ڈرینج لائن کو ختم کرتے ہوئے اس کو خوبصورت بنایا جائے کیونکہ قలعہ گولکنڈہ کو دیکھنے کیلئے آنے والے لوگ کٹورہ حوض کو بھی دیکھتے ہیں ۔

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగుచర్యలు తీసుకుంటాము.

శ్రీమతి డి. కె. అరుణ (గద్వాల) : అధ్యక్షా, ఈ రోజు పత్రికలలో మహబూబ్ నగర్ జిల్లలో జరిగిన సంఘటన వచ్చింది. నిన్నటి మహిళా దినోత్సవం నాడు 4 సంవత్సరాలుగా చెర అనుభవిస్తున్న మహిళకు విముక్తి దినోత్సవంగా మారింది అని వచ్చింది. మహబూబ్ నగర్ జిల్లా, ఉత్కూరు మండలంలోని నారాయణపేట రోడ్కు రెండు కిలోమీటర్ల దూరంలో ఒక పౌల్ట్రీఫాం ఉంది. అక్కడ ఉన్న ఇంట్లో మీనాక్షి అలియాస్ షాహినా అనే మహిళ గత నాలుగు సంవత్సరాల నుండి నయీమ్ అనే వ్యక్తి గృహ నిర్బంధంలో ఉంచి అత్యాచారం చేస్తున్నాడు అనే వార్త వెలుగులోకి వచ్చింది. మీనాక్షి, ఆమె భర్త ఒక చికెన్ సెంటర్ను నడిపిస్తున్నారు. నయీమ్ అనే పౌల్ట్రీ యజమానికి బాకీ తీర్చలేదని బలవంతంగా తీసుకుని నాలుగు సంవత్సరాల నుండి గృహ నిర్బంధంలో ఉంచి అత్యాచారం చేస్తున్న విషయం నిన్న కొంతమంది అక్కడ వున్న మహిళా సంఘాల దృష్టికి తెస్తే గ్రామస్థులతో పాటు వారు వెళ్లి చూచారు. పోలీసులకు ఫోన్చేస్తే వారు ఆమెను గృహనిర్బంధం నుండి విడిపించారు. ఆమె రోదిస్తూ చాలా భయపడుతున్నది. ఆ ఇంట్లో తుపాకులు, బాకులు కూడా దొరికాయని తెలిసింది. అటువంటి సంఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే నయీమ్ అనే ఆ పౌల్ట్రీ యజమానిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? చాలా కఠినమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, నేను కఠినమైన చర్యలు తీసుకోడానికి ఏర్పాటు చేస్తున్నాను.

Ms. CHRISTINE LAZARUS (Nominated) : Sir, a few days ago in Deccan Chronicle there was a picture printed on Deaf and Dumb children fighting to save the land at Pedda Amberpet Model School for Deaf and Dumb. This school is situated on 30.00 acres of land and the intake of the school is around 4 to 5 hundred children whereas the strength is only 41 children. The building in which this School is housed is in a dilapidated condition. I request the Government to look into the same and make a detailed enquiry and see some justice is done.

As the Deaf and Dumb institution at Malakpet has been closed, it may be shifted to Pedda Amberpet. This must be definitely taken into consideration. I once again request the Hon'ble Minister through you to look into the matter and make a detailed enquiry.

శ్రీమతి ఎన్ . రాజ్యలక్ష్మి : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను . రెండు మూడు రోజులలో నేనే స్వయంగా వెళ్లి పరిశీలించి నోట్ పంపిస్తాను .

శ్రీ టి . జీవన్ రెడ్డి (మెట్‌పల్లి): అధ్యక్షా, తెలంగాణా ప్రాంతం దురదృష్టం ఏమిటోగానీ గడచిన 4 సంవత్సరాలు అనావృష్టి వలన రైతాంగం పంటలు నష్టపోతే ఈ సంవత్సరం దేవుని దయవలన వర్షాలు బాగాపడి మంచి పంటలు చేతికి వస్తాయని చూస్తున్న సమయంలో నిన్న కాక మొన్న 6, 7 తేదీలలో వడగళ్ల వాన, అకాల వర్షాల మూలాన కరీంనగర్, మెదక్, రంగారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో పంట చేతికి వచ్చే సమయంలో , విత్తనాలు వేయకపోతే అదృష్టం, విత్తనం పెట్టి, పెట్టుబడి పెట్టి చేతికి వచ్చే సమయంలో పంట కోల్పోవడం రైతుకు నష్టాన్ని చేకూరుస్తుంది . మొక్కజొన్న స్టాండింగ్ క్రాప్, విరవడానికి సిద్ధంగా ఉన్నపుడు, మామిడిపూత వర్షాలు లేక గతంలో రాలేదు . ఈ సంవత్సరం పూత వచ్చి, పిందెపెట్టిన సమయంలో మొత్తం పోయింది . వరి , మిర్చి పంటలు కూడా నష్టపోయారు . మా నియోజకవర్గంలోని మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామంలో దళితరైతు గెడ్డం పెద నర్సయ్య పంట పొలంలో ఉన్నపుడు వడగళ్లు పడడం వలన రాళ్ల దెబ్బకు చనిపోయాడు . నిన్న పోస్టుమార్టం చేయించి బాడీ డిస్పోజ్ చేయించాము . తమద్వారా గౌరవ రెవిన్యూ శాఖ మంత్రిగారిని కోరేది వెంటనే సంబంధిత ఎం . ఆర్ . వోల ద్వారా రిపోర్టు తెప్పించుకుని పంటలకు నష్ట పరిహారం ఏ విధంగా ఇస్తున్నారు అనేది చెప్పాలి . మామిడి పంట ఎకరానికి రు . 10 నుండి 20 వేలకు ఆదాయం వస్తుంది . అది పూర్తిగా నష్టపోయారు . ప్రభుత్వం నుండి ఎక్స్‌గ్రేషియా రూపంగా వారికి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను .

శ్రీ ఎన్ . రఘువీరా రెడ్డి : జిల్లా అధికారులకు ఆదేశాలు జారీచేశాము . వివరాలు వచ్చిన వెంటనే తగుచర్యలు తీసుకుంటాము .

శ్రీ పి . శ్రీనివాసులు రెడ్డి (కోవూరు) : అధ్యక్షా, మా నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలోని సంగెం మండలానికి సంబంధించిన యాదగిరి నర్సయ్య అనే గిరిజన కుటుంబం మెదక్ జిల్లా సంగారెడ్డి సమీపంలోని మామిడితోటలోని ఇటుకల బట్టీలో వెంకటేశ్వర రావు అనే వ్యక్తి దగ్గర పనిచేస్తున్నారు . గత 20వ తేదీ రాత్రి వాళ్లు నివసిస్తున్న పూరి గుడిసెకు నిప్పు అంటుకుని యాదగిరి నర్సయ్యతో పాటు ఆయన భార్య, ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు పూర్తిగా కాలిపోయారు . వారిని అందరికీ ఒక క్వాలీస్‌లో వేసుకుని స్వగ్రామం అయిన సంగెం మండలం దువ్వూరు గ్రామానికి పంపితే అక్కడ వున్న గ్రామస్థులు అడ్డుకుని వ్యాన్‌ను ఎటాక్ చేశారు . వెంటనే ఆ గిరిజన కుటుంబాన్ని , జిల్లా కలెక్టరు ఇతర అధికారుల సహాయంతో ప్రభుత్వ ఖర్చుతో ప్రైవేటు హాస్పటల్‌కు తరలించారు . ఆ గిరిజన కుటుంబానికి, వెంకటేశ్వర రావు అనే యజమానికి మధ్య చిన్న తగాదా జరగడం, గిరిజన మైనర్ బాలిక సుబ్బమ్మ అనే అమ్మాయిని ఇటుకల బట్టీ పక్కనే ఉన్న రమేష్ అనే అతను లైంగిక వేధింపులకు గురిచేయడం, అది జరిగిన రెండు రోజులలోనే గుడిసె అంటుకోవడం జరిగింది .
ఉ.11.20

గిరిజన కుటుంబంలో కాలి పోయిన వారిని తరలిస్తున్న సమయంలో మార్గ మధ్యంలో ఒక అబ్బాయి చనిపోయారు. ఈ విషయంపై ఈనాడు పోలీసు యంత్రాంగం ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. తమ ద్వారా హోమ్

శాఖామాత్యులను కోరేదేమంటే, సదరు కుటుంబాన్ని ఆదుకోవాలి. కాలి పోయిన ఆ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా చెల్లించవలసిన అవసరం ఉంది. మానసికంగా ఆ గిరిజనులను వేధింపులకు గురి చేసిన రమేష్ మీద ఎటువంటి చర్యలు తీసుకున్నారు? ఆ గిరిజన కుటుంబంలో ఉన్న వారు అనాథ అయ్యే పరిస్థితి ఉంది. కాబట్టి దీని మీద సమగ్రమైన విచారణ జరిపించాలని గౌరవ మంత్రిగారికి తమ ద్వారా తెలియచేసుకుంటున్నాను.

శ్రీ కె. జానా రెడ్డిః విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## 2006-2007సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెటు) పై

**గ్రాంట్ల కొరకు అభ్యర్థన - ఆరవరోజు**

**అభ్యర్థన నెం. XXX (30) - సహకారం**
**అభ్యర్థన నెం. XXVII (27) - వ్యవసాయం**
**అభ్యర్థన నెం. XXXVIII (38) - పౌర సరఫరాలు**
**అభ్యర్థన నెం. XXVIII (28) - రోషకు సంవర్థనం, మత్స్యాగారాలు**
**(ప్రతిపాదించబడినవి)**

SRI KANNA LAKSHMINARAYANA (MINISTER FOR CO-OPERATION AND TRANSPORT): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.207,80,78,000/- under Demand No. XXX (30) - Co-operation."

SRI N. RAGHUVEERA REDDY (MINISTER FOR AGRICULTURE, HORTICULTURE, FOOD, CIVIL SUPPLIES AND CONSUMER AFFAIRS): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.860,44,80,000/- under Demand No. XXVII (27) - Agriculture."

"That the Government be granted a sum not exceeding Rs.810,94,04,000/- under Demand No. XXXVIII (38) - Civil Supplies Administration."

SRI G. SURYA RAO (MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND WAREHOUSING): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.355,93,89,000/- under Demand No. XXVIII (28) - Animal Husbandry and Fisheries."

MR. SPEAKER: Demands moved. Cut motions deemed to have been moved.

Now Tea Break for ten minutes.

(The House then adjourned at 12.06 Noon)

(టీ విరామానంతరం సభ తిరిగి ఉదయం 11.40ని.లకు సమావేశమైంది. అధ్యక్ష స్థానంలో గౌ.సభాపతి ఉన్నారు)

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్ రెడ్డి :- అధ్యక్షా, నేను తెలంగాణా ప్రాంతంలో మొన్న కురిసిన వడగళ్ల వర్షం సృష్టించిన భీభత్సం గురించి తమరి దృష్టికి తేవాలని అనుకొంటున్నాను. నా నియోజకవర్గంలోని ముడు గ్రామాల్లో పది కిలోల బరువు వరకు ఉన్న వడగళ్లు పడడం జరిగింది. దీని వల్ల 800 ఎకరాల పంట నష్టం జరిగింది. రంగారెడ్డి, నల్గొండ, వరంగల్ నిజామాబాద్, మెదక్ తదితర జిల్లాల్లో ఎక్కువగా వడగళ్ల వర్షం పడింది. రైతులు అప్పులు చేసి రెండవ పంట వేసుకోగా, దానికి పూర్తిస్థాయిలో నష్టం వాటిల్లింది. తెలంగాణా రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురైంది. ఆంధ్రా ప్రాంతంలో తుఫాను వచ్చినా, సునామీ వచ్చినా హుటాహుటిన అధికారులు, ప్రభుత్వం, సి.ఎస్. అక్కడ వెళ్లి పరామర్శించి రావడం జరుగుతూ ఉంటుంది. నష్ట పరిహారం చెల్లించడం కూడా జరుగుతూ ఉంటుంది. మరి తెలంగాణా ప్రాంతంలో ఇంత భీభత్స వాతవరణం వడగళ్ల వాన వల్ల కలిగితే అధికారులు, ప్రభుత్వం ఇంత చిన్న చూపు ఎందుకు చూస్తున్నారని అడుగుతున్నాను. ప్రభుత్వాలే కాకుండా ప్రకృతి కూడా తెలంగాణా ప్రాంతంపై చిన్న చూపు చూస్తోంది. గత 7 సంవత్సరాల నుండి తెలంగాణా కరువుకాటకాల బారిన పడింది. కరువు ఉన్నప్పుడే బాగుండేది, ఏదో ఇంటి పట్టున ఉండేవారమని రైతాంగం అనుకొంటోంది. ఎందుకంటే, నేడు కొద్దో గొప్పో వర్షాలు పడడం వల్ల, పవర్ రీ ఛార్జీ కావడం వల్ల , అప్పులు చేసి రైతాంగం పంటలు వేసుకొన్నారు. నేడు వాటిని కోల్పోయి, ఉరి వేసుకొని

ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి వచ్చింది. మెదక్ జిల్లాకి సంబంధించి, వాతావరణ శాఖ డైరెక్టర్ సూధాకర్ గారు నిన్న మాట్లాడుతూ, మెదక్ జిల్లా ఎత్తుగా ఉన్న ప్రాంతంలో ఉండడం వల్ల అక్కడ వడగళ్ల వర్షాలు ఎక్కువగా పడే అవకాశం ఉందని, చెప్పడం జరిగింది. ఆంధ్రా ప్రాంతంలో తుఫాను వచ్చినప్పుడు నష్టపరిహారం వెంటనే చెల్లిస్తున్న మాదిరిగా, ఇక్కడ కూడా వెంటనే చెల్లించాలి. పోయిన సారి సునామి వచ్చినప్పుడు ఫండ్స్ ఉన్న మత్స్యకారుల హౌసెస్ కోసం డైవర్ట్ చేశారు. కానీ ఇక్కడ ఇవ్వడం లేదు. తెలంగాణాపైనా, తెలంగాణా రైతాంగంపైన ఎందుకింత వివక్ష అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- స్పెషల్ మెన్షన్‌లో మీరు మీ అంశాన్ని చెప్పారు. ఈ రోజు ఉదయం వెంకటరెడ్డి గారు అడ్జర్న్‌మెంట్ మోషన్ దీనిపైనే ఇచ్చారు. I will call the concerned Minister దానిపైన ఏమి చర్య తీసుకొంటారో I will let you know.

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్ రెడ్డి :- పది కిలోల బరువుగల వడగళ్లు పడడం వల్ల రెండు వందల మందికి గాయాలు అయ్యాయి. వారు ఆసుపత్రులపాలైనారు. దీనికి సహాయం చేసే ప్రొవిజన్ లేదని కలెక్టర్ గారు చెపుతున్నారు. ఆయన ఈ వడగళ్లు పడ్డ ప్రాంతాలను కూడా సందర్శించలేదు. గాయపడ్డ ఈ రెండు వందల మందిని ఆదుకొనే ప్రొవిజన్ ఏమైనా ఉందా. అధికారులు పట్టించుకోవడం లేదు. కాబట్టి వారిని ఆదుకొనే ప్రొవిజన్ ఇక్కడ పెట్టగల్గుతామా. ఎకరానికి రూ. 500ల చొప్పున కేటాయిస్తున్నారు. ఆ సొమ్ము రైతులు అకౌంట్స్ ఓపెన్‌చేయడానికి, తిరగడానికి , ఖర్చులకే సరిపోతోంది. కాబట్టి దాన్ని పెంచే అవకాశం ఉందా. వడగళ్ల వల్ల దెబ్బ తగిలిన వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :- అధ్యక్షా, ఈ రెండు జిల్లాలే కాక రాష్ట్రంలో మరి కొన్ని జిల్లాల్లో కూడా ఈ వడగళ్ల వర్షాలు పడ్డమాట వాస్తవం. దీని వల్ల నష్టం వాటిల్లిందని తెలిసింది. జిల్లా కలక్టర్స్‌ని నివేదికని పంపించమని కోరాము. సి.ఆర్.ఎఫ్. నార్మ్స్ లో నష్టపరిహారం రాదు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేదే ఉంది. కొన్ని సందర్భాల్లో జంతువులు చనిపోయినప్పుడు ఏ ఏ జంతువుకి ఎంత ఎంత చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నది ఉంది. నివేదిక వచ్చిన తరువాత వారికి సంబంధించిన పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. దెబ్బలు తగిలిన వారికి కూడా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్స్‌ని ఆదేశించడం జరుగుతుంది.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి) :- అధ్యక్షా, మొన్న 7వ తేదీన తెలంగాణాలోని నాలుగైదు జిల్లాల్లో వడగళ్ల వర్షం పడడం వల్ల ఒకటిన్నర అడుగుల వరకు రాళ్లు పడి పంటలు నాశనమయ్యాయి. మామిడి, మొక్కజొన్న, బత్తాయి, వరి వంటి పంటలు ధ్వంసం అయ్యాయి. వేలాది మేకలు చనిపోయిన పరిస్థితి ఉంది. ఇందుర్తి నియోజకవర్గంలో 20కోట్ల రూపాయల విలువ గల పంట నష్టం జరిగింది. దానికి సంబంధించిన పూర్తి వివరాలను తమరి ద్వారా మంత్రి గార్కి పంపిస్తాను. తక్షణమే చర్యలు తీసుకొవాలని కోరుతున్నాను. నష్టపరిహారం చాలా తక్కువగా ఉంది. ఎకరానికి 500 ఉంది. అది సరిపోదు. ఇప్పుడు పడ్డ వర్షాల వల్ల ఇబ్బందులు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయం నోట్ చేసుకొన్నాను. నష్టపరిహారం ఇచ్చే అవకాశం లేదు. ఇన్‌పుట్ సబ్సిడీరూపంలో ఇస్తాము. గతంలో కూడా అదే సాంప్రదాయం ఉంది. నివేదికలను తెప్పించుకొని తగిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తుంది. అధికారులను కూడా ప్రభుత్వం ఆదేశిస్తుందని తెలియజేస్తున్నాను.

(అంతరాయం )

శ్రీ కె.రాములు:- అధ్యక్షా..

మిస్టర్ స్పీకర్ :- నివేదికలో మెట్‌పల్లి ఉంటే అది కూడా కవర్ అవుతుంది. మీరు కూర్చోండి రాములు గారు. షార్ట్ డిస్కషన్ పై నిన్నటి చర్చ కొనసాగిద్దాము.

## లఘుచర్చ
## శ్రీపాదసాగర్ ప్రాజెక్టు గురించి (కొనసాగింపు)

శ్రీ కె. లింగయ్య :- అధ్యక్షా, నేను చెప్పే మాటలు ఎవరినీ ఉద్దేశించినవి కావుని తమరితో, ముఖ్యమంత్రి గారితో, ప్రతిపక్ష నాయకులతో మనవి చేస్తున్నాను. నేను పుట్టిన గడ్డ, నా తెలంగాణా గోదవరి ఒడ్డు అక్కడ నిర్మాణం చేసిన ఎల్లంపల్లిలో ఏమి జరిగిందో ఈ సభ దృష్టికి, పెద్దలందరి దృష్టికి ఒక చిన్న పాట ద్వారా తీసుకురావాలని అనుకొంటున్నాను.

తలా పులా పారుతుంది గోదారీ
నీ చేను నీ తొలక ఎడారి
రైతన్న నీ బ్రతుకు అమాస్యా

చంద్రబాబునాయుడు చూస్తున్నాడు తమాషా అని.... అని... దయచేసి వినండి. గడచిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో టి.ఆర్.ఎస్. పార్టీ మమేకమై, కాంగ్రెస్ పార్టీ జండా ను మేము వేసుకొని, మా పార్టీ జండాను వారు వేసుకొని, తెలంగాణాకు అన్యాయం చేయవద్దు, తెలంగాణాకి నీరు ఇస్తాము, తెలంగాణాకు ప్రాజెక్టులు ఇస్తాము అని ఎన్నికల్లో చెప్పి 90శాతం తెలంగాణా ప్రజలు కాంగ్రేస్ వెంట ఉండి ముఖ్యమంత్రిని బలపరిచారు.
ఉ.11.50

దాని ఫలితంగా ముఖ్య మంత్రి గారు అధికారంలోకి రాగానే తెలంగాణాలో ఉన్న ప్రాజెక్టులన్నింటినీ రెవ్యూ చేసి మనం పనులు ప్రారంభించాలని, కనీసం రాబోయే 5 సంవత్సరాల వరకూ ఈ ప్రాజెక్టుల్లో నీరు చూపాలన్న సత్సంకల్పంతో ప్రాజెక్టులను ప్రారంభించడం జరిగింది. అయితే ప్రాజెక్టులలో అనేక మైన అవినీతి జరిగిందని నేను గతంలో 28.3.05న గౌరవ ముఖ్యమంత్రి గారికి ఇక్కడ ప్రక్కన ఉన్న పెద్దలు చంద్రబాబు నాయుడు గారు, ఈ సభలో ప్రతిపక్ష నాయకులందరికీ కూడా శ్రీపాద సాగరు ప్రాజెక్టులో ఒక రోజు రాత్రికి రూ.400 కోట్లు ఏ విధంగా ఎస్టిమేషను జరిగిందనే విషయాన్ని నేను నా విజ్ఞాపన పత్రం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి స్వయంగా ఇచ్చాను. అదే విధంగా నేనిచ్చిన లెటర్‌లో ఏ విషయమైతే ఉందో ఒకసారి నేను సభకు చదివి చెబుతానని మనవి చేస్తున్నాను.

Sub: EPC Open Tenders of Irrigation & CAD Department - Tender No.4/2004-05; Date 19-1-2005 - SRIPADA SAGAR PROJECT - STAGE II, Phase 4 - IBM values of the project intentionally changed by the officers concerned-action against the concerned - Reg.

Ref: 1. EPC Open Tender No.4/2004-05; Date: 19-1-2005.

********

With reference to the above subject cited, you are aware that an amount of Rs.1344.50 crores (Internal Bench Mark Values) have been allocated and issued tender notification vide EPC open tender No. 4/2004-05; Date: 19-1-2005 for Sripada Sagar Project - Stage - II, Phase 4, near Yellampalli village Ramagundam mandal in Karimnagar district for project investigation, soil exploration, design, supply,

installation, testing and commissioning of pumping machinery, transformers sub-stations, raising mains including construction of pump house all civil structures, CM & CD works, channels without lining and delivery cistern etc., to develop 2-00 lakhs acres of ayacut duly considering the needs of drinking water for enrouting villages from the said project which has been launched with intention of the Hon'ble Chief Minister of Andhra Pradesh that merely development of 2-00 lakhs acres of ayacut and needs of drinking water in the villages of Telangana area. It is learnt that the Internal Bench Mark (IBM) Values of the project which fixed at Rs.1344-50 crores have been increased to Rs.1725-50 by the officers concerned without cause. Thus, the officers concerned are not responding on par with the Hon'ble Chief Minister, who has a strong aim on reform of irrigation sector in Andhra Pradesh. The officers of the concerned department are not observing the intention of the Government and importance of irrigation sector at present situation.

The Administration and the Government are the two bulls to a cart. Unless both would work in equal manner, it could not achieve the targets. But, the officers of irrigation department are moving quite opposite to the intention of the Government. A detailed enquiry needs to be taken up against the officers concerned who have increased the IBM values of the project from Rs.1344.50 crores to Rs.1725-50 crores without knowledge of the Government.

Therefore, I request the Hon'ble Chief Minister, Government of Andhra Pradesh, Hyderabad kindly to enquire the above matter and take stringent action against the people who are responsible to the above lapses.

అయ్యా, నేను ఆ రోజు ముఖ్యమంత్రి గారికి ఈ పత్రాన్ని ఇచ్చి, విన్నవించుకున్నాను. అదీ కాకుండా దీనితోబాటుగా పెద్దలు మన ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారికి ఇచ్చాను. మీ అధికారులకు ప్రిన్సిపల్ సెక్రటరీకి ఇస్తే ఆయన సింపుల్‌గా చూసి, దానిని పక్కన పెట్టి, సిగరెట్ నోట్లో పెట్టుకున్నారు. గవర్నమెంటు యొక్క అత్యధికమైన అభివృద్ధి విషయంలో ప్రభుత్వం తీసుకుని త్వరితగతిని దీనిని పూర్తి చేయాలనే సదుద్దేశ్యంతో చర్య తీసుకుంటే అధికారుల యొక్క తతంగం ఈ విధంగా ఉంది. ఆ రోజు నేను ఇచ్చిన దరఖాస్తు పరిశీలించి ఉంటే బాగుండేది. హుషారుగాళ్లం. ఏదో అంటారు కదా. 'అకల్‌మందీ హుషారీ క్యాకరే.' నేను దరఖాస్తు పంపేను. తెలుగుదేశం సభ్యులకు ఇచ్చాను. వారు ఆ దరఖాస్తు పెట్టి, కొండంతా లాగేరు. అలా లాగితే ఇప్పటి వరకూ అసలు విషయాలు బయటకు వచ్చాయి. ఆ విషయంలో నేను మీకు ముందే చెబుతున్నాను. ఎందుకంటే తెలంగాణాను బాగు చేయడం కోసమే ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అధికారులు చేసే ప్రయోగాలు ఏ విధంగా ఉన్నాయో సభ దృష్టికి తీసుకు రావాలని నేను ప్రయత్నం చేస్తున్నాను. EPC టెండర్సులో 19-1-2005 శ్రీపాద సాగరు ప్రాజెక్టు స్టేజ్ వన్‌లో 1 లక్షా 36 వేల ఎకరాలకు డిస్ట్రిబ్యూటరీతో సహా ఫీల్డు ఛాంబర్సుతో సహా నీళ్ల అందించడం కోసం EPC టెండర్సు పిలిచారు. ఈ టెండర్సులో ఫార్మట్ బ్యాక్‌సైడ్ ఎజెండా వన్‌లో డి వన్‌లో వర్కు ఉంది. ఈ స్కోప్ ఆఫ్ వర్కు ఉంది. అదేమిటంటే, fabrication, supply and laying of pipelines దీనిలో 1 నుంచి ఏఏ గ్రామాలకు నీళ్లు పోతాయని ఉంది. స్టేజ్ వన్‌లో దానిని ఫిక్సు చేశారు. ఈ గవర్నమెంటు వచ్చేసరికి దానిని ఓపెన్ చేశారు. నేను ఫాల్సు చెప్పడం లేదు. శ్రీపాదసాగరు ప్రాజెక్టు నుండి మోతేవాగు వయా మేడారం ట్యాంకు, 2. మోతే రిజర్వాయరు నుండి పోతారం ట్యాంకు వయా గండాధర ప్రాజెక్టు మరియు మహా సముద్రం. 3. మోతే రిజర్వాయరు నుండి ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా లిఫ్ట్ అండ్ గ్రావిటీ 4. మిడ్ మానేరు నుండి తిమ్మారం వయా వేముల వాడ మరియు మల్రిపల్లి 5. మిడ్ మానేరు నుండి జాట్‌పల్లి వయా కొలనూరు, బవపాయిపేట్ మరియు మూల వాగుతో బాటుగా పాత చెరువులు రీమోడలింగ్ మరియు కొత్త చెరువులు కట్టి, ఫీల్డు ఛానల్‌తో సహా టెండరు నోటీసు ఇచ్చిన తర్వాత లైన్ ఎస్టిమేట్ రూ.9.33 కోట్లు ఖర్చు అయిందని ప్రిన్సిపల్ సెక్రటరీ గారు ప్రభుత్వానికి పరిపాలనా అమోదం కొరకు 1-2-2005న అడెండెం 1 ద్వారా 1.36 లక్షల ఎకరాలకు గాను 2 లక్షల ఎకరాలుగా మార్చారు. స్కోప్ ఆఫ్ వర్కు మార్చారు. అదేమిటంటే, పోతారం ట్యాంక్ అవుట్‌లెట్ వడ్డెడగుట్ట near కొండగట్టు పెట్టడం ద్వారా గండాధర నుండి వేములవాడ, కొడిన్యాల్ నుండి బహుసాయి పేట వయా మల్యాల్ మరియు మల్రిపల్లి 2 లక్షల ఎకరాలుగా మార్చడం with request of local MLA. Addendum 10లో డిస్ట్రిబ్యూటరీ సిస్టంను తీసివేస్తూ 2 లక్షల ఎకరాలకు నీరందించే కార్యక్రమాన్ని నీరు కార్చడం జరిగింది. ఈ 2 లక్షల ఎకరాలకు నీరందించే కార్యక్రమాన్ని తీసుకున్న ప్రభుత్వం వాటిని నిల్వ చేసే

సామర్థ్యం కల ట్యాంకులను గుర్తించకపోవడం శోచనీయం. 2 లక్షల ఎకరాలకు నీరందించే ఈ క్రింది 16 చెరువులలో నిల్వ చేసుకొనుటకు ప్రభుత్వం ప్రయత్నించింది. కాని సత్యానికి దూరంగా ఉండే విధంగా వాటి నిటి నిల్వల సామర్థ్యం ఉంది. ఇవి ఎడెండెం 10 కోరెగండం 34 మరియు 35తో 12-3-2005నాడు ఇంటర్నెట్‌లో ఉంచడం జరిగింది. అయితే 17 చెరువుల యొక్క కెపాసిటీ రమారమి 1.2 టిఎంసి అవుతుంది. కనుక 2 లక్షల ఎకరాలకు ఏ విధంగా నీళ్లు అందివ్వగలరో ప్రభుత్వం ప్రజలకు సభకు తెలియజేయవలసిన బాధ్యత వారికి ఉంది. కండిషన్సుకు సరిపోయే విధంగా అది లేదు. అయినప్పటికీ ఏం చేశారు? 17 చెరువుల కెపాసిటీ తగ్గించడం ద్వారా కాంట్రాక్టరు ఒకరు డైరెక్టుగా రూ.100 కోట్లు పైగా సైడు మిగుల్చుకున్నారు. అక్కడ ఉన్న ఎస్‌ఇ గారు సిఇ గారు, మీ ప్రిన్సిపల్ సెక్రటరీ గారు అందరూ సహకరించడం జరిగింది. ఈ తతంగం అంతా రెండు రోజులలో జరిగింది. 14-3-2005 నాడు కాంట్రాక్టరు టెండర్సు ఫార్ములా ఇంటర్నెట్‌లో సాయంత్రం 3 గంటలకు అప్లయి చేశారు. సబ్మిట్ చేశారు. 15-3-2005 ఐబిఎం ఇంటర్నల్ బెంచి మార్కు విలువ రూ.1344.5 కోట్లుగా కోరెగండం 37లో ఇంటర్నెట్‌లో పెట్టారు. ఈ విషయం అంతా తెలుసుకున్న సదరు కాంట్రాక్టర్సు ముగ్గురు ఉన్నారు. ఈ ముగ్గురూ వర్కు చేయాలనే ప్రయత్నంలో IVRCL, SCW, Navayuga, ఈ మూడు సంస్థల కాంట్రాక్టర్సు ఒకటే. ఎల్లంపల్లి, దుమ్ముగూడెం. దేవాదుల. పంచుకోవడంపై అధికారులతో చేతులు కలిపి ఈ విధంగా ప్రయత్నం చేశారు. మంత్రి గారికి చెందిన ఒకాయన పెద్ద మనిషి ఉన్నారు. ఆయన పేరు లక్ష్మీరాజం గారు. ముఖ్యమంత్రి గారికి తెలుసో తెలియదో గాని, ఆయన అధికారుల మీద, నాయకుల మీద వత్తిడి తెచ్చారు.

మ.12.00

ఢిల్లీ లెవెల్ నాయకులతో ప్రిన్సిపల్ సెక్రటరీగారి మీద అధికారుల మీద ఒత్తిడి తెచ్చి లోడ్ చేసిన ఐబిఎం విలువను తప్పు అని శ్రీ విశ్వేశ్వరరావుగారు ఎస్.ఇ. కోరేగండం 38 ఎస్.ఎల్.నెం .5 మార్చి అదే మొత్తాని 18.3.2005నాడు 1725.5 కోట్లు అని సి.ఐ. ఇండియాకు లేఖద్వారా డైరక్టుగా తెలియచేశారు. ఎవరు సదయ ఎస్.ఇ.గారు? అసలు టెక్నికల్ బిడ్ ఓపెన్ చేశారు. దాంట్లో ముగ్గురు కాంట్రాక్టర్సు టెండర్ కోట్ చేసినట్లు తెలిసింది. కోట్ చేసిన ముగ్గుర్లో టెక్నికల్ ఎవాల్యువేషన్‌లో కొన్ని లోపాలు ఉన్నాయని తెల్సిన ఎస్.ఇ.గారు 24.3.05 ఫైనాన్షియల్ బిడ్ ఆర్ ప్రయిస్ బిడ్ సాయంత్రం 4 గంటలకు మంచిర్యాల ఎస్.ఇ.గారి కార్యలయంలో తెరవవలసి వుండగా ఈ ఎస్.ఇ.గారు ఏమి చేశారు. ఆ బిడ్ డైరక్టుగా హైద్రాబాదు తీసుకొచ్చి హై ద్రాబాదులో ఇంజనీర్ ఇన్ ఛీఫ్ ఆఫీసులోసాయంత్రం 3.30 గంటలకు ఎందుకు తెరవడం జరిగింది. ఏమి లేకపోతే మంచిర్యాలలో టెండరు బ్యాక్సు తెరవవలసి ఉండేది. టెండరు ఇంటర్‌నెట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవలసి వుంది. ఇక్కడ ఎందుకు చేశారు? కొన్ని సందర్భాలలో టెండరు పోస్టుపోన్ లేక ప్రీపోను ఎందుకు చేస్తారు అంటే నేను బేసికల్‌గా కాంట్రాక్టరును కాబట్టి నాకు తెలుసు కాబట్టి చెబుతున్నాను. ఎందుకు చేస్తారు అంటే ఏమనా ఎర్రర్స్ వస్తే రేటు కొటేషన్‌లో కాని లేకపోతే ఇంకా ఏదన్నా చేస్తే కాని ఈయొక్క వేరియేషన్సు వస్తాయని చేస్తారు. ఈ టెండర్సు అక్కడ నుంచి ఇక్కడకు మార్చడానికి కారణం ఏమిటి? ఇటువంటివి ఎక్కడ జరగలేదు. జరగక పోయినా సదరు అధికారి హైద్రాబాదు వచ్చి ఇ –ఎన్–సి. ఆఫీసులో ఇప్పడం ఎంతవరకు సబబు? మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మీకు ఉన్న మంచి పేరును ఈ యొక్క అధికారులు అందరూ ఈ రకంగా చెడ్డపేరు తెస్తున్నారు దయచేసి గమనించవలసిందిగా మీ ద్వారా మనవిచేస్తున్నాను. టెండరు ఓపెన్ చేయడం జరిగింది. టెండరు ఓపెన్ చేసేటప్పుడు ముగ్గురు వ్యక్తులు వుండాలి. ఒకరు ఫైనాన్సుకు సంబంధించిన వ్యక్తి. ఒకరు డిపార్టుమెంటుకు సంబంధించిన వ్యక్తి ఉంటారు. ఒకరు కాంట్రాక్టరు వుంటారు. టెండరు ఓపెన్ చేసిన ఫారాల మీద ముగ్గురు సంతకాలు వుండాలి. ఒక్కరి సంతకం లేదు. టెండరు విప్పి ఎవాల్యువేషన్ కమిటికి పంపారు. ఎవాల్యువేషన్ అయిపోతే ఫైనాన్సుకు పోతుంది. ఆ స్టేజీలో ఏమి జరిగింది ఎ వాల్యుయేషన్ కమిటి అప్రువల్ రాకముందే సదరు కాంట్రాక్టరుకు ఎవార్డు లెటర్ ఇచ్చారు. ఎస్.ఇ.గారికి ఏమి వచ్చిందో ఏమో కాని ఏమి లేకుండానే సదరు కాంట్రాక్టరుకు 31.3.05 నాడు ఎవార్డు లెటరు ఇచ్చారు. మీకు ఫలానా వర్కు మంజూరు అయినది, మీరు వేసిన టెండరు యాక్సెప్టు చేస్తున్నాము అని ఆ రోజు టెండరు వేసిన వ్యక్తి కి ఎవార్డు లెటరు ఇచ్చారు. ఏదైనా ఒక టెండరు పిల్చినప్పుడు లైన్ ఎస్టిమేట్ చేయాలి. అదే విధంగా డిటేల్డు ఎస్టిమేషన్ చేయాలి, టెక్నికల్ శాంక్షన్

తీసుకోవాలి, ఎస్.ఇ. అప్రూవల్‌తీసుకోవాలి, ఇ అండ్‌సి అప్రూవల్ తీసుకోవాలి, ప్రిన్సిపల్ సెక్రటరీ అప్రూవల్ తీసుకోవాలి, ఫైనాన్సు కంకరెన్సు కావాలి, మంత్రి దగ్గరకు పోవాలి, తరువాత ముఖ్యమంత్రిగారి అప్రూవల్ అయిన తరువాత అప్పుడు ఫైనాన్సుకు పోవాలి. ఇది ఏమి లేకుండా ముఖ్యమంత్రిగారి తెలియకుండానే సదరు ఎస్.ఇ.గారు.............

(అంతరాయం)

(శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

శ్రీ టి.జీవన్‌రెడ్డి: అధ్యక్షా, మా మిత్రులు లింగయ్యగారు, తాను స్వయంగా కాంట్రాక్టరును అని, కాంట్రాక్టర్ అనుభవంతోనే మాట్లాడుతున్నాను అని చెప్పారు. ఏ సిస్టమ్‌లో కాంట్రాక్టు చేసినారో తెలియదు. ఇది ఇ - ప్రొక్యూర్‌మెంటు సిస్టమ్. ఇ ప్రొక్యూర్‌మెంటులో మనం అప్‌లోడ్ చేసినా మీరు ఎక్కడ ఓపెన్ చేసినా కాని మారే అవకాశం లేదు. ఇందులో పార్టనర్ ప్రమేయం లేదా డబ్బాలు ఓపెన్ చేసేది ఉండదు. మంచిర్యాలలో పట్టుకొచ్చేది ఉండదు, డబ్బాలు అని సమస్య లేదు. మిత్రులు డబ్బాలు కాంట్రాక్టు చేసి, ఇవాళ ఇ ప్రొక్యూర్‌మెంటు విధానానికి వచ్చిన తరువాత డబ్బాలు ఓపెన్‌చేశారు. కంప్యూటర్ మంచిర్యాలలో కాని హైద్రాబాదులో కాని ఎక్కడ ఓపెన్ చేసిన ఏమి వుంటుంది?

శ్రీ కె.లింగయ్య: అధ్యక్షా, కంప్యూటర్ డౌన్‌లోడు చేసినా అప్‌లోడ్ చేసినా తెలుసు. అని చిన్న పొరపాటు పట్టుకొని మిత్రులు డబ్బాలు ఏదో తెలియదు అంటారు. డాక్యుమెంట్సు అన్ని కంప్యూటర్‌లోడౌన్‌లోడు చేసుకొని తీసుకొచ్చాను. నేను ఎవర్ని అడుక్కురాలేదు. దయచేసి నేను ఎవర్ని విమర్శించడం లేదు. మీరు తెలంగాణా వాళ్లై ఉండి ఇట్లా మాట్లాడితే ఎట్లా సర్, టెక్నికల్ ఎవాల్యుయేషన్ లేకుండా సి.ఇ.గారు అగ్రిమెంటు చేయవద్దు అని చెప్పినప్పటికి కూడా సదరు ఎస్.ఇ.గారు స్టేట్ ఎవే ఆ కాంట్రాక్టరను పిల్చి అగ్రిమెంటు రాత్రి 12 గంటలకు హైద్రాబాదులో ఇ అండ్ సి ఆఫీసులో చేశారు.మీకు తెలియని విషయం కాగితాలు ఎవరైనా చాలెంజి చేయాలంటే మీరు చేయండి. నేను ఈ కాగితాలలోవి రుజువు చేయకపోతే ఈ సభకే రాను. ఈ లోపల సి.ఇ. గారు అగ్రిమెంటు ఆపమని చెప్పారు. చెప్పినప్పటికి ఎస్.ఇ. విశ్వేశ్వరరావు గారు వినకుండా మొబలైజేషన్ అడ్వాన్సు 42 కోట్లరూపాయలు పిఎఒ, నిర్మల్‌గారికి రికమెండు చేశారు. నిర్మల్ లో పిఎఒ డబ్బులతో కూడుకొన్న పని కాబట్టి ఫైనాన్సు అధికారులు ఏమి చేస్తారంటే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఉండాలి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఎన్ని కోట్లకు ఎన్ని కోటు వచ్చింది అనేది డిటేల్డుగా వారి దగ్గర వుంటుంది. స్కోప్ అప్ వర్కులో ఐటమ్ వైజ్, ఏమి ఐటమ్‌లు ఉన్నాయి, ఏమి ఐటమ్‌లు బుక్ అయినాయి, ఏమేమి ఐటమ్‌లు కావాలి ఇవి అన్ని చూసినప్పుడు ఆ పిఎఒ వాళ్లు చెక్ రిలీజ్ చేస్తారు, కాని ఏమి జరిగింది ఇక్కడ. 4 నెలలు ముందే పంపారు బిల్లు , ఈ అడ్వాన్సు ఎప్పుడు పంపారు అంటే 31.3.05 పంపితే పిఎఒ నిర్మల్ వాళ్లు 16.8.05 నాడు 42 కోట్లు వాళ్లు మొబలైజేషన్ అడ్వాన్సు క్రింద రిలీజ్ చేయడం జరిగింది. అయితే ఈ 4 నెలల కాలంలో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కావాలంటే ముఖ్యమంత్రిగారు దయ కావాలి, లేకపోతే చీఫ్ సెక్రటరీ గారి దయకావాలి, అధికారంలోఉన్న అధికారుల దయకావాలి. ఈ అధికారుల వెంబడిబడి మొత్తం అయితే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ తెచ్చుకొని 42 కోట్లు డ్రా చేశారు. సదరు కాంట్రాక్టరుకు 42 కోట్లు ప్లస్ బిల్ నెం .1లో 5 కోట్లు మొత్తం 47 కోట్ల ఇప్పు టివరకు డ్రా చేసిన మొత్తం . జి.ఒ.ఎం .ఎస్. నెం .149 ద్వారా 1757 కోట్లకు మంజూరుకు ఎస్.ఇ. గారికి పంపితే 1688 కోట్ల కు మాత్రమే శాంక్షన్ ఇవ్వడం జరిగింది. మేము ఏమి అంటున్నాము అంటే ఈ దోపిడికి మా తెలంగాణానే దొరికిందా? ఈ ప్రాజెక్టు లేదా అన్ని ప్రాజెక్టుల్లో దొరుకుతుంది . మా ప్రాజెక్టులు ఎస్టిమేట్సులో స్టేట్‌ఎవే 400 కోట్లు ఒకటే రోజున అంటే 22.3.05న పెరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు దయచేసి చూడండి. ఈ సభలో ఉన్న నాయకులందరికి ఈ సమాచారం ఇవ్వడం జరిగింది. అదే విధింగా డిస్ట్రిబ్యూషన్ నీరు స్టోరేజ్ దగ్గర నుంచి పైపులైన్ ద్వారా ఆ యొక్క గ్రామాలకు పోయే పరిస్థితి వుంటే ఆ డిస్ట్రిబ్యూషన్ తీసుకోవడం వల్ల అ పని అంటే టెండరు ఇపిసిలో పెట్టిన పరిస్థితి , ఎస్టిమేటులో జంపు స్టేట్‌వే 400 కోట్లు , డిస్ట్రిబ్యూటర్స్ ఎస్టిమేట్సులో పెట్టి తీసివేసినందుకు 200 కోట్లు, చెరువల కెపాసిటి తగ్గించినందున 100 కోట్లు, మొత్తం 700 కోట్లరూపాయలు

.

మ.12.10

ఇదంతా ముఖ్యమంత్రిగారికి తెలియదు. ప్రభుత్వానికి సంబంధించిన అధికారులు రూ.1000 కోట్ల పనిని రూ.1700 కోట్ల పనిగా చూపించారు. ఇర్రెగ్యులారిటీస్‌చేసిన ప్రభుత్వ అధికారులపైన ఏమైనా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నదా? తెలంగాణామీద మంచి అభిప్రాయం ఉంటే, తెలంగాణాలో మీకు ఇచ్చిన మేన్‌డేటరి ప్రకారం చూస్తే మొత్తం 10 తెలంగాణా జిల్లాలో 9 మందే టి.డి.పి. ఎమ్.ఎల్.ఎ.లు. మిగతా వారు మీరు, మేమే కదా, మన మిత్రపక్షాలే కదా! దయచేసి తెలంగాణా విషయంలో సానుకూలంగా వ్యవహరించాలని మీద్వారా కోరుతున్నాను. మన ముఖ్యమంత్రిగారు అధికారంలోకి రాగానే తెలంగాణా మొత్తం సస్యశ్యామలం చేస్తామని, రాబోయే 5 సంవత్సరాలలో తెలంగాణా ప్రాంతంలోని ఒక్క ఎకరం కూడా ఎండనీయబోమని, అన్నమో రామచంద్రా అననీయకుండా ప్రయత్నం చేస్తామని చెప్పారా, లేదా? పాదయాత్రచేసే సందర్భంలో నా నేరెళ్లలో ఎగువ మానేరుకు నీరిస్తామని చెప్పారు. కాని ఇప్పుడు ఉన్న పరిస్థితులు దానికి వ్యతిరేకంగా ఉన్నాయి. సాగునీటిగురించి సి.ఎమ్.గారు చెబుతుంటే తెలంగాణా ప్రజలు ఆశపడ్డారు, సంతోషపడ్డారు. ప్రజలయొక్క కోరికలను, ఆశలను సాకుగా తీసుకుని ఈవిధంగా ప్రజాధనాన్ని అధికారులు ఈరకంగా కొల్లగొడుతుంటే మనం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటుంటే దీనిని ఏమంటారో మీరే ఆలోచించాలి. ఒక్క ఎల్లంపల్లి ప్రాజెక్టులోనే కాదు తెలంగాణా ప్రాంతంలోని సంగంబండ, భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, శ్రీరాంసాగర్ వరదకాలువ ఇలా అన్ని తెలంగాణా ప్రాజెక్టులలో అవినీతి జరుగుతుంది. రోజూ పత్రికల్లో వస్తోంది. ఇప్పటికే అన్ని రకాలుగా తెలంగాణా నిర్లక్ష్యానికి, వివక్షతకు గురైనది. మా నీరు మాకు దక్కకుండా ఆంధ్రకు తరలించారు. మా ప్రాంతంలోని వివిధ వనరులనుండి రాష్ట్ర ఖజానాకు వస్తున్న నిధులను ఈ ప్రాంత అభివృద్ధికొరకు ఖర్చుచేయకుండా ఆంధ్రకు తరలిస్తున్నారు. ఈ ప్రాంత అభివృద్ధికొరకు కేటాయించబడిన నిధులను కూడా సరిగా ఖర్చుచేయకుండా స్వాహాచేస్తుంటే ఇక ఈ ప్రాంతం ఏరకంగా అభివృద్ధి చెందుతుంది? అవినీతికి కూడా తెలంగాణా ప్రాజెక్టులే కావలసి వచ్చిందా? దయచేసి ఈ అన్ని విషయాలపైన, ఇర్రెగ్యులారిటీస్‌పైన ముఖ్యమంత్రిగారు స్పందించి అవినీతికి పాల్పడ్డ అధికారులపైన, ఈ అవినీతిలో ఎవరికి భాగస్వామ్యం ఉందో మీరు ఇన్‌వెస్టిగేట్ చేయండి, వారిని జుడిషియల్ కస్టడీలోకి తీసుకుని ఇన్‌వెస్టిగేట్ చేయండి. ఇప్పుడున్న అధికారులను వెంటనే తొలగించి మొత్తాన్ని స్ట్రీమ్‌లైన్‌చేసి ప్రజలకు మార్గదర్శకంగా నిలవాలని తెలంగాణా రాష్ట్రసమితి తరపున ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

*శ్రీ తమ్మినేని వీరభద్రం (ఖమ్మం ): అధ్యక్షా, ఎల్లంపల్లి-శ్రీపాదసాగర్ ప్రాజెక్టులో దాదాపు రూ.400 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణలపైన సభలో చర్చిస్తున్నాము. చాలా ముఖ్యమైన విషయం. ఈ విషయంలో ఇప్పటికే లోకాయుక్తవారు కూడా ఫైల్స్ అడిగారని తెలుస్తోంది. పత్రికల్లో చాలా విస్తృతంగా అవినీతి జరిగిందని ఆధారాలతో సహా ప్రత్యేకమైన వార్తలు వస్తున్నాయి. ఇక్కడ మన చర్చను, మన సమాధానాలను, ఆరోపణలను, విమర్శలను, ప్రతివిమర్శలను ప్రజలు గమనిస్తున్నారు. ఇంత ముఖ్యమైన విషయంలో ప్రభుత్వం చాలా బాధ్యతాయుతంగా ఉండటం అవసరమని నేను భావిస్తున్నాను. విమర్శకు ఎప్పుడూ ప్రతి విమర్శ సమాధానం కాదు. విమర్శకు సమాధానం ఉండాలి. ఆ తరువాత మీరు ప్రతివిమర్శ కావాలంటే చేసుకోవచ్చు, వివరణ కోరవచ్చు.

శ్రీ గాదె వెంకటరెడ్డి (బాపట్ల): విమర్శలకు ఆధారాలు ఉండాలి.

శ్రీ తమ్మినేని వీరభద్రం: అవును ఆధారాలు ఉండాలి. విమర్శ చేసేవారిని ఆధారాలు ఏవని అడిగే హక్కు మీకుంది. విమర్శ చేసేవారికి ఆధారాలు చూపించవలసిన బాధ్యత కూడా ఉంది. అయితే ఆధారాలు వివరిస్తున్నప్పుడు ఓపికగా స్పందించవలసిన బాధ్యత కూడా మీపై ఉంది. కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం కాబట్టి మహాత్మాగాంధీగారి కొటేషన్ ఒకటి ప్రస్తావించటం అవసరం. ఇది అవసరమైతే చివరలో ప్రస్తావిద్దామని అనుకున్నాను. కాని వెంకటరెడ్డిగారు ఇప్పుడే ఆ అవసరాన్ని కల్పించారు.

* An asterisk before the name indicates confirmation by the Member

"అవతలి పక్షం ఏమి చెబుతుందో వినటానికి మనం సిద్ధంగా లేకపోతే ప్రజాస్వామ్యం పరిమళించదు. అసహనం అలవాటుగామారితే వాస్తవాన్ని కానక చిక్కుల్లోపడక తప్పదు" అని మహాత్మాగాంధీగారు చెప్పారు. ఇటీవలనే పులిచింతల ప్రాజెక్ట్‌పై పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడు చర్చలు జరిగాయి. ఆ తరువాత సాక్షాత్తు సి.ఎమ్.గారు అక్కడ ఏమీ అవకతవకలు జరగలేదని స్టేట్‌మెంట్ ఇచ్చిన కొద్దిరోజుల్లోనే ఇంజనీర్లతో దర్యాప్తు జరిపించారని, ఆ ఇంజనీర్లు రూ.57 కోట్ల ఎక్సెస్ ఎమౌంట్ ఖర్చుపెట్టారని చెబుతూ రిపోర్ట్ ఇచ్చారని పత్రికల్లో వచ్చింది. ఈ ఎల్లంపల్లి ఫైల్‌తో సహా ఆ రిపోర్ట్ కూడా సభలో ఉంచితే మంచిది. ప్రభుత్వంపైన కక్ష్యతోనో, కోపంతోనో, బురదచల్లాలనే ఆలోచన తోనో, ప్రస్తుత రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టి ఏదో చేయాలనే ఉద్దేశ్యంతో మేము ఈ డిమాండ్ చేయటంలేదు. ఈ ప్రభుత్వాన్ని ఆరోపణలతో గద్దె దించితే ఆ గద్దె ఎక్కే పొజిషన్‌లో కూడా మేము లేము. విమర్శించిన ప్రతివారిని బురదచల్లే కార్యక్రమం చేస్తున్నారని, రాజకీయ ఉద్దేశ్యాలతోచేసే విమర్శలుగా, ప్రాజెక్ట్‌లను అడ్డుకోవటానికి చేసే ప్రయత్నాలుగా భావించటం, ఆ రకంగా కామెంట్స్‌చేయటం మంచి లక్షణం కాదు. పోనీ చంద్రబాబునాయుడుగారు, తెలుగుదేశంపార్టీవారు రాజకీయంగా పాయింట్స్ స్కోర్‌చేయాలనే ఉద్దేశ్యంతో విమర్శలు తక్కువగానో, ఎక్కువగానో చేస్తున్నారని అనుకోవచ్చు. ఆవిధంగా చేశారో, లేదో తర్వాత చూద్దాము. రాజకీయంగా మేము మీకు శత్రువులం కాదు కదా? పైగా కేంద్రంలో మేము మీ ప్రభుత్వాన్ని బలపరుస్తున్నవారము.

శ్రీ ఎస్. విజయరామరాజు: మిత్రులు శత్రువులు అవుతారు, శత్రువులు మిత్రులు అవుతారు.

శ్రీ తమ్మినేని వీరభద్రం: అంటే ఇప్పుడు మీరు శత్రువులని చేస్తారా? ఇప్పుడు మమ్మల్ని శత్రువులుగా చేయాలని శత్రుచర్లగారికి కోరికగా ఉందా? మీరేమైనాగాని రోశయ్యగారు మాత్రం అట్లా లేదని నాకు సిగ్నల్స్ ఇస్తున్నారు, thanks. అందువలన అది రాజకీయ దురుద్దేశ్యంతో చేసే విమర్శ కాదు. ప్రజలపట్ల మనం బాధ్యత వహించాలి. రూ.400 కోట్ల కుంభకోణం జరుగుతోందని ఆరోపణలు వచ్చినప్పుడు స్పష్టంగా వాస్తవాల ఆధారంగా చర్చ జరుపుకోవటం, నిజాల ఆధారంగా చర్చ జరుపుకోవటం, తప్పు ఉంటే ఒప్పుకోవటం, తప్పును సరిచేసుకోవటం తప్పేమి కాదు. తప్పు చేయటం తప్పు కాదు, తప్పును సమర్థించుకోవటం తప్పు. తప్పుచేయటం తప్పు కాదు, తప్పును ఒప్పుకోవటం గొప్పదనం. తప్పు ఒప్పుకుంటే సమాజంలో చులకనకారు. తప్పు ఒప్పుకోవటానికి ధైర్యం కావాలి. అటువంటి ధైర్యవంతులు ఈ సర్కారీవారని భావిస్తున్నాను. అది ఋజువైతేనే, ఋజువుచేయకపోతే మీరు ఒప్పుకోవలసిన అవసరంలేదు. ఇక్కడ ఉన్న సమస్యల్లా, ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లో రూ.935 కోట్ల ఎస్టిమేషన్, రూ.1757 కోట్లకు ఎందువల్ల పెరిగింది?

శ్రీ ఎన్. దివాకరరావు (లక్సెటిపేట): లైన్ ఎస్టిమేట్.

శ్రీ తమ్మినేని వీరభద్రం: తెలుసు సర్, మీ లైన్ అంతా తెలుసు. మంత్రిగారి సమాధానంలో 1,36,000 ఎకరాలకు రూ.935 కోట్లు అని, 2 లక్షల ఎకరాలకు రూ.1725 కోట్లకు పెరిగిందని చెప్పారు. ప్రజల అవసరాలమేరకు, విజ్ఞప్తుల మేరకు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులమేరకు 1,36,000 ఎకరాలనుండి 2 లక్షల ఎకరాలకు పెంచామని, రూ.1,725 కోట్లకు పెరిగిందని చెప్పారు. ఆనాడు రూ.1,344 అనే అంకె లేనే లేదని అన్నారు. అది వచ్చింది కదా, ఐ.బి.ఎమ్. వేల్యూగా కోట్ చేశారంటే by mistake ఎస్.ఇ. అలా చేశారు తప్ప రూ.1,344 ఎస్టిమేషన్ లేనే లేదన్నారు. సరే ఎస్టిమేషన్ ఇప్పుడు ఉందని అంటున్నారు. ఆ విషయానికి తరువాత వస్తాను. ఎస్.ఇ. తప్పుగా కోట్ చేశారని అంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వంయొక్క స్టేట్‌మెంట్‌లో చెప్పారు. 12వ తేదీనే ఎస్.ఇ. రూ.1725 కోట్ల ఎస్టిమేషన్ ఇచ్చాడు, సి.ఇ.కి పంపించాడు, ప్రిన్సిపల్ సెక్రటరీకి పంపించాడు, గవర్నమెంట్‌కు పంపించాడని చెబుతున్నారు.

మ.12.20

దాని కాపీ కూడా ఇచ్చారు. ఇవ్వాళ పత్రికల్లో...... జ్యోతిలో ఒక వార్త వచ్చింది. ఏమనంటే..... ఎస్ ఇ గారు నేను కోర్టుకు వెళతానంటున్నారని. నన్ను పిచ్చోడన్నారు..... ఎక్సెంట్రిక్ అన్నారు..... పనికిమాలినోడన్నారు....... నన్ను అవమానం చేశారు కాబట్టి నేను కోర్టుకి వెళతానన్నట్లుగా. ఆంధ్రజోతి పేపర్లో వచ్చింది కాబట్టి ప్రభుత్వం జ్యోతి పేపర్ మీద కూడా కోర్టుకి వెళుతుందేమో నాకు తెలియదు. కాని ఆయన చెప్పిన విషయాల్లో ఒక మాట వుంది దీనికి సంబంధించి. ఆయన పిచ్చోడా, మంచోడా అనే దానికి నేను పోవడం లేదు. నిజంగానే పిచ్చోడైతే అయి వుండవచ్చు. కాని ఇక్కడ మన చర్చకు సంబంధించి ఒక పాయింట్ వుంది. ఆయన చెప్పింది ఏమిటంటే 12వ తేదీన రు. 1725 కోట్లకు సంబంధించి తాను సంతకం పెట్టానని అంటున్నారు. నేను సంతకం పెట్టాను కాని ఐచ్ఛికంగా పెట్టిన సంతకం కాదు. 12వ తేదీన పెట్టిన సంతకం కాదు. 19వ తేదీన బలవంతంగా నాతో చేయించిన సంతకముని చెబుతున్నారు. ఇది ఎంతవరకు వాస్తవమనేది తెలియాలి. ఇంత పెద్ద ప్రభుత్వం చెబుతున్నది నిజమా లేక ఎస్ ఇ చెబుతున్నది నిజమా అనేది వాదించడానికి నేను సిద్ధంగా లేను. కాని సర్కమ్‌స్టాన్షియల్‌గా చూస్తే కూడా ఏ ఎస్ ఇ అయితే స్వతహాగా రు. 1725 కోట్లకు ఎస్టిమేషన్ తయారు చేసి గవర్నమెంటుకు సమర్పించారో ఆ ఎస్ ఇ మూడు రోజుల తరువాత 15వ తేదీన ఐ బి ఎం వాల్యూ కోట్ చేసేటప్పుడు, ఫీడ్ చేసేటప్పుడు రు. 1344 కోట్లుగా ఎందుకు ఫీడ్ చేస్తారు? ఇందుకు రెండు రకాలుగా చేయవచ్చు. ఒకటి మంత్రి గారు చెప్పినట్లుగా బై మిస్టేక్ రు. 1757 అంకెలు కొట్టబోయి అంకెలు సరిగా రాక కావచ్చు. లేక అంకెలు సరిగా అర్థం చేసుకోలేని స్థితిలో వుండడం వల్ల రు. 1344 కోట్లు అని కొట్టి వుండవచ్చు కంప్యూటర్‌లో. తన అంకె తానే మరచిపోయాడు కాబట్టి తన రిపోర్టునే తాను తప్పుగా చిత్రించాడు కాబట్టి తన తప్పు వెంటనే తెలుసుకొనేవాడు. రెండు రోజులు ఆగి సి ఇ నుంచి, పై నుంచి టెలిఫోనిక్ మెసేజ్ ఇస్తేనో, ఒక సర్క్యులర్ ఇస్తేనో లేక ఒక లెటర్ రాస్తేనో, ఇ ఇ ద్వారానో తెలుసుకునే స్థితిలో ఎందుకు వుంటారు? తన తప్పు తాను తెలుసుకునే వాడు బై మిస్టేక్ అయితే వెంటనే రు. 1344 కోట్లను మార్చివేసి రు. 1725 కోట్లుగా ఫీడ్ చేసేవాడు. ఫీడ్ చేసేదానికి ఒకవేళ కోడ్ తెలియకపోతే ఏదైతే 18వ తేదీన దానిని చేశారో..... సి.బన్. ఇండియా వారికి మెసేజ్ ఇచ్చారో..... ఆ మెసేజ్ తనే వెంటనే ఇంటిమేట్ చేయాలి. అలా చేయలేదు ...... పోనీ ఇతను మరిచిపోతే 17వ తేదీన సి ఇ గారు గుర్తు చేశారు. గుర్తు చేసినప్పుడైనా అప్పటికే ఫీడ్ చేయవలసినరు. 1725 కోట్ల అంకెను మిస్ అయివుంటే కరెక్ట్ చేయగానే ఆ అంకె గుర్తుకు వచ్చేది. వెంటనే ఫీడ్ చేసేవాడు. దానికి కన్‌సల్టెన్సీతో కన్సల్ట్ చేయాల్సిన అవసరం లేదు. తాను ఫస్ట్ మెసేజ్ ఇచ్చినప్పుడు ఆ మెసేజ్‌లో తాను ఫీడ్ చేసినది ఇన్‌కరెక్ట్. మరి కరెక్ట్ ఏమిటి? తెలియదు. ఎవరికి తెలుసు? గాడ్ నోస్....... అంటేకరెక్ట్ ఫిగర్ అప్పటికి లేదన్న మాట. అప్పటికి ఎస్టిమేషన్ లేదన్నమాట. తరువాత కన్‌సల్టెన్సీని కన్‌సల్ట్ చేసిన తరువాత, రు. 1725 కోట్లు అని ఇంటిమేషన్ ఇచ్చిన తరువాత దానిని ఫీడ్ చేశారు. అంటేఎస్ ఇ ఇది బై మిస్టేక్ చేసిన పని అని ఎలా భావిస్తాం? సర్, ఇది బై మిస్టేక్ అనేది కాదు. ఇంకొక కారణం....... అయివుంటే ఆ ఎస్ ఇ ఎస్టిమేషన్ తరువాత చేసి వుండాలి. అప్పటికే రు. 1725 కోట్ల ఎస్టిమేషన్ తాను పెట్టివుంటే ....... ఐడియా వుంటే...... అయినా సరే ఈ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడం కోసం లేకపోతే ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లో పెట్టడం కోసం రు. 1344 కోట్లుగా కోట్ చేస్తే....... అంత రాజద్రోహం చేస్తే..... ఆ ఎస్ ఇ మీద ఎంత కోపం రావాలి సార్ మనకి? మనం వెంటనే యాక్షన్ తీసుకోవాలి. యాక్షన్ తీసుకున్నాం యాక్షన్ తీసుకున్నాం అంటున్నారు కాని ప్రభుత్వం ఇచ్చిన డాక్యుమెంట్‌లో చూస్తే ఎస్ ఇ మీద యాక్షన్ ఎప్పుడు తీసుకున్నారు? మార్చి 15వ తేదీన ఇది జరిగితే మార్చి పోయింది, ఏప్రిల్ పోయింది. సెప్టెంబర్ నెల 26వ తేదీన ముఖ్యమంత్రి గారు జిల్లాలో ప్రాజెక్టులకు సంబంధించిన రెవ్యూ మీటింగ్ జరిపిన సందర్భంగా ఈ ప్రాజెక్టును ఎవరైతే తీసుకున్నారో ఆ నవయుగ కంపెనీకి చెందిన కాంట్రాక్టర్లు అక్కడికి వెళ్లి సి ఎం గారికి కంప్లెయింట్ చేశారు. వారు కంప్లెయింట్ చేయకూడదని నేను అనటం లేదు. ఇబ్బంది వున్నవారెవరైనా సరే సి ఎం గారికి కంప్లెయింట్ ఇవ్వవచ్చు. ఎందుకంటే అందరికీ ఆయనే ముఖ్యమంత్రి కాబట్టి. కాంట్రాక్టర్లు ఆ మీటింగ్‌లో ముఖ్యమంత్రి గారికి తమ ఇబ్బందులు చెప్పుకున్నారు. అగ్రిమెంట్ ఫైనలైజ్ అయ్యింది కాని సైన్డ్ అగ్రిమెంట్ పేపర్స్ కాని, సర్టిఫైడ్ కాపీస్ కాని ఎస్ ఇ గారు మాకు ఇవ్వడం లేదు. ఎస్ ఇ గారు మాకు ఇబ్బందులు పెడుతున్నారని కంప్లెయింట్ చేస్తే......... దాచుకున్నా దాయలేని వాక్యం మీ స్టేట్‌మెంటులోనే వుంది. ఏమనంటే కాంట్రాక్టర్లు రిక్వైర్‌మెంట్స్ పూర్తి చేయలేదని, ఆ పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని. కాంట్రాక్టర్లు నిజంగానే పూర్తి చేయలేదా? అది నేను ఇప్పుడే చెప్పలేను కూడా. కాని కాంట్రాక్టర్ల కంప్లెయింట్

మీద సి ఎం గారు స్పందించి వెంటనే ఎగ్జామిన్ చేయమని చెబితే సి ఎం గారి సెక్రటరి అక్కడికి నోట్ పంపితే ఒక ఎంక్వయిరీ కమిటీ వేసి ఎంక్వయిరీ చేయించారు. యాక్షన్ తీసుకున్నారు. ఎంక్వయిరీలో ఏమి తేలింది సార్? చాలా ఫ్యాక్ట్స్ ఎంక్వయిరీలో తేలాయి. అయితే ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఒకటి రెండు అంశాలు తప్ప దానిలో ఏమీ లేవు. మిగతావన్నీ వారి ఆఫీసు గొడవలు, వారి ముఠా తగాదాలు, సూపరింటెండెంటుకు, ఎస్ ఇ కి వున్న గ్రూపు తగాదాలు, ఆయన ఎక్సెంట్రిక్‌గా చేసిన యాక్షన్స్, చట్టవిరుద్ధంగా ప్రవర్తించిన ప్రవర్తనలు, రకరకాల ఐటెమ్స్ ఆ ఎంక్వయిరీలో బయటపడ్డాయి. సార్, నాకొక డౌట్. ఎస్ ఇ గారి మీద యాక్షన్ తీసుకోవాలని చెప్పిన వాటిలో ఈ ప్రాజెక్టుకు సంబంధించి చేసిన తప్పుల కంటే వాళ్ల ఆఫీసులో జరిగిన పొరపాట్లు, కార్యక్రమాల మీద యాక్షన్ తీసుకున్నారు తప్ప ఇంత పెద్ద తప్పు చేసినా, తాను తయారు చేసిన ఎస్టిమేట్స్ తానే ఉల్లంఘించినా, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టినా, ఐ బి ఎం వాల్యూని ప్రొసీజర్‌కి విరుద్ధంగా పాటించినా ఆయనను ఆరు నెలల తరువాత............ ఏదో అంటారే....... దొంగలు పడిన తరువాత ఆరు నెలలకు ఏవో మొరిగినట్లు ..... ఆయన మీద యాక్షన్ తీసుకున్నారు. అంటే అంత ఘటికుడా అండీ ఆ ఎస్ ఇ గారు? సి ఇ గారిని, ప్రభుత్వాన్ని, అందరినీ లెక్కచేయకుండా వున్నప్పటికీ కూడా ఆరు నెలలపాటు యాక్షన్ లేకుండా ఉండగలిగినంత ఘటికుడా? ఇది అలా భావించడానికి వీలు లేని విషయం ఇది. ఎంక్వయిరీ రిపోర్టులో ఎస్ ఇ ని ట్రాన్స్‌ఫర్ చేయాలని సిఫారసు చేశారు. దాని మీద వేరే యాక్షన్ లేదు. 18 సంవత్సరాల నుండిఅదే ఆఫీసులో పని చేస్తున్న ఆ ఆఫీసు సూపరిటెండెంటును కూడా ట్రాన్స్‌ఫర్ చెయ్యాలని సిఫారసు చేశారు. అతన్ని కూడా ట్రాన్స్‌ఫర్ చేశారా లేదా అన్నది ఆ రిపోర్టులో లేదు. అందువల్ల ఎస్ ఇ తప్పు చేస్తే మనం తప్పు పడదామా? లేక మనం చేసిన తప్పులకు ఎస్ ఇ ని బలి చేద్దామా అనేది కూడా పరిశీలన జరగాలి. ఎస్ ఇ తప్పు చేస్తే ఆయన మీద యాక్షన్ తీసుకునేద్ధతుల్లో క్లియర్‌కట్‌గా వుండాలి. పై ఆఫీసు నుంచి ఆదేశాలు వస్తే నేను మార్చాను. అంటున్నారు. ఒకవేళ పై నుంచి లేఖలు వచ్చిన ప్రకారం ఎస్ ఇ తప్పు చేస్తే కరెక్ట్ చేయమనిక్లియర్‌కట్‌గా చెప్పేవారు. కరెక్ట్ చేయమని అడిగేవారు. ఆ విధంగా కరెక్ట్ చేయమని ఇన్‌స్ట్రక్షన్స్ రాలేదు. కరెక్ట్ చేయమని కూడా అడగలేదు. మాడిఫై ది వాల్యూ అని వచ్చింది. మాడిఫై చేయమనిఅడిగారు. మాడిఫై చేయమని అడిగినట్లు ఈ యన స్పష్టంగా చెబుతున్నారు. ఇప్పుడు పత్రికాముఖంగా కూడా ఆయన చెప్పిన మాట వాస్తవం అయితే 12వ తేదీననే సంతకాలు పెట్టినట్లుగా తనతో 18వ తేదీన సంతకాలు తీసుకున్నారని అయన చెబుతున్నారు కాబట్టి ఈ విధంగా ఇప్పుడు ఈ ఎస్ ఇ ని ఒక బకరాగా తీసుకున్నారు. ఇది సరియైనది కాదు. ఇప్పుడు అది కూడా సరిపోకపోతే కాస్త పెద్ద సైజు బకరా కోసం ప్రయత్నం చేస్తున్నారేమో అనేది నా అనుమానం. నిన్న సి ఎల్ పిమీటింగ్ లో చర్చ జరిగిందని, ఇందులో ఎవరికి బొట్టు పెడతారనే విషయంపై చర్చ జరిగిందని వచ్చింది. నేను ఆ విషయాల గురించి ఇప్పుడే చెప్పదలచుకోలేదు.

మ.12.30

రూ. 1344 కోట్ల ఎస్టిమేషన్ అన్నది అసలు ఉందా, లేదా? రూ. 1344 కోట్ల ఫిగర్ by mistake అన్నపుడు అసలు ఆ ఎస్టిమేషన్ ఫిగర్ ఉండకూడదు. కాని వుంది, ప్రభుత్వం ఇచ్చిన స్టేటుమెంటులో వుంది. 1.36 లక్షల ఎకరాలకు రూ. 1344 కోట్ల ఎస్టిమేషన్స్ వున్నాయని స్పష్టంగా చెప్పారు. తర్వాత ప్రజల విజ్ఞప్తి మేరకు రెండు లక్షల ఎకరాలకు పెంచాం, ఎస్టిమేషన్స్ రూ. 1725 కోట్లకు పెంచామని తర్వాతి స్టేటుమెంటులో చెప్పారు. మొదట మంత్రిగారు సమాధానంలో ఆ మాట లేదు. రూ. 1344 కోట్లను own చేసుకోలేదు, మిస్టేక్ అని దాన్ని కొట్టేసి అవతల పారేశారు. ఈ తేడా ఎందుకు వచ్చిందో మనం గమనించవలసిన అవసరం వుంది. రూ. 1344 కోట్లు 1.36 లక్షల ఎకరాలకు సంబంధించిన ఎస్టిమేషన్ అని చెప్పినపుడు, ప్రతిపక్షం నుంచి దేవేందర్‌గౌడు గారు మాట్లాడుతూ 1.36 లక్షల ఎకరాలకు కాదు, రెండు లక్షల ఎకరాలకు సంబంధించిన ఎస్టిమేట్స్ ఇవి, డీటెయిల్డ్ ఎస్టిమేట్స్ కాపీ మా దగ్గర వుందని చెప్పి హౌస్‌లో చూపిస్తుంటే అధికారపక్షం తడబడిపోతోంది. సిఎం గారి దగ్గరి నుంచి, విప్‌గారి దగ్గర నుంచి మంత్రి లక్ష్మయ్య గారికి మెస్సేజ్ వచ్చింది . వెంటనే లక్ష్మయ్యగారు స్పీకర్‌గారు పర్మిషన్ ఇస్తే లేచారు. ఎంతో మంచి పాయింట్ చెబుతారని ఎదురు చూశాం . ఆయన చెప్పిన పాయింట్ ఏమంటే, సార్ ముందు దేవేందర్‌గౌడ్ గారు ఇచ్చిన కాగితాలు ఏవైతే వున్నాయో వాటికి మా సమాధానం చెప్పాం, ఇప్పుడు కొత్త కాగితాలు తీసుకొస్తున్నారు ఎలా అని అన్నారు. ఇది చిన్న పిల్లల సభ కాదు సార్. వాళ్లు కొన్ని కాగితాలు ఇచ్చారు .

(ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ, సిపిఐ మరియు సిపిఎం పార్టీ సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు.)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఇక్కడ రెండు అంశాలున్నాయి. If it is not answered right away, it is likely that people will believe this. ఎందుకంటే, నేను ఎనిమిదో తేదీన ఈ హౌస్‌లో చాలా స్పష్టంగా చెప్పాను. ఈ హౌస్‌లో రెండు రోజుల నుంచి చూస్తున్నాం . మాదగ్గర కాగితాలున్నాయని చెప్పి వాదించి బయటకు పోయి పత్రికలకు చెప్పి రెండో రోజున వాటిని మీకు ఇచ్చారు. He is telling certain things for which he is unable to produce any evidence at that time, he is quoting out of context అని చెప్పాను. స్పీకర్‌గారికి పేపర్లు అందజేసిన తర్వాత మేము జవాబు చెప్పాం . మేము హౌస్‌లో మొదలే చెప్పాం . వాళ్లు ఇచ్చిన పేపర్లు తప్పని మేము స్టేటుమెంటు ఇచ్చామని చెప్పాం . వారు ఇచ్చిన పేపర్లు బోగస్ అని చెప్పాం . మళ్లీ ఈరోజు మరొక పుస్తకాన్ని తీసుకొచ్చి చూపిస్తున్నారు, మాదగ్గర ఆధారాలున్నాయని చెబుతున్నారు. Sir, he is misleading the House. ఆరో అంతే చేశారు. మాదగ్గర ఆధారాలున్నాయని చెప్పారు. How can ge quote something which he has not produced earlier, he is quoting fabricated evidence, day after tomorrow also he will likely to come here and produce something else. This is done only to make people believe that they are saying right thing అని చెప్పాను. మొదటి రోజున ఇస్తామని చెప్పి ఇవ్వకుండా పత్రికలకు ఇచ్చారు, ప్రచారం చేసుకున్నారు మేము తప్పు చేశామని. రెండో రోజున రాద్ధాంతం చేసిన తర్వాత స్పీకర్ ద్వారా పేపర్లు పంపించారు. ఆ పేపర్లు బోగస్ అని, అవాస్తవమని మేము హౌస్‌లో స్టేటుమెంటు ఇచ్చాం . ఆ తర్వాత మళ్లీ మాట్లాడుతూ మరొక పుస్తకం చూపిస్తున్నారు. ఈవిధంగా రెండోరోజు, మూడో రోజు మరొకటి చూపెడతారేమో ! ఇదంతా ఏమిటి సార్? కావాలంటే మాకు పంపమని చెప్పాం, మేము ఎంక్వైరీ చేయిస్తామన్నాం, ఇది నేను చెప్పింది. దీన్ని మిస్‌కోట్ చేశారు. మిస్‌కోట్ చేసే వాళ్లు చాలా మంది వున్నారు. నేను దాని జోలికి వెళ్లడం లేదు. నిన్న దేవేందర్‌గౌడు గారు మాట్లాడుతూ 1.36 లక్షలకు రూ. 1344.50 కోట్లని పెట్టామని నేను చెప్పలేదని, తర్వాత ఒప్పుకున్నాననే మాటన్నారు. అధ్యక్షా, ఇవి రెండో తారీఖు ప్రొసీడింగ్స్, నా కల్పితం కాదు, నా కవిత్వం కాదు, ఈ హౌస్‌లో నేను మాట్లాడిన తర్వాత రికార్డు చేసిన ప్రొసీడింగ్స్, చూడండి అధ్యక్షా(ప్రొసీడింగ్స్ కాపీని చూపిస్తూ) . 1.36 లక్షలకు రూ. 1757 కోట్లని స్టేటుమెంట్స్, ఎనాలిసిస్, కాంపోనెంట్స్ అని చదివారు. నేను స్పష్టంగా చెప్పాను. 1.36 లక్షలకు అడ్వయిజ్ ఇచ్చిన ఫిగర్ రూ. 1344.50 కోట్లు, రెండు లక్షల ఎకరాలకు అడ్వయిజ్ ఇచ్చిన ఫిగర్ రూ. 1700కోట్లని నేను స్పష్టంగా చెప్పిన మాట ఈ హౌస్‌లో రికార్డు అయింది. నేను చెప్పిన దాన్ని మిస్‌కోట్ చేస్తే ఇక నేనేమి చేయాలి అధ్యక్షా?

(ఈసందర్భంగా తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని టిడిపి సభ్యులు ఛైర్మన్‌ను కోరుతున్నారు. )

ఛైర్మన్ : మీకు అవకాశం ఇవ్వవలసినపుడు ఇస్తాను. ఇప్పుడు కాదు. మీరు మధ్య మధ్యలో లేచి ఎవరు పడితే వాళ్లు మాట్లాడుతామంటే ఎలా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేము ఇచ్చిన పేపర్లు బోగస్ అని, తప్పని అంటున్నారు, మంత్రిగారు మాట్లాడారు కాబట్టి మాకు కూడా అవకాశం ఇవ్వండి సార్.

శ్రీ పి. కేశవ్ : మధ్యలో మంత్రిగారికి అవకాశం ఇచ్చి మమ్మల్ని తిట్టిస్తారా సార్? మాకు ఎందుకు అవకాశం ఇవ్వరు?

ఛైర్మన్ : మీరు మాట్లాడడానికి అవకాశం వస్తుంది. మీరు ఎన్నన్నా నేను మాత్రం ఇప్పుడు అవకాశం ఇవ్వను. దేనికైనా సమయం, సందర్భం ఉంటుంది. వీరభద్రంగారు మాట్లాడుతూ ఏదో కోట్ చేశారు, దానికి మంత్రిగారు రిప్లై ఇచ్చారు. మీకేదైనా వుంటే తర్వాత సమయం ఇస్తాను. మధ్యలో లేచి మాట్లాడితే ఎలా?

శ్రీ ఇ. దయాకర్‌రావు : సార్, మాకు కూడా అవకాశం ఇవ్వండి, మధ్యలో మంత్రిగారు మాట్లాడారు కదా .

ఛైర్మన్ : వీరభద్రంగారు మాట్లాడుతూ, మినిస్టర్‌గారు పొరపాటు మాట్లాడారని అన్నారు. నేను మాట్లాడింది ఇదీ అని మంత్రిగారు చెప్పారు. మధ్యలో మీకేమి సంబంధం చెప్పండి. మీకు తర్వాత టైము ఇస్తాను. అసెంబ్లీలో ఎప్పుడు పడితే అప్పుడు లేచి మాట్లాడితే ఎలా? మీరు అడిగినప్పుడెల్లా సమయం ఇవ్వడానికి నేను ఇక్కడ లేను. తర్వాత ఇస్తానని చెప్పాను కదా, దయచేసి కూర్చోండి.

శ్రీ తమ్మినేని వీరభద్రం : సార్, మంత్రిగారు మాట్లాడుతూ నేను ప్రస్తావించిన అంశాన్నే చెప్పారు. ఆయన చెప్పిన కొత్త విషయాలేమీ లేవు, పాత విషయాలు మాత్రమే చెప్పారు. నేనంటున్న పాయింట్ ఏమంటే – ఒక సభ్యుడు హౌస్‌లో లేవనెత్తిన ప్రశ్నకు లేదా సందేహానికి, తాను కోట్ చేసిన పేపర్‌కు సంబంధించి, మేము నిన్న ఇచ్చిన పేపర్ల వరకు సమాధానం ఇచ్చాం, మళ్లీ కొత్త పేపర్లు తెస్తే ఎలా అని మంత్రిగారు అన్నారని అన్నాను. ఆ కంటిన్యుయేషన్ వినలేదు మంత్రిగారు, తనకు తోచిన సమాధానమే చెప్పారు. నా పాయింట్ ఏమంటే – దేవేందర్‌గౌడ్ గారి ప్రశ్నలకు లక్ష్మయ్య గారి సమాధానం, లక్ష్మయ్య గారికి దేవేందర్ గౌడు గారి ప్రశ్నలు – ఇదేనా సభ . సిఎం గారు సభలో ఒక ప్రకటన చేశారు . ఏమంటే – రెండు రోజుల్లో మేము సభ ముందుకు వస్తున్నామని. దాని ప్రకారం సభలో స్టేటుమెంటు పెట్టారు. ఆ స్టేటుమెంటుపై చర్చ జరుగుతోంది. ఒకసారి స్టేటుమెంటు సభ లోకి వచ్చిన తర్వాత, లేదా దేవేందర్‌గౌడు గారి ప్రశ్న గాని, ఆయన ప్రవేశపెట్టిన కాగితాలు సభలోకి వచ్చిన తర్వాత వాటన్నింటినీ సభ own చేసుకుంటుంది. అప్పుడది దేవేందర్‌గౌడు గారి సొత్తూ కాదు, పొన్నాల లక్ష్మయ్యగారి సొత్తూ కాదు.

మ.12.40

దయచేసి క్షమించాలి. మేము మాట్లాడిన దానికి ఆన్ బిహాఫ్ హాఫ్ ది గవర్నమెంట్ మీ దగ్గర ఉన్న ఇన్ఫర్మేషన్‌తో సమాధానం చెప్పండి. వారు కాగితాలు పెట్టారు. మీరు కాగితాలు పెట్టమని చెప్పడం ఏమిటి?..........

(అంతరాయం)

SRI N KIRAN KUMAR REDDY (Vyalpadu) : Sir, I am on a point of Order.

CHAIRMAN: What is your Point of Order ?

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి: I am referring to Page No.973 of Kaul and Shakdhar Book. I hope that my learned friend will observed this point. It says " If any Member quotes from a paper of a document, whether public or private, he may be asked to lay it on the Table. Before laying it on the table, the Member has to submit that paper or document to the Speaker for perusal and it is treated as Paper Laid on the Table only after the Speaker has accorded the necessary permission. " రెండు, మూడు రోజుల ముందు కొన్ని పేపర్సు ఇచ్చి వీటిని ఎగ్జామిన్ చేయమని ఇచ్చారు. నిన్న దేవేందర్‌గౌడ్‌గారు కోట్ చేసింది ఏమిటంటే వేరే బుక్ నుండి కోట్ చేస్తున్నారు. దటీజ్ ది ఎగ్జాక్ట్ పాయింట్, ఆయన మాకు ఇచ్చి ఇది కూడా వెరిఫై చేయండని ఇచ్చిన తరువాత మరల కోట్ చేస్తున్నారు. ఏ బుక్ నుండి కోట్ చేస్తున్నారో తెలవకుండా ....how can the Government answer ? కాపీ ఇచ్చి మీరు రిప్లై చేయమంటే బాగుంటుంది. గవర్నమెంట్‌కు ఇచ్చి అడిగితే బాగుంటుంది.

శ్రీ పి. కేశవ్: సర్, దానితోపాటు కొంచెం ఎక్స్‌టెన్షన్‌కు వెళుతున్నాను. సభ్యులు ఇచ్చిన అభిప్రాయాల గురించి ప్రస్తావించేటువంటి దానికి రూల్297 పేజి118. Sir it says " If an answer to a question or during debate a Minister discloses the advice or opinion given to him by any officer of the Government or by any other person or authority he shall ordinarily lay the relevant document or parts of document containing that

opinion or advice or summary thereof on the Table." మేము ఇన్ని రోజులుగా ఏమి అడుగుతున్నాము. మీరు చెబుతున్న వాటికి సాక్ష్యాధారాలు పెట్టాలని కోరుతున్నాము. పెట్టాలని ఉంది. దీని మీద రూలింగ్ ఇవ్వండి. ఆ మంత్రిగారు డాక్యుమెంట్సు పెడతారా, లేదా?

(అంతరాయం)

శ్రీ తమ్మినేని వీరభద్రం: దీనికి ఇంత పాండిత్యం, చర్చ అక్కరలేదు. కామన్‌సెన్సు చాలు. ఒకసారి ఒక చర్చ జరుగుతున్నప్పుడు మాకు నిన్న కాగితాలతో సమాధానం చెప్పాము, స్టేట్‌మెంట్ ఇచ్చాము, మరల కొత్తగా దీనిని తెస్తే ఎలా అని మంత్రిగారు అన్నారు. ఛీఫ్ విప్‌గారు కోట్ చేయమని చెబుతున్న దానిని ఇప్పుడు కోట్ చేయాలని అడుగుతున్నారు. అది ఏమి కాగితమని మంత్రిగారు అడుగుతున్నారు. కొత్త కాగితం తెస్తే ఎలా? మీరింత గట్టిగా పట్టుకుంటే ఎలా అన్నట్లు ఉంది. అది సరైంది కాదు. వారు ఏ పేపర్ అయినా తేనివ్వండి. దేవాదులకు సంబంధించి రేపు చంద్రబాబుగారిని జైలులో పెట్టండి. హర్షించే వారిలో, చప్పట్లు కొట్టే వారిలో నేను మొదట ఉంటాను. ఆయన ప్రభుత్వం ఉన్నప్పుడు , ఆ తప్పులను ఎండకట్టిన వాళ్లం మేము. బయట పెట్టిన వాళ్లం మేము. మీ కంటే మేము ఎక్కువ పోరాడాము. గెలిచింది మీరు కావచ్చు. కాని తెలుగుదేశం పార్టీని ఓడించింది మేము. గర్వంగా చెబుతున్నాము. ఎందుకంటే మేము చేసిన రాజకీయ పోరాటాల వల్ల . మీరు తెలుగుదేశం పార్టీ అవినీతిని బయట పెడితే , ఎవరి అవినీతి అయినా ప్రజల సొమ్ము జాగ్రత్తగా చూడడం మన కర్తవ్యం . పులిచింతల అవినీతి అయినా, ఎల్లంపల్లి అవినీతి అయినా, దేవాదుల అవినీతి అయినా, శ్రీశైలం అవినీతి అయినా ఎక్కడ ఏ ప్రాజెక్టులో అయినా అవినీతి జరిగితే ఆ పత్రాలు సభలో పెట్టి చర్చించండి. తప్పుంటే టెండర్సును రద్దు చేయండి. ఎవరైనా ఇప్పటికే తిని ఉంటే కక్కించండి. దానికి మేము సమర్థిస్తాము. దానికి పేరు పేరు ఉద్దేశాలు ఆపాదించవలసిన అవసరం లేదు. రు.1344 కోట్లు 1లక్షా36వేల ఎకరాలకు ఎస్టిమేషన్ అని చెప్పి మంత్రిగారు చెబుతున్నారు. అది రెండు లక్షలకు అని డీటెయిల్డు ఎస్టిమేట్సు కాపీతో సహా, సంతకాలతో సహా ఉంది. దీనికేమి సమాధానం చెబుతారు? ఒక పేజి అంటే, ఒకఅంకె అంటే ఎస్.ఇ. అయినా, సి.ఇ. అయినా మిస్‌కోట్ చేస్తారు. కాని వంద పేజీలుంటే డీటెయిల్డు ఎస్టిమేషన్‌లో అంతా రాంగా? అందరి సంతకాలు రాంగా? అవి క్లియర్‌గా ఉంటే రు.1344 కోట్లు అనేది లక్షా36వేల ఎకరాలకే అని చెప్పడం సరైంది కాదు. క్లియర్‌గా 2 లక్షల ఎకరాలకు రు.1344 కోట్లు అని మెన్షన్ చే సి కావాలని రు.1757 కోట్లకు దానిని మార్చారు. ఎందుకు మార్చారు? ఉద్దేశ్యమేమిటి? స్పష్టంగా కనపడుతున్న విషయం . నాకు రాత్రి వరకు అర్థం కాలేదు. పొద్దున ఒక పత్రికలో ఒక వర్షన్ వచ్చింది. అది కరెక్టా, కాదా అనేది సభ పరిశీలించాలి. ఎక్స్‌పర్ట్స్‌తో, ఇంజనీర్సుతో కన్‌సల్ట్ చేసి వారి అభిప్రాయం చెప్పాలి. ఇపిసి సిస్టమ్ ప్రకారం ఒకసారి టెక్నికల్ బిడ్ ఓపెన్ చేసిన తరువాత IBM వాల్యూ feed చేస్తారు అంతకుముందు టెండర్సులో ఈ వాల్యూ కంటే ఐదు శాతం కంటే మించి ఉంటే చెల్లవు. దానిలో లీస్ట్ కోట్ చేసిన వారిని సెలెక్ట్ చేసి, వారు ఐదు శాతం కంటే లోపు తగ్గించడానికి సిద్ధమైతే దానిని ఆ టెండర్‌ను ఫైనల్ చేయవచ్చు. ఈ నిబంధనల ప్రకారం చూస్తే టెక్నికల్ బిడ్ ఓపెన్ చేసిన తరువాత ఐబిఎమ్ వాల్యూ ఫిక్స్ చేశారు. రు.1344 కోట్లు అని రు.1757 కోట్లకు నవయుగ కన్‌స్ట్రక్షన్సు వారు కోట్ చేశారు. ఆ ప్రకారం చూస్తే ఆ టెండర్ రద్దు అవుతుంది. లేదంటే దానిని తగ్గించాలి. లేదా ఐబిఎమ్ వాల్యూ పెంచాలి. ఈ రెండు మార్గాలలో రెండవ మార్గం ఎంచుకున్నారని కథనం . ఇది వాస్తవం అనడానికి ఆధారాలు కనబడుతున్నాయి. ఇది కరెక్టుగా అర్థం కావాలంటే అఫీషియల్ ఫైల్ స్పీకర్ ముందు, సభ ముందు ఉంచితే తప్పనిసరిగా వాస్తవాలు బయటకు వస్తాయి. తప్పు లేకపోతే శభాష్ అని ఈ గవర్నమెంట్‌లో తప్పు లేదని మేము చెబుతాము. ఉన్న ఫైలు పెట్టడానికి అభ్యంతరమేమి లేదని భావిస్తున్నాను. వాదన కోసం లక్షా 36 వేల ఎకరాలకు రు.1344 కోట్లు 2 లక్షలకు రు.1757 కోట్లు అనుకున్నా 2 లక్షల ఎకరాలకు పెరిగింది కాబట్టి ఈ ఎస్టిమేషన్ పెరిగిందని అంటున్నారు. ఎకరాలు పెరిగితే ఆటోమ్యాటిక్‌గా డబ్బు పెరగదు. వాటితోపాటు పైప్సు లెంగ్త్, ట్యాంక్సు సైజు, ట్యాంకుల కెపాసిటీ, వాడిన స్టీలు మందము, ఇంకా రకరకాల ఐటెమ్స్ మెటీరియల్ రూపంలో సర్వీసు రూపంలో ఎక్కువ అయితే అప్పుడు డబ్బులు కూడా పెరుగుతాయి. ఈ రెండు ఎస్టిమేట్సులో చూస్తే పైపులు, స్టీలు మందం, స్టీలు రేటు, ట్యాంక్సు, ట్యాంక్సు కెపాసిటీ ఏవీ కూడా పెరిగినట్లు వ్రాయలేదు. 16 ట్యాంక్సు ఉన్నాయి.

ఈ 16 ట్యాంకులకు 1.2 టిఎమ్‌సి కెపాసిటీ లక్షా97 వేల ఎకరాల ఆయకట్టు 1.2 టిఎమ్‌సి నిల్వ కెపాసిటి. దీనికి 8కోట్ల30 లక్షలు ఎస్టిమేషన్‌లో కోట్ చేస్తే సేమ్ కెపాసిటీ ఉన్న ట్యాంక్సు 86 కోట్ల 54 లక్షలకు రు.1757 కోట్లు ఎస్టిమేషన్‌లో ఉంది. ఇది ఎలా సమర్థించుకుంటారు? కాని స్పష్టంగా ఈ అంకెలను చూస్తే ఆ ఎస్టిమేషన్‌లో వివరంగా ఉంది.
మ. 12.50

డిస్క్రిప్షన్‌లో తేడా లేదు, ప్రైస్‌లో తేడా లేదు, రూపాయిల స్థానంలో మార్పు తప్ప మిగతాదేది తేడా లేదు. యాజిటీస్ ప్రింట్ చేశారు. ఆఖరికి ఆయకట్టు ఏరియా మ్యాప్ కూడా అంతే. 1344 కోట్ల రూపాయల మ్యాప్ ఏదైతే ఉందో, 1750 కోట్ల రూపాయల మ్యాప్ కూడా సేమ్. అదే మ్యాప్ తీసుకొచ్చి పెట్టి, పైపులు, ట్యాంక్స్ ఇక్కడ తీసుకొచ్చి పెట్టి 1344 కోట్ల రూపాయలను 1755 కోట్ల రూపాయలు చేస్తే ఎలా? కాబట్టి స్పష్టంగా అవకతవకలు జరిగాయి, గోల్‌మాల్ జరిగిందని రుజువు అవుతుంది. దీంట్లో కొన్ని డీటెయిల్స్ ఉన్నాయి. పైప్ లైన్స్ ఎంత పెట్టారు, ఎంత మార్చారు అనే వివరాల జోలికి నేను పోదలచుకోలేదు. ఎందుకంటే, ఫైల్స్ పెడతారు కాబట్టి. తప్పకుండా ఆ ఫైల్స్‌లో మనం చూద్దాము. ఈ విషయాలు కరెక్ట్‌గా అర్థం కావాలంటే ఫైల్స్ పెట్టడం అవసరమని డిమాండ్ చేస్తున్నాము. ఈ మాట అంటే, సమాచార హక్కు చట్టం ఉంది, ఈ సమాచారం పొందడానికి ఎవరైనా అప్లికేషన్ పెట్టుకోవచ్చు ఫైల్ పొందవచ్చని చెబుతున్నారు. చట్టసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి ముఖ్యమైన నాయకులు, చట్టసభలో రూల్స్, రెగ్యులేషన్స్ బాగా తెలిసిన వాళ్లు, లెజిస్లేచర్ మంత్రి గారు యిలా చెప్పడం చాలా విచారకం. ఇంక సభ ఎందుకు సార్? రోజూ ప్రశ్నలు వేస్తున్నాము, మంత్రి గారు సమాధానం చెబుతున్నారు. రేపటి నుండి మంత్రులు ఒక మాట చెప్పాలి, ఏమనంటే, సమాచార హక్కుల చట్టం ప్రకారం మీరు అప్లికేషన్ పెట్టుకోండి అన్నీ దొరుకుతాయి. మీకింక ఇక్కడేమి ప్రశ్నలు అవసరం లేదు. ప్రశ్నలు అడగొద్దు, వివరణ అడగొద్దు, స్టేట్‌మెంట్ అడగొద్దు అంటే ఇంక ఎం.ఎల్.ఏ ఎందుకు? ప్రజలు ఎన్నుకున్న ఎం.ఎల్.ఏ గవర్నమెంటును ఏ వివరం అడిగితే అది, ఏ సమాచారం అడిగితే అది, ఏ ఫైల్ అడిగితే అది పెట్టాలి. ఆ రకంగా నిష్పాక్షికత రుజువు చేసుక్కోలి, పారదర్శకత రుజువు చేసుకోవాలని అంటున్నాను.

ప్రజాస్వామ్య స్పిరిట్ అదే, నిజాయితీకి ఉన్న స్పిరిట్ కూడా అదే. ఈ రెండు స్పిరిట్స్ కరువు అయిన తరువాత శాసనసభలో ఎం.ఎల్.ఏలు ఎందుకు? సమాచార హక్కుల చట్టాన్ని మిస్‌కోట్ చేస్తున్నారు. ఎన్నికైన ఎం.ఎల్.ఏకు, ఎం.పికి మాత్రమే కాదు, ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులకే కాదు, సాధారణ ప్రజలకు కూడా సమాచారం అందుబాటులోకి తీసుకురావాలనే సదుద్దేశంతో తీసుకొచ్చిన సమాచార హక్కుల చట్టాన్ని ఇక్కడ అవసరం కొద్దీ ఈ రకంగా వ్యాఖ్యలు చేసి, ఈ రకంగా వక్రీకరించడం అనేది చాలా విచారకరం. అట్లాగే, పత్రికలలో వచ్చింది సార్ రఘువీరారెడ్డి గారు అన్నారని, ఆయన అన్నారో లేదో తెలియదు కాని, అన్నారనుకుందాము. మేము ఇంత గట్టిగా మాట్లాడితే టి.డి.పి ఉచ్చులో పడ్డామంట! రోశయ్య గారు పెద్దలు, ఆయన నింపాదిగా మాట్లాడుతారు, బ్యాలెన్స్‌డ్‌గా మాట్లాడుతారని విన్నాను. బ్యాలెన్స్‌డ్‌గా కనబడతారు కాని కొన్ని కొన్ని చోట్ల చిన్న పిల్లవాడి లాగ చర్యలు ఉంటాయని బాధాకరంగా చెబుతున్నాను. మిగతా పక్షాల్ని టి.టి.డి ఉసిగొల్పుతుంది, మాట్లాడండి, మాట్లాడండి అంటున్నారని చెప్పి చేతులూపుతున్నారు. మేము ఎలా కనబడుతున్నాము సార్?

ఛైర్మన్: మీరు వీరభద్రం లాగే కనబడుతున్నారు.

శ్రీ కె. రోశయ్య: వీరభద్రం గారు! ఇందాక ఒక మాట అన్నారు కదా, ఆ ఒక్క మాటను దయచేసి మళ్లీ రిపీట్ చెయ్యండి.

శ్రీ తమ్మినేని వీరభద్రం: సారాంశంలో రఘువీరా రెడ్డి గారు గాని మీరు (శ్రీ కె. రోశయ్య) గాని సి.పి.ఐ, సి.పి.ఐ(యం) , యం.ఐ.యం పక్షాలు ఏవైతే ఉన్నాయో గత ఎన్నికలలో కాంగ్రెస్‌తో చెలిమి చేసి తెలుగుదేశం పార్టీని ఓడించడానికి అందరం కలిసి

ప్రయత్నం చేశాము, మీ మిత్రపక్షాలుగా భావిస్తున్నారు కాబట్టి, ఇలాంటి మిత్రపక్షాలు టి.డి.పి లేవనెత్తిన సమస్య మీద, వారితో చేతులు కలపడం లాగ మీరు భావిస్తున్నారు. ఆ రీతిగా కామెంట్స్ చేశారనేది, నేనన్న మాట సారంశం. అలా అనకపోతే .....

SRI K. ROSAIAH: I am very sorry. అలా ఎవరైనా కోట్ చేసి నేను అన్నట్లుగా రాసి ఉంటే, అంతకంటే నీఛమైన ప్రవృత్తి మరొకటి లేదు. నా నోటి వెంట అలాంటి పదం రాలేదు, రాబోదు కూడా. వీరభద్రం గారు ! నేను అనేకసార్లు మీతో, నరసింహయ్య గారితో మిగతా స్నేహితులతో చెప్పాను. మనందరం కలిసి ప్రజలకు కొన్ని వాగ్ధానాలు చేసి ఎన్నికలలో పోటీ చేశాము. మిమ్మల్ని నేను మిత్రపక్షాలుగానే చూస్తున్నాను తప్ప శత్రువులు లాగ చూడడం లేదనే మాట అనేకసార్లు చెప్పాను. నా ధోరణి అది. శత్రువులు కాదు మిత్రులు అని నేనంటుంటే, ఇవి ఒక వేళ చిన్నపిల్లల చేష్టలు అని మీరనుకుంటే, మీకే వదిలిపెడుతున్నాను, నేనేమి కామెంట్ చెయ్యను.

శ్రీ తమ్మినేని వీరభద్రం: అధ్యక్షా, మేము ఉచ్చులో పడుతున్నాం అని అంటున్నారు. మీ సంధానకర్తలు రాయభారాలు నడిపినట్లుగా వార్తలు వచ్చాయి, సి.పి.ఐ(యం)కు మాత్రమే ఫైల్ చూపిస్తాము, మిగతా వారికి చూపించమని, దానిని మేము రిజక్ట్ చేసినట్లుగా వచ్చాయి. మేము ఉచ్చులో పడుతున్నామని మీరంటున్నారే, మరి ఇది మీరు మాకు వేసిన ఉచ్చా? టి.డి.పి హయాంలో పనికి ఆహార పథకం అవినీతిని బయటకు లాగడానికి మేము ప్రయత్నించినప్పుడు ఈ సభలో రాజశేఖర రెడ్డి గారు ఆనాడు ప్రతిపక్షనాయకులుగా ఉన్నారు, మా నాయకుడు నోముల నర్సింహయ్య గారు ఆనాడు నాయకుడిగానే ఉన్నాడు. అందరూ కలిసి పనికి ఆహార పథకం మీద ఫైట్ చేశాము, కొంత బయటకి తీసాము. అప్పుడు మీరు మాకు ఉచ్చు వేశారా? మీరు ఉచ్చు వేస్తే మేము మీ పక్కన పనిచేశామా?

ఛైర్మన్: ఎవరు అన్నారని వాళ్లు అంటున్నారు.

శ్రీ తమ్మినేని వీరభద్రం: పత్రికలలో వచ్చింది సార్. రోశయ్య గారు అన్నదాంట్లో లేదు సార్. ఉచ్చు అనేది రోశయ్య గారి మాట కాదు. ఏదైనా సరే, ఎవరి ఉచ్చులోను మేము లేము. మేము మాత్రం ఎవరి ఉచ్చులోను ఉండమనేది స్పష్టం. మా ఉద్దేశ్యం అంతా ఈ రొచ్చులోనుండి మిమ్మల్ని బయటకి లాగడానికి నాలుగు వందల కోట్ల రూపాయల కుచ్చు టోపీని ప్రజలకు పెట్టకుండా చేయడానికి చేసే ప్రయత్నం తప్ప మేము మాత్రం ఉచ్చులు, కుచ్చులలో లేము. వీలైతే మీకు ఉచ్చులు పన్నేవాళ్లమే గాని, మీ ఉచ్చుల్లో పడేవాళ్లం కాదని చెప్పదల్చుకున్నాను. రాజకీయంగా మేము కాంగ్రెస్ పార్టీకి సహకరించినందుకు, వారు తెలిపిన కృ తజ్ఞతలు మేము మరచిపోలేదు. కలసి ఉన్నంతమాత్రాన ఒక తప్పు జరిగితే మాత్రం చూస్తూ ఊరుకోము. ఖచ్చితంగా బయట పెడతాము, ప్రతిపక్షంగా మా బాధ్యత. ఆ రకంగా రాజకీయమైన వైఖరి వేరు. సమస్యల మీద సూటిగా స్పందించడం, తప్పొప్పులను ఎత్తి చూపడం, ప్రజలకు జవాబుదారీగా ఉండేలే ప్రయత్నం చేయడం అనేది మాకున్న హక్కుగా భావిస్తున్నాము. ఫైనల్‌గా నేను చెప్పేది ఒక్కటే. తక్షణమే, ఎల్లంపల్లి స్టేజ్.2, ఫేజ్.1 ఫైల్ సభ ముందు ఉంచడం అనేది అత్యవసరం, అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి, అన్ని సందేహాలు పటాపంచలు అవుతాయి. సి.ఎల్.పిలో కూడా అట్లాంటి డిమాండ్ వచ్చినట్లు పత్రికలలో కనబడుతుంది. ఇది ఎంతవరకు వాస్తవమో తెలియదు కాని అందరి మనస్సులలో సందేహాలు ఏవైతే తొలుస్తున్నాయో ఆ సందేహాలను నివృత్తి చేయడానికి ఈ ఫైల్ పెట్టి చర్చ చేయడం అవసరమని నేను భావిస్తున్నాను, మా పార్టీ భావిస్తుంది. గతంలో కూడా ఈ సాంప్రదాయం ఉంది. ఫైల్స్ పెట్టడానికి అభ్యంతరం లేదు, ఇప్పుడు ఫైల్ పెట్టమంటారు రేపు ఇంకొకటి పెట్టమంటారు, ఎల్లుండి మరొకటి పెట్టమంటారు అని కొంత మంది మంత్రులు అన్నారు. ఆ విధంగా అంటే, రేపు ఇంకొక తప్పు ఎల్లుండి మరొక తప్పు చేస్తారా? ప్రైమాఫెసి ఉందనే కదా, ఇంత గందరగోళం నడిచింది కాబట్టే కదా ఫైల్ పెట్టమంటున్నాము. ఆ ఫైల్ పెట్టండి, ఈ ఫైల్ పెట్టండి అని మేము ఈ 2 సం.రాలలో ఎప్పుడైనా అన్నామా?

ఒక గౌరవ సభ్యుడుః మేము తప్పులు చెయ్యలేదు కాబట్టి మీరు అడగలేక పోయారు.

శ్రీ తమ్మినేని వీరభద్రంః అంటే యిపుడు మేము అడగగలిగామంటే, మీరు తప్పులు చేయబట్టే అని ఒప్పుకున్నట్లే గదా? ఈ ఫైల్ పెడితే వరసగా ఫైల్స్ పెట్టవలసి వస్తుంది అందుకే మేము పెట్టలేకపోతున్నామనడం సరైనది కాదు. ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్ కాబట్టి, చాలా విషయాలు చర్చకు వచ్చాయి కాబట్టి, చాలా పత్రాలు బయటకి వచ్చాయి కాబట్టి ఏ పత్రం కరెక్టో, ఏ పత్రం కరెక్ట్ కాదో తెలుసుకోవాలంటే, అసలు పత్రం బయటికి రావాలి. ఏ రీతిగా చూసినా ఫైల్స్ పెట్టడం అత్యంత సమంజసం, సహేతుకం, న్యాయం, ధర్మం కాబట్టి తప్పనిసరిగా ఈ ఫైల్స్ పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఇంతకు ముందు ఉచ్చులో అని ఎవరన్నారని అడిగారు కదా, మేము రిఫరెన్స్ ఇస్తాము. ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి రఘువీరారెడ్డి గారు అన్నారు. కమ్యూనిస్టులు టి.డి.పి ఉచ్చులో ఉన్నారని వారు చెప్పారు. పత్రికలలో వచ్చింది. అది కరెక్ట్ కాదని ఖండిస్తారేమోనని వాళ్లన్నారని చూసాము కాని, ఏమి రాలేదు. ఆ వార్త వచ్చి రెండు రోజులయ్యింది. ఆ రకమైన భావనలు మా పైన రావడం సరైనది కాదు. ఫైనల్‌గా మేముప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది ఒక్కటే, ఇది మా డిమాండ్ కూడా!

మ 1.00

ఇది చాలా ముఖ్యమైన సందర్భం కాబట్టి చాలా ముఖ్యమైన విషయాలు చర్చలో వస్తున్నాయి కాబట్టి చాలా భారీ కుంభకోణాలు జరిగాయని అనుమానాలు ఉన్నాయి కాబట్టి ఈ ఫైల్స్ తక్షణమే సభ ముందు ఉంచి చర్చ జరిగేలా చూడాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం ):- సర్.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలో---

డా. ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూలు):- సర్. క్లారిఫికేషన్‌కు అవకాశం ఇస్తామన్నారు.

ఛైర్మన్:- ఇప్పుడే మాట్లాడతారా? లేకపోతే వారు మాట్లాడిన తరువాత మాట్లాడతారా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఔను. ఇప్పుడే. క్లారిఫికేషన్ కావాలి.

ఛైర్మన్:- మీరు క్లారిఫికేషన్ అంటే మళ్లీ ఆయన క్లారిఫికేషన్ అంటారు. ఇదేనా పని?

(అంతరాయం)

మీకు టైమ్ ఇస్తాను. మీరు రేపు మాట్లాడండి. లేదూ. మీరు ఇవ్వాళే మాట్లాడతాను అంటే మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ టి. జీవన్ రెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న తెలుగు దేశం పార్టీ దాదాపు రెండు దశాబ్దాల కాలం పరిపాలించింది. ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రి 8 సంవత్సరాలు పరిపాలన చేస్తే చంద్రబాబు నాయుడు గారు 9 సంవత్సరాలు పరిపాలన చేశారు. సరే. ఎన్‌టి ఆర్ గారు ఇన్ని సంవత్సరాలు పరిపాలన చేసినా కానీ --

(అంతరాయం)

ఈ రాష్ట్రం యొక్క అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాడు, ప్రజా వ్యతిరేకంగా పరిపాలన చేస్తున్నారు అన్న భావన ఏదైతే ఉన్నదో ఎన్.టి.రామారావు గారిని దించేసి తదుపరి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు గారు అన్నా ఏమైనా మంచి పని చేస్తే మేము హర్షం వ్యక్తం చేస్తాము. ముఖ్యంగా రాష్ట్రానికి కావలసిన---

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకర రావు:- మీరు ఇంతకు ముందు వీర భద్రం గారు మాట్లాడిన తరువాత మా నాయకులకు అవకాశం ఇస్తాము అన్నారు.

చైర్మన్:- చంద్రబాబు నాయుడు గారూ మాట్లాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:-అధ్యక్షా, ఈ చర్చ ఎందుకు వచ్చిందో మీరు ఒకసారి ఆలోచించండి.

చైర్మన్:- మీరు దానిని స్క్వీజ్ చేయకుండా క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- క్లారిఫికేషనే చెబుతున్నాను. ఇక్కడ ఎందుకు వచ్చిందంటే అధ్యక్షా,

(అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి:- వన్ మినిట్ సర్.

శ్రీ పి. కేశవ్ :-పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఐ యామ్ నాట్ యీల్డింగ్.

(అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి:- ఆన్సర్ కాకుండా క్లారిఫికేషన్ ఎక్కడి నుంచి వస్తుంది? నాకు ఒక్క నిముషం అవకాశం ఇవ్వండి సర్.

చైర్మన్:- ఆయన మాట్లాడారు కదాః

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- ఇది ఎట్లా సర్?

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి:– స్పీకర్ సర్. ఈ చర్చ అయిపోయిన తరువాత మినిస్టర్ గారు సమాధానం ఇచ్చిన తరువాత ---

(అంతరాయం)

చైర్మన్:– పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నప్పుడు వినండి.

శ్రీ ఇ. దయాకర రావు :– అధ్యక్షా, మిమ్ములను బెదిరించి మైకు తీసుకుంటున్నారు.

చైర్మన్:– పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నప్పుడు అవకాశం ఇవ్వాలి.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి:– మినిస్టర్ గారు అసలు మాట్లాడక ముందే, చర్చ జరుగుతున్నప్పుడు క్లారిఫికేషన్ అంటే ఎట్లా ఇస్తారు?

(అంతరాయం)

చైర్మన్:– మీరు కాదు. నేను డిక్లేర్ చేయాలి. పాయింటాఫ్ ఆర్డర్‌కి టైమ్ ఇవ్వవలసి ఉంటుంది. తరువాత పాయింట్ ఉన్నదా, లేదా అన్నది నేను డెసిషన్ తీసుకుంటాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి:– మినిస్టర్ గారు సమాధానం ఇవ్వకుండానే క్లారిఫికేషన్ ఎట్లా సర్? చర్చ జరుగుతోంది. మినిస్టర్ గారి సమాధానం అయిన తరువాత ఏదైనా డౌట్ ఉంటే క్లారిఫికేషన్ వస్తుంది. రిప్లయ్ కానివ్వండి. కావాలంటే తరువాత క్లారిఫికేషన్‌కు అవకాశం ఇవ్వండి.

చైర్మన్:– చంద్రబాబు నాయుడు గారూ మీరు క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– ఈ హౌస్‌కు క్లారిఫై చేస్తున్నాను. క్లారిఫికేషన్ కాదు. ఏదైనా ఒక్కవిషయం మీకు సబ్మిట్ చేస్తున్నాను. మంత్రి గారు మాట్లాడుతూ వారు చెప్పింది ఏమంటే నిన్న మా ఉపనాయకులు మాట్లాడినప్పుడు కొన్ని డాక్యుమెంట్స్ మీ దగ్గరకు పంపించారు. అవన్నీ కూడా ఫ్యాబ్రికేటెడ్, ఫోర్జ్‌డ్, అవన్నీ కరక్టు కాదు అన్నారు. అదే విధంగా ఈ రోజు ఇంకో డాక్యుమెంట్ పెడుతున్నారు. ఎప్పుడైనా ఈ హౌస్‌లో ఒకసారి డాక్యుమెంట్ వచ్చిన తరువాత

(అంతరాయం)

చైర్మన్:– క్లారిఫై చేయండి. మీ క్లారిఫికేషన్ ఏమిటి?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– నన్ను మాట్లాడవద్దు అంటారా?

చైర్మన్:– నిన్న ఆయన జవాబు ఇచ్చారు. Same thing you are repeating.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– ఎట్లా అండి? నన్ను మాట్లాడవద్దు అంటారా? మీకు ఇష్టం లేకపోతే చెప్పండి. కూర్చుంటాను.

**(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి కూర్చో, కూర్చో అన్న మాటలు)**

చైర్మన్:– చెప్పండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– మేము చాలా స్పష్టంగా రెండు డాక్యుమెట్స్ తీసుకువచ్చి ఈ హౌస్‌లో చూపించాము. ఈ రెండూ చూస్తే ఒకటి – రు.1365 కోట్లు ఉంది. 2 లక్షల ఎకరాలకు. అదే మాదిరిగా తరువాత వీళ్లు పెంచినది రు.1757 కోట్లు. రెండు లక్షల ఎకరాలకు. అందులో ఒకసారి చూస్తే ఈ రెండు డాక్యుమెంట్స్ అయితే ––

(అంతరాయం)

చైర్మన్:– ఏమిటండీ ఇది?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– మీరు విన్నాక చెప్పండి.

(అంతరాయం)

I want to clarify in this House. ఈ రెండు డాక్యుమెంట్స్‌లో ––

చైర్మన్:– ప్రతిపక్షనాయకులకు నేను మనవి చేసేది ఏమంటే – మీరు మాట్లాడదలచుకుంటే ఇప్పుడే మాట్లాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– O.K. నేను ఇవ్వాళ మాట్లాడతాను.

CHAIRMAN: O.K. You can speak.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు:– జీవన్ రెడ్డి గారికి అవకాశం ఇచ్చారు. వారు మాట్లాడుతూ ఉండగా చంద్రబాబు నాయుడి గారికి క్లారిఫికేన్‌కు ఇచ్చారు. మళ్లీ వారికి ఎలా అవకాశం ఇస్తారు?

చైర్మన్:– జీవన్ రెడ్డి గారికి తరువాత ఇస్తాను.

(అంతరాయం)

చంద్రబాబు నాయుడు గారూ మీరు మాట్లాడండి. ఒక్కటి ఏమంటే మళ్లీ మీకు అవకాశం ఉండదు. ఇదే లాస్ట్.

**(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)**

టైమ్ తక్కువ ఉంది. 1.30 గంటలకు హౌస్ అడ్జర్న్ చేయాలి.

**(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)**

ఏంటయ్యా ఇది? వారిని మాట్లాడనివ్వండి. What is this?

శ్రీ వై. రామకృష్ణుడు (తుని):– అధ్యక్షా,

శ్రీ ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట):– జీవన్ రెడ్డి గారు మాట్లాడిన తరువాత లీడర్ ఆఫ్ అపోజిషన్‌కు అవకాశం ఇవ్వండి.

చైర్మన్:–అర్థం లేదు. పర్థం లేదు. టైమ్ తక్కువ ఉంది. 1.30 కి అడ్జర్న్ చేయాలి.

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్:– అధ్యక్షా, Point of Order Sir. ఈ సభను ఎవరు నడుపుతున్నారు? మీరా? వారా?

(అంతరాయం)

శ్రీ టి. జీవన్ రెడ్డి:– ఇప్పుడు గౌరవ సభ్యులకు ––

(అంతరాయం)

వారు మాట్లాడినప్పుడు మేము ఓపికతో విన్నాము. మేము మాట్లాడుతుంటే మీకు వినే ఓపిక లేదా? దేవేందర్ గౌడ్ గారు 40 నిముషాలు మాట్లాడారు. ఈ రోజు టిఆర్ఎస్ మిత్రులు, సి.పి.ఐ మిత్రులు మాట్లాడారు. మా వైపు వాళ్లను మాట్లాడవద్దు అంటే ఎట్లా?

(అంతరాయం)

.మ 1.10

దయచేసి యింటరప్ట్ చేయకండి. నేను మాట్లాడిన తరువాత మీకు ఏమయినా అనుమానాలు వుంటే , మరలా మీకు మాట్లాడే అవకాశం చైర్మన్‌గారు యివ్వవచ్చు.

( ఇంటరప్షన్స్ )

అధ్యక్షా, గతంలో ఈరాష్ట్రాన్ని రెండు దశాబ్దాల కాలం పాలించిన తెలుగుదేశం ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, అభివృద్ధి నిరోధకంగా తయారు చేసిన తరువాత , ఈనాడు ప్రజల తీర్పుకు అనుగుణంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినటువంటి కాంగ్రెస్‌పార్టీ, గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ప్రాజెక్టుల ద్వారా మాత్రమే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అవుతుందనే భాననతో ప్రాజెక్టులను చేపట్టడం జరిగింది.

( ఇంటరప్షన్స్ )

ముఖ్యంగా వెనుకబడిన తెలంగాణా ప్రాంతానికి సాగునీటి సౌకర్యం కల్పించాలనే భావనతో ఈ ప్రభుత్వం వుంది. గోదావరి నదీ జలాలు పుష్కలంగా వున్నప్పటికీ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి సంవత్సరం లక్షలాది క్యూసెక్కుల నీరు సముద్రంలోకి వృధాగా కలిసిపోతున్నది. వారు ఒక్క క్యూసెక్కు నీటిని కూడా స్టోర్ చేసే విధంగా జలాశయ నిర్మాణాన్ని చేపట్టలేకపోయారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వరదనీటి కాల్వ నిర్మాణం అయితేనేమి, గతంలో కేవలం శంకుస్థాపనకు మాత్రమే పరిమితమైన దేవాదుల ప్రాజెక్టు నిర్మాణం అయితేనేమి , ఎల్లంపల్లి, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులకు సంబంధించిన టెండర్ వర్క్స్ అయితేనేమి చేపట్టడం జరిగింది. టెండర్ ప్రక్రియలపై చర్చలు కూడా జరుగుతున్నాయి. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం అనే ఆలోచన ఈనాటిది కాదు. అక్కడున్న నీటిని వినియోగించుకోవడం కోసం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని ఆ ప్రాంత వాస్తవ్యులు దశాబ్దాల తరబడి కోరినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ఈనాడు ఎల్లంపల్లి ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత యివ్వాలనే వుద్దేశంతో , ఫస్ట్ ఫేజ్‌లో యన్‌టిపిసి కి అందించడం కోసం 6.5 టియంసి నీరు, మంథని నియోజకవర్గానికి త్రాగునీరు, సాగునీరు అందించడం కోసం 2 టియంసి నీరు యివ్వడం కోసం రిజర్వాయర్ నిర్మాణం ప్రక్రియను

చేపట్టడంతోబాటు , స్టేజ్ – 2 కి సంబంధించి కరీంనగర్ జిల్లాలోని అప్‌ల్యాండ్ ఏరియా అయిన జగిత్యాల నియోజకవర్గానికి చెందిన గోవిందరావుపేట మరికొన్ని మండలాలు, చొప్పదండి నియోజకవర్గానికి చెందిన గంగాధర మండలం, సిరిసిల్లా నియోజకవర్గానికి చెందిన వేములవాడ, పెందుర్తి, మొదలైన మండలాలకు సాగునీరు అందించాలనే భావనతో పనులు ప్రారంభించడం జరిగింది. మొదట కేవలం 1 లక్షా 30 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని అనుకున్నప్పటికీ , ఆ ప్రాంత వాస్తవ్యుల విజ్ఞప్తుల మేరకు నీరు అందించే అవకాశం వుంటే 2 లక్షల ఎకరాలకు ఆయకట్టును పెంచడం కోసం పరిశీలించి పనులు చేపట్టవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశాలు యివ్వడం జరిగింది. ఆ మేరకు 1 లక్షా 30 వేల ఎకరాల నుండి 2లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం కోసం ప్రభుత్వం టెండర్ ప్రక్రియను చేపట్టిన విషయం తమకు తెలుసు. ఈ టెండర్ ప్రక్రియకు సంబంధించి మిత్రులు అన్ని విషయాలు చెప్పారు. ఎత్తిపోతల ద్వారా నీరు అందించడం అనేది ఎల్లంపల్లితోనే ప్రారంభం కాలేదు. ఇది ఎల్లంపల్లికి మాత్రమే పరిమితం కాదు అధ్యక్షా. ఈ రాష్ట్రంలో గతంలో అధికారంలో వున్న తెలుగుదేశం పార్టీ యిదే గోదావరి నదిపై వున్న దేవాదుల ప్రాజెక్టు ద్వారా, ఎత్తిపోతల ద్వారా నీరు అందించాలని చెప్పడం జరిగింది. నిజంగానే అంచనాలు ఏమయినా తారుమారు చేయబడి వుంటే దాన్ని మనం తప్పకుండా ఖండించవలసిందే. ఎల్లంపల్లి ప్రాజెక్టుకోసం తయారుచేసిన అంచనాలను రాష్ట్రంలో అమలవుతున్న యితర ఎత్తిపోతల ప్రాజెక్టుల అంచనాలతో పోల్చి పరిశీలించి , నిజంగానే అధిక రేట్లతో అంచనాలను తయారుచేసి వుంటే అందుకు బాధ్యులైన వారు తప్పకుండా శిక్షార్హులు. ఏమాత్రం ఆధారం లేకుండా , నిరాధారమైన ఆరోపణలతో , దశాబ్దాల తరబడి నిర్లక్ష్యం చేయబడిన సాగునీటి రంగానికి ప్రాధాన్యతనిచ్చి , టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ ద్వారా రెండు సంవత్సరాల కాలవ్యవధిగల ప్రాజెక్టులు, ఐదు సంవత్సరాల కాలవ్యవధి గల ప్రాజెక్టులుగా సమయ నిర్దేశం చేసుకొని ఆవిధంగా ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్మాణాత్మకమైన ఆలోచన చేసి పనులు అమలు చేస్తూ వుంటే , ఫ్రాం ది బిగినింగ్, ఈ ప్రభుత్వం వచ్చిన మొదటి రోజు నుండి వారు అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ముందుగా న్యాయస్థానాలను ఆశ్రయించారు. న్యాయస్థానాలలో వారికి అవకాశం చిక్కలేదు. టెండర్ ప్రక్రియ పారదర్శకంగా వుంది కాబట్టి ఇందులో జోక్యం చేసుకోవడానికి అవకాశం లేదని దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు తీర్పు యిచ్చింది. ఆనాడు గౌరవ ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలో లేని విధంగా , పారదర్శకతకు నిదర్శనంగా, శాసనసభకు మాత్రమే పరిమితం కాకుండా బహిరంగ చర్చ ద్వారా , టెండర్ ప్రక్రియలో ఏమయినా అవినీతికి ఆస్కారం వుంటే వేలెత్తి చూపండని కోరుతూ బహిరంగ చర్చకు పిలవడం జరిగింది. ఈ ఘనత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డికి మాత్రమే దక్కుతుంది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

మీరు ఈనాడు ఎల్లంపల్లి ప్రాజెక్టును గురించి మాట్లాడుతున్నారు. నవంబర్ 13, 2005 నాడు రామగుండంలోని యన్‌టిపిసి గెస్ట్ హౌస్‌లో జరిగిన చర్చను మిత్రులు గుర్తుచేసుకోవాలి. దేవేందర్ గౌడ్ గారు ఫైల్స్ ఎక్కడి నుండి తెస్తున్నారో వారికే తెలియాలి.

( ఇంటరప్షన్స్ )

తెలుగుదేశం పక్షాన ప్రజా ప్రతినిధులే కాకుండా ....

( ఇంటరప్షన్స్ )

శ్రీ పి. కేశవ్: మినిట్స్ ఆఫ్ ది మీటింగ్ పెట్టమనండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి: నవంబర్ 13 నాటి బహిరంగ చర్చలో ప్రజాప్రతినిధులే కాకుండా గతంలో ఛీఫ్ ఇంజనీర్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన, సాంకేతిక పరిజ్ఞానం మెండుగా కలిగిన మారుతి గారు కూడా చర్చలో పాల్గొనడం జరిగింది. వారు ఈ అంశంపై ఏ విధమైన ఆధారం చూపించలేకపోయారు. మినిట్స్ రికార్డ్ అయినాయి.

( ఇంటరప్షన్స్ )

మిత్రులు దేవేందర్ గౌడ్ తాను అధికారంలో వుండగా ఎలాగు తెలంగాణా పేరును ఉచ్చరించడానికి ధైర్యం చేయలేకపోయారు. ఈనాడు తెలంగాణా ప్రాంతం నిర్లక్ష్యం కాబడింది అంటూ , తెలంగాణా ప్రాంతానికి సాగునీటి సౌకర్యం కల్పించాలంటూ ఆయన పాదయాత్ర చేపట్టినందుకు అభినందిస్తున్నాను. దేవేందర్ గౌడ్ గారు గతంలో తాము అధికారంలో వుండగా సాగునీటి రంగానికి ఏమి చేశారనేది మాట్లాడితే బాగుండేది. వారు అధికారంలో వున్నప్పుడు ఏమీ చేయకుండా ఈ రకంగా మాట్లాడడం సబబు కాదు. ఈనాడు ఈ ప్రభుత్వం ఎల్లంపల్లికి పరిమితం కాకుండా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరద కాల్వ , యస్ఆర్యస్పి స్టేజ్ –2, దేవాదుల ప్రాజెక్టు, తెలంగాణా ప్రాంతానికి చెందిన ప్రాజెక్టులు అన్నింటిని నిర్మాణాత్మకంగా ఆరంభించి పనులు చేపట్టిన తరువాత , వారు పాదయాత్ర చేసినప్పుడు ప్రజల స్పందన కానరాక పోవడంతో ,వారి కార్యకర్తలే చీదరించుకున్నారు. వారు గతంలో చేయలేకపోయారు. చేస్తున్న ప్రభుత్వానికి సహకరించండి, అభ్యంతరం చెప్పడం సమంజసం కాదని కరపత్రాలను కూడా విడుదల చేశారు.

( ఇంటరప్షన్స్ )

ఈరోజు తమ ఉనికిని కాపాడుకోవడం కోసం గతంలో చర్చించిన అంశాలను సభలో మరలా లేవనెత్తి గొడవ చేస్తున్నారు. నేను గౌరవ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు గారిని కోరుతున్నాను. ఈనాడు అంతా ఓపెన్. ఇది కొత్త ప్రక్రియ కాదు. ఎవరైనా పాల్గొనవచ్చు. ముగ్గురు పార్టిసిపెంట్స్ వున్నారు. ఐవిఆర్సియల్, నవయుగ అండ్ యస్ఇడబ్ల్యు ( జాయింట్ వెంచర్). కాంట్రాక్ట్ పొందినవారు యల్ అండ్ టి, అదే విధంగా హిందూస్థాన్ కన్స్ట్రక్షన్ కంపెనీ వారు.

మ.1.20

ఈవేళ ఎల్ అండ్ టి మీద మీ అభిప్రాయం ఏమిటి? గతంలో 1999 ఎన్నికలు ముగిసిన తయవాత మళ్లీ చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తిరుమల కొండపైన తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడినపుడు, త్వరితగతిన ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్గా తాగునీటిని సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతో నామినేషన్పై ..........

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు షేమ్ షేమ్ అన్నారు )

నామినేషన్పై, కింద నుండి నీటిని లిఫ్టు చేయడానికై ఎల్ అండ్ టి వారికి కంట్రాక్టు పనులు అప్పజెప్పడమయింది. ఆనాడు ప్రతిపక్షంగా బాధ్యతలు నిర్వహిస్తున్న మాకు అనుమానాలు ఉన్నప్పటికీ, పుణ్యక్షేత్రానికి నీటిని సరఫరా చేస్తున్నారు, ఇది భక్తులకు సంబంధించిన అంశం కాబట్టి మనం లేవనెత్త వద్దు అని మా నాయకుడు చెప్పడం జరిగింది. అటువంటి ఎల్ అండ్ టి కంపెనీయే ఈనాడు టెండరు ప్రక్రియలో పార్టిసిపేట్ చేయడమయింది. ఎల్ అండ్ టి కోట్ చేసింది ఎంత? రూ.1850 కోట్లు. అంటే 7.23 పర్సెంట్ excess. మరి మీ మన్నల్ని పొంది, మీ నుండి సర్టిఫికేటు పొందిన ఎల్ అండ్ టి కోట్ చేసింది రూ.1850 కోట్లు ....

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం )

7.23 ఎక్సెస్. అదే విధంగా ఇంటర్నేషనల్ రెప్యూటెడ్ కంపెనీ అయిన హిందుస్థాన్ కన్స్ట్రక్షన్ కంపెనీ కోట్ చేసింది రూ.1890 కోట్లు, 9.53 ఎక్సెస్. మనం కంట్రాక్టు అవార్డు చేసిన కంపెనీ కోట్ చేసింది కేవలం రూ.1737 కోట్లు, అంటే 0.66 ఎక్సెస్. ఆల్రైట్, రూ.1737 కోట్ల రూ.లను కోట్ చేయడానికి అధికారులతో కలిసిపోయాం? What about the other participants? అందరూ ఒకటే లెవల్లో అంటే ఒకటి నుండి పది శాతం వ్యత్యాసంతో కోట్ చేశాయంటే, మూడు కంపెనీలు పొరపాటు పడ్డాయా? దయచేసి మీరు చెప్పండి....

(డా.ఎన్. జనార్దనరెడ్డి నుండి అంతరాయం )

జనవరి, 1వ తేదీ, 2005న line estimate was submitted for Rs.935 crores. గౌ.మంత్రిగారికి ఏ మాత్రమైనా ఫ్యాక్ట్స్‌ను దాచాలనే ఆలోచన ఉంటే, ఏదయితే లైన్ ఎస్టిమేట్స్ రూ.935 కోట్ల రూ.లకు అంచనాలు తయారుచేయబడ్డాయో, వాటిని కోట్ చేయవలసిన ఆవశ్యకతే లేకుండే. ఏదయితే లైన్ ఎస్టిమేట్ ఉందో, దానిని డిటేల్డ్‌గా ఎస్టిమేట్ చేయాలనే చెప్పి ఆదేశించి, 19 జనవరిన 1.36 లక్షల ఎకరాల కొరకు టెండరు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. దానిని ఫిబ్రవరి 1వ తేదీన రెండు లక్షల ఎకరాలకు పెంచుతూ నోటిఫికేషన్‌కు addendum ఇష్యూ చేయడమయింది. ఈ మధ్య కాలంలో ఏ లైన్ ఎస్టిమేట్ అయితే జనవరి 1వ తేదీన రూ.935 కోట్లకు సబ్మిట్ చేయడం జరిగిందో, దానిని డిటేల్డ్ ఎస్టిమేట్ చేయాలని చెప్పి జనవరి 22వ తేదీన ఆదేశాలు జారీ చేయడమయింది. అంటే 22వ తేదీన జారీ చేయబడిన ఆదేశాలకనుగుణంగా 1.36 లక్షల ఎకరాలకు అంచనాలు తయారుచేయవలసిన అధికారులు, వారు ఆ విధంగా అంచనాలు చేస్తున్న సందర్భంలో మళ్లీ ఏదయితే ఫస్ట్ ఫిబ్రవరికి రెండు లక్షల ఎకరాలు అని చెప్పి నోటిఫికేషన్‌కు addendum ఇష్యూ చేసుకున్న తరువాత, ఇక్కడే కన్‌ఫ్యూజన్ వచ్చింది. జనవరి 22వ తేదీన జారీ చేయబడిన ఆదేశాలకు అనుగుణంగా 1.36 లక్షల ఎకరాలకు అంచనాలు తయారుచేయాలి. ఆ విధంగా అంచనాలు తయారుచేస్తున్న సందర్భంగా, తిరిగి ఆదేశాలు పోవడంతో రెండు లక్షల ఎకరాలకు అంచనాలు తయారుచేసే ప్రక్రియ ఆరంభించిన తరువాత, 12, మార్చి న రెండు లక్షల ఎకరాలకు సంబంధించి రూ.1757 కోట్లకు అంచనాలు తయారుచేయడమయింది. ఏ ఎస్.ఇ. విశ్వేశ్వరరావు డాక్యుమెంట్లు ఇచ్చాడని చెప్పి ఆధారపడి చెపుతున్నారో, ఆ విశ్వేశ్వరరావే అంచనాల మీద సంతకం పెట్టాడు. ఎవరో తయారుచేసిన అంచనాల మీద ఆయన సంతకం పెట్టింది కాదు. అదే విశ్వేశ్వరరావు, 12-3-2005వ తేదీన సి.ఇ.కి లెటర్ వ్రాయడం జరిగింది. " I am herewith submitting the cost estimate of the Phase I, Stage II Scheme providing lift irrigation to irrigate two lakh acres of ayacut in upland areas of Karimnagar District, duly considering the needs of drinking water for enroute villages for an amount of Rs.1757.18 crores. "

శ్రీ పి.కేశవ్ : ఇవ్వాళ ఆయన చెప్పింది పేపర్లో వచ్చింది.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అదే విశ్వేశ్వరరావు 18వ తేదీ నాడు, 12వ తేదీ బ్యాక్ డేట్‌తో సంతకం చేయించుకోవడం జరిగిందని మనవి చేసుకున్నాడు. అయితే అదే విశ్వేశ్వరరావు అదే ఆంధ్రజ్యోతి పేపర్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చాడు. దయచేసి దానిని ఒకసారి గమనించాలి. ఇంటర్నల్ బెంచ్ మార్క్‌ను రూ.1344.50 గా తాను పొరపాటున ఇంటర్నెట్‌లో పెట్టలేదని, అప్పటి అంచనా వ్యయం అదేనని తెలిపాడు. ఆ ప్యాకేజ్‌లో అదనంగా చెరువులు చేరడం వల్ల, విద్యుత్ వినియోగం పెరిగిన కారణంగా, ఆయకట్టు పెంచాలని ప్రజాప్రతినిధులు కోరిన కారణంగా అంచనా వ్యయం పెరిగిందని వివరించారు అని చెప్పి వ్రాయడమయింది. This has also come in Andhra Jyothi. The same Visveswara Rao has made the statement.

శ్రీ పి. కేశవ్ : బ్యాక్‌డేట్‌తో ఎందుకు సంతకం పెట్టవలసి వచ్చింది?

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, 12వ తేదీన ఏదయితే ఉందో, ఏ రెండు లక్షల ఎకరాలకు సంబంధించి రూ.1757 కోట్లకు సి.ఇ. గారికి ప్రతిపాదనలు పంపడం జరిగిందో ఆ సి.ఇ.గారు పరిపాలనా పరంగా ప్రభుత్వానికి నివేదించాడు. ఈ పరిస్థితుల్లో 14వ తేదీన టెక్నికల్ బిడ్ ఏదయితే ఉందో, దానిని క్లోజ్ చేసి, 15వ తేదీనాడు ఐబిఎమ్‌ను అప్‌లోడ్ చేసే సందర్భంగా ఆయన కోట్ చేయవలసిన రూ.1757 కోట్లు కోట్ చేయవలసింది పోయి, పొరపాటున 1.36 లక్షల ఎకరాల్ని మాత్రమే దృష్టిలో పెట్టుకొని, రూ1344 కోట్లుగా జారీ చేయడమయింది. అయితే దానిని గుర్తించిన వెంటనే, మీరు ఇక్కడ ఒకటి దయచేసి గమనించాలి, ఇదే ఎస్.ఇ.గారు ఈ టెండరు ప్రక్రియ చేపట్టడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం హోస్టింగ్ ఏజెన్సీగా సి-వన్ ఇండియా అనే సంస్థను ఎంపిక చేసుకోవడం జరిగింది. సాధారణంగా ఏ టెండరు ప్రక్రియలోనైనా అప్‌లోడ్ చేసుకోవాలంటే, ఆ హోస్టింగ్ ఏజెన్సీ ద్వారా మాత్రమే చేయాలి. లేకుంటే, దానికి ఎటువంటి విలువ ఉండదు.....

ఛైర్మన్ : జీవన్‌రెడ్డిగారు, రేపు కంటిన్యూ చేయండి. రేపు పది నిమిషాలు ఇస్తాను..

శ్రీ టి. జీవన్‌రెడ్డి : రేపు పది నిమిషాలు కాదు సార్, ఇప్పుడే కంప్లీట్ చేస్తాను, ఇరవై నిమిషాలు ఇవ్వండి.

ఛైర్మన్ : ఈ సభను రేపటి ఉదయం వరకు వాయిదా వేస్తున్నాను.

(సభ మ.1.27 ని.లకు, తిరిగి రేపు అనగా 10వ తేది, ఉదయం 8 గం.30 ని.లకు సమావేశమగుటకు, వాయిదా పడింది)